
ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల కేంద్రంలో ఎఫ్‌సిఐ మార్కెట్ యార్డులో సోమవారం పిఏసీఎస్ సంఘ అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి అధ్యర్యంలో రబి ధాన్యం కొనుగోలు కేంద్రం ఎంపిపి సూడి శ్రీనివాస్ రెడ్డి చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని బ్రోకర్లకు విక్రయించి నష్టపోకుండా ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి లబ్ధి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లావుడియా లక్ష్మి తహసిల్దార్ అల్లం రాజకుమార్, వ్యవసాయ అధికారి జితేందర్ రెడ్డి, సంఘ పాలకవర్గ సభ్యులు కె సమ్మిరెడ్డి, జె సోమయ్య, ఎం సాంబశివరావు, ఎంఆర్‌ఓ, ఎంపీడీఓ, ఎంపిటిసిలు, రైతు సమన్వయసమితి మండల అధ్యక్షులు, సంఘ సెక్రటరీ సిబ్బంది అధికారులు తదితరులు పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక



1

హన్మకొండ,వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్

మంగళవారం 02 మే 2023



పంట నష్టం సర్వే

నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలో ఇటీవల కురిసిన అకాల వర్షానికి నష్టపోయిన రైతుల పంటలను సోమవారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు ఆదేశాల మేరకు అధికారులు సర్వే నిర్వహించారు. మండలంలో 410 రైతుల వివరాలు సేకరించి ఇందులో 740 ఎకరాలు నష్టం జరిగినట్టు అధికారులు అంచనా వేశారు. సర్వేలో వ్యవసాయ శాఖ అధికారులు ఏవో ఏం ప్రభావతి, ఏఈఓలు ధర్మేంద్ర, రచన రైతులు పాల్గొన్నారు.

కదం తొక్కిన కార్మిక లోకం

■ హాజరైన జి.నాగయ్య, ఎస్.వీరయ్య



నవతెలంగాణ-మహబూబాబాద్

మేడే సందర్భంగా కార్మిక లోకం కదం తొక్కింది. సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జీ నాగయ్య, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య, జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ నెలరోజుల కార్యాచరణ ఫలితంగా మహబూబాబాద్ జిల్లాలో మేడే ఉత్సవాలు సోమవారం ఘనంగా జరిగాయి. సీపీఐ(ఎం), సీఐటీయూ, ప్రజా సంఘాలు, కార్మిక, మహిళా యువజన, విద్యార్థి, రైతు సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన మేడే ఉత్సవాలు అందరిని ఆకర్షించాయి. మేడే సందర్భంగా మానుకోటలోని ప్రధాన వీధులు కూడలను ఎర్రజెండాలతో తోరణాలతో అలంకరించారు. దీంతో మానుకోట ఎర్రజెండాలతో ఎరుపెక్కింది. తొలుత మానుకోట పార్టీ కార్యాలయం ఎరుమాళ్ళ జగన్నాథం భవనంపై జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ సీపీఐ(ఎం) జెండా ఆవిష్కరించారు. అనంతరం మానుకోట పట్టణంలో నర్సంపేట బైపాస్ నుంచి ర్యాలీ ప్రారంభమైంది. ర్యాలీ అగ్రభాగాన జీ నాగయ్య ఎస్ వీరయ్య, శ్రీనివాస్ నేతత్వంలో ర్యాలీ కొనసాగింది. గజ్జ కట్టిన యూనిఫామ్ వేసుకున్న 50 మంది డప్పు కళాకారులు ర్యాలీ అగ్ర భాగాన చిందులు వేస్తూ ప్రజలను ఆకర్షించారు. ఆ తర్వాత 100 మంది కోలాట బందం మహిళలు గజ్జ కట్టి ప్రత్యేక నత్యాలు చేస్తూ కనువిందు చేశారు. మరో 200 మంది రెడ్ షర్ట్ వాలంటీర్లు ర్యాలీని ముందుకు నడిపించారు. కోలాట బంద నత్యాలు మానుకోట ప్రజలకు కనువిందు చేశాయి. ఒక కిలోమీటర్ పొడుగునా ర్యాలీ కొనసాగింది. ఉదయం 10:30 కు ప్రారంభమైన ర్యాలీ 12 గంటల వరకు సభా ప్రాంగణమైన ఆఫీసర్స్ క్లబ్‌కు చేరుకుంది. ర్యాలీని చూడడానికి కోసం మానుకోట ప్రజలు వ్యాపారులు ఉద్యోగులు రోడ్లపై బారులు తీరారు. పట్టణంలో ర్యాలీ నర్సంపేట బైపాస్ నుండి ఆర్టీసీ బస్టాండ్ సెంటర్ వివేకానంద సెంటర్ మదర్ తెరిసా సెంటర్ అండర్ బిజి సెంటర్ ఏరియా హాస్పిటల్ సెంటర్ నెహ్రూ సెంటర్ ఇందిరా సెంటర్ తాసిల్దార్ కార్యాలయం మీదుగా ఆఫీసర్స్ క్లబ్‌కు కొనసాగింది. ఆఫీసర్స్ క్లబ్లో 12 గంటల నుంచి రెండు గంటల వరకు సభ కొనసాగింది. కార్మికుల హక్కుల రక్షణ కోసం ఆవరించిన మేడే ఉత్సవాలు మానుకోట కార్యకర్తల్లో ఉత్సాహం నింపాయి. సిపిఎం వేలిని సజావుగా నిర్వహించడానికి పోలీసులు పూర్తిగా సహకరించి అండగా నిలిచారు. టౌన్ సీఐ సతీష్ అధ్వర్యంలో ఎస్సైలు దీపికా రెడ్డి రవికుమార్ గోపి బందోబస్తు నిర్వహించారు.

శ్రామిక పోరాటాలకు అండ ఎర్రజెండా

◆ అంబానీ ఆదానీలకు మోడీ దాసోహం ◆ బీఆర్ఎస్ తప్పులు సరిదిద్దుకోవాలి

◆ సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి. నాగయ్య, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య



నవతెలంగాణ-మహబూబాబాద్

సామ్రాజ పెట్టుబడిదారీ దేశమైన అమెరికాలోని చికాగో నగరంలో 137 సంవత్సరాల క్రితం అమరులైన కార్మిక నాయకుల నెత్తుటి సాక్షిగా ఆవిర్భవించిన ఎర్రజెండా శ్రామిక పోరాటాలకు అండగా ఉంటుందని, భూ పోరాటాలు కమ్యూనిస్టులు హక్కు అని ప్రజా కంటక పాలన సాగిస్తున్న బీజేపీ మోడీ ప్రభుత్వానికి అదోపాదాలను తప్పదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల కనీస వేతన జీవోలు విడుదల చేయాలని ఓడు రైతులందరికీ పట్టాలు ఇవ్వాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జీ నాగయ్య, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య డిమాండ్ చేశారు. మేడే సందర్భంగా సోమవారం మానుకోటలో నర్సంపేట బైపాస్ నుంచి ఆర్టీసీ బస్టాండ్ సెంటర్, వివేకానంద సెంటర్, మదర్ తెరిసా, అండర్ బ్రిడ్జి, నెహ్రూ సెంటర్ ఇంద్ర సెంటర్, తహసిల్దార్ కార్యాలయం మీదుగా ఆఫీసర్స్ క్లబ్ వరకు ర్యాలీ చేపట్టారు. అనంతరం పట్టణ కార్యదర్శి బానోత్ సీతారామ అధ్యక్షతన నిర్వహించిన భారీ బహిరంగ సభలో వారు మాట్లాడారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్ర బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందన్నారు. కాంట్రాక్టర్లకు కార్పొరేట్లకు బహుళ జాతి సంస్థలకు అధికారం కట్టబెట్టాలని చూస్తుందని దుయ్యబట్టారు. ప్రధాని మోడీ, అమిత్‌షా పరిపాలనను విమర్శించిన కేరళ ఎంపీని ఉపరాష్ట్రపతి పిలిచి మందలించారని కేంద్ర ప్రభుత్వం నోటీసులు జారీ చేసిందని ఇదెక్కడి ప్రజాస్వామ్యం అని ప్రశ్నించారు. చరిత్రలో రాజులకు ఏ గతి పట్టిందో మోడీ, అమిత్‌షాలకు అదే గది పడుతుందని హెచ్చరించారు. బీజేపీ పాలనలో దేశంలో ప్రజలపై మహిళలపై మైనార్టీలపై దాడులు దౌర్జన్యాలు హత్యకాండ పెరిగిపోయిందన్నారు. మోడీ



పాలనలో అన్ని రకాల వస్తువుల ధరలు పెరిగిపోయాయని అన్నారు. దేశంలో కనీస వేతనాలు అమలు కావడం లేదన్నారు. ఎనిమిది గంటల పని దినాల కంటే ఎక్కువ పని చేయాలని బానిసలుగా మార్చేందుకు కార్మిక చట్టాలను బహుళ పెట్టుబడిదారులకు అనుకూలంగా మారుస్తున్నారని అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని రద్దు చేసి మనస్మతి గ్రంథాన్ని తీసుకురావడానికి కుట్ర పన్నుతుందని విమర్శించారు. అధికారంలోకి వస్తే ముస్లిం రిజర్వేషన్లు రద్దుచేసి ఎస్సీ, ఎస్టీ బీసీలకు రిజర్వేషన్ ఇస్తామని చెబుతున్నారని అప్పటివరకు అసలు పరిశ్రమల లేకుండా పోతాయని అన్నారు. ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తప్పులు సరిదిద్దుకోవాలని సూచించారు. రాష్ట్రంలో సిపిఎం ఆధ్వర్యంలో 28 జిల్లాల్లో 68 కేంద్రాల్లో భూపోరడం జరుగుతుందని అన్నారు. తక్షణమే పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఇల్లు కట్టుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షలు కేంద్ర ప్రభుత్వం 10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ సచివాలయంలో తొలి సంతకంగా పోడు భూముల హక్కు పత్రాలు విడుదలపై పెట్టారని 1,35,000 మందికి అక్కుపత్రాలు ఇస్తామని తెలుపుతున్నారని. మిగిలిన వారి పరిస్థితిని అందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మోడీ మిత్రుడు అంబానీ దంపతులు ఇద్దరికీ బొంబాయి నగరంలో 600 గదుల బహుళ అంతస్తుందని, ఇది వారికి అవసరమా అని ప్రశ్నించారు. పేదలు తిరగబడితే అది మొత్తం స్వాధీనం చేసుకోవడం ఖాయం అని అన్నారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి వర్గ







సభ్యులు సుర్ణపు సోమయ్య, ఆకుల రాజు, గునిగంటి రాజన్న, సమ్మెట రాజమౌళి, జిల్లా కమిటీ సభ్యురాలు గాడి పెళ్లి ప్రమీల, దొడ్డేల రామ్మూర్తి, కుర్ర మహేష్, హేమానాయక్, రావుల రాజు, అల్లి శ్రీనివాస్ రెడ్డి, చీపిరి యాకయ్య, పాల బిందెల మల్లయ్య, బూరుగుల లక్ష్మణ్, బానోత్ పద్మ, తోట శ్రీనివాస్, కుమ్మరి కుంట నాగన్న, లోని వెంకన్న, ఎమగాని వెంకన్న, ఎర్ర శ్రీను, చాగంటి భాగ్యలక్ష్మి, పబ్బు ఎస్కే బేగం, రమాదేవి, గౌని వెంకన్న, సావిత్ర పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం

నవతెలంగాణ- హన్మకొండ

కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం అని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. సోమవారం హన్మకొండలో అంతర్జాతీయ కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మేడే జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. కార్మికుల దినోత్సవం 'మే డే' సందర్భంగా సమాజాభివద్ధిలో భాగస్వాములౌతున్న ప్రతి ఒక కష్టజీవికి మేడే శుభాకాంక్షలు తెలిపారు. మహోన్నతమైన విశ్వమానవ సౌధానికి శ్రమజీవుల త్యాగాలే పునాదిరాళ్ళు అన్నారు. కార్మికులకు ప్రమాదం కారణంగా మరణం సంభవిస్తే రూ.6 లక్షలను సంబంధిత కుటుంబానికి చెల్లించడం జరుగుతున్నదన్నారు. 2014 నుండి 2023 వరకు ఇలా మరణించిన కార్మికులకు సంబంధించిన 4,001 బాధిత కుటుంబాలకు రూ.223 కోట్లను చెల్లించినట్టు తెలిపారు. ప్రమాదం కారణంగా అంగ వైకల్యానికి గురైతే రూ.5 లక్షల చొప్పున, వైకల్యానికి గురైన 504 మంది కార్మికులకు రూ.8.9 కోట్లను నేటివరకు చెల్లించామన్నారు. మహిళా కార్మికులకు రెండు కాన్పుల వరకు కాన్పుకు రూ. 30,000 చొప్పున ప్రసూతి ప్రయోజనాలను అందించడం జరుగుతున్నదన్నారు. 2014 నుండి నేటి వరకు 1,01,983 మంది లబ్ధిదారులకు రూ. 280 కోట్లను కార్మిక శాఖ చెల్లించడం జరిగిందని అన్నారు. కార్మికులు ఏకారణం చేతనైనా మరణిస్తే రూ.1 లక్ష మొత్తాన్ని కార్మికుల కుటుంబాలకు చెల్లిస్తున్నారని, 2014 నుండి 2023 వరకు మరణించిన 35,796 మంది కార్మికులకు రూ. 288 కోట్లను చెల్లించడం జరిగిందని తెలిపారు. మరణానంతరం నిర్వహించే అంతిమయాత్ర కార్యక్రమాల



కోసం 39,797 మందికి రూ. 98 కోట్లను నేటివరకు చెల్లించామన్నారు. కోవిడ్ 19 మహమ్మారి విజంభించిన కాలంలో రూ. 1,005 కోట్లను పలు కార్యక్రమాల కింద రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు పెట్టిందన్నారు. తెలంగాణ అమలు చేస్తున్న కార్మిక సంక్షేమ ప్రగతి నమూనాను ఇదే స్ఫూర్తితో దేశవ్యాప్తంగా కార్మిక సంక్షేమానికి, వారి గుణాత్మక జీవన అభివద్ధి కోసం కషి కొనసాగుతుందని అన్నారు. రాజ్యాంగ స్ఫూర్తితో కార్మికులకు అనేక హక్కులు కల్పించబడ్డాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టడానికి మే 1 నుండి 31 వరకు జరిగే కార్మిక సంక్షేమ మాసోత్సవం లో అందరూ పాల్గొని బిజెపి ప్రభుత్వ విధానాలను ప్రజలకు అవగాహన కల్పించే బాధ్యత అందరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంక్షేమ మహోత్సవ కోఆర్డినేటర్ పుల్ల శ్రీనివాస్, కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల్లో ఒకరిగా ఉంటా

ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

నవతెలంగాణ-మట్టేవాడ

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా వరంగల్ తూర్పు ఎమ్మెల్యే ననపనేని నరేందర్ తూర్పు నియోజకవర్గంలో పలు డివిజన్ల కార్మికుల తో మే డేను ఘనంగా జరుపుకున్నారు. ముందుగా కార్మికుల అందరికీ అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెపారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం 33వ డివిజన్ శివనగర్ ఇసుకఅడ్డా జంక్షన్‌లో కార్పొరేటర్ ముష్కమల్ల అరుణ.సుధాకర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన అంతర్జాతీయ కార్మిక దినోత్సవ వేడుకలకు హాజరై జెండా ఎగురవేశారు. పోస్ట్ ఆఫీస్ కూడలిలో 27 28 డివిజన్లో కార్పొరేటర్లు చింతాకుల అనిల్ కుమార్, గందె కల్పన ఆధ్వర్యంలో నిర్వహించిన మేడే వేడుకలలో ఆటో రిక్షా కార్మికులు మున్సిపల్ కార్మికులు అంగన్వాడి టీచర్లతో కలిసి ఉత్సవాలను జరుపుకున్నారు. 12 మోరీల జంక్షన్, శంభునిపేట, ఊర్సు, కరీమాబాద్, ఎంజీఎం సర్కిల్ పోచం మైదాన్ కూడలి, కొత్తవాడ, ఆటోనగర్,



పలు ప్రాంతాల్లో బీఆర్‌టీయూఎస్ ఆధ్వర్యంలో స్థానిక కార్పొరేటర్ల ఆధ్వర్యంలో నిర్వహించిన మేడే వేడుకలలో పాల్గొని జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అహర్నిశలు కష్టపడుతూ తమ జీవనం సాగించే ప్రతి కార్మికుడు ఉన్నంతగా ఎదగాలని ఒక కార్మిక బిడ్డగా అందరికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి మీ కష్టాల్లో పాలుపంచుకుంటున్నానని అన్నారు. కార్పొరేటర్లు ముష్కమల్ల అరుణ సుధాకర్ తో కార్పొరేటర్లు భోగి సువర్ణ సురేష్, సోమిశెట్టి ప్రవీణ్, దిడ్డి కుమారస్వామి,డివిజన్ అధ్యక్షులు వినయ్ ,కార్మిక నాయకులు శ్రీనివాస్ కుమార్, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

2024 మేడారం జాతర ఏర్పాటపై ముందస్తు సమీక్ష

నవతెలంగాణ - ములుగు

ఆసియ ఖండంలోనే అతి పెద్ద గిరిజన శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరకు ముందస్తు ఏర్పాట్ల పై సమావేశం ములుగు జిల్లా ఎస్పీ గౌస్ ఆలం సోమవారం జిల్లా పోలీస్ సిబ్బందితో వన దేవతల సన్నిధిలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఆసియ ఖండంలోనే అతి పెద్ద జాతర సుమారు 2 కోట్ల మంది హాజరయ్యే జాతరకు భద్రత ఏర్పాట్లు సమీక్షించడం, జాతరను విజయవంతంగా నిర్వహించడం కత్తి మీద సాముగా చెప్పవచ్చు. అలాంటి జాతరకు ముందస్తు చర్యలు తీసుకుంటే విజయవంతం అవుతుందనే కోణంలో 8 నెలల ముందుగానే జిల్లా పోలీస్ యంత్రాంగం తో సమావేశం నిర్వహించడం ఇదే ప్రథమం. గడిచిన జాతరలోని అనుభవాలను లోటు పాట్లను చర్చిస్తూ రానున్న జాతరలో ప్రజలకు విధులు నిర్వహించే ఉద్యోగుగులకు అసౌకర్యం కలగకుండా మెరుగైన ఏర్పాట్లను నిర్వహించడం ఈ సమావేశం ఉద్దేశం. కాగా ఎస్పీ అంశాల వారీగా చర్చించారు. వివిధ రాష్ట్రాలు జిల్లాల నుండి మేడారం జాతరకు వచ్చే ప్రధాన రహదారులు భద్రత వాటి మరమ్మతులు, రద్దీ పెరిగితే భక్తులకు అసౌకర్యం కలగకుండా తీసుకోవాల్సిన జాగ్రతలు కల్వర్టుల పునరుద్దరణ, సమ్మక్క సారలమ్మ గద్దెకు వచ్చే రహదారుల పునరుద్ధరణ భద్రత, తగిన సంఖ్యలో సీసీటీవీల ఏర్పాట్లు, కమ్యూనికేషన్ పరికరాలు సమకూర్చుట, పార్కింగ్ స్థలాలు,మెస్, బందోబస్త్, విభాగల వారీగా బారిగేటింగ్, జాతరలో దొంగతనాలు జరగకుండా



దొంగల పై నిఘా తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి సదానందం, డీఎస్పీ ములుగు రవీందర్,సిఐ స్పెషల్ బ్రాంచ్ శ్రీనివాస్,సిసిఎస్ సీఐ రవీందర్, సీఐ ములుగు రంజిత్ కుమార్ , సిఐ పస్రా శంకర్,సిఐ కమ్యూనికేషన్ రోహిత్, ఆర్ఐ అడ్మిన్ వెంకటనారాయణ, ఆర్ఐ హోంగార్డ్స్ స్వామి,ఎస్ఐ పస్రా కర్ణాకర్ రావు, ఎస్ఐ తడ్వాయి వెంకటేశ్వర్లు,ఎస్ఐ ములుగు పవన్ కుమార్, ఎస్ఐ వెంకటాపూర్ తాజుద్దీన్, ఎస్ఐ ఏటూరునాగారం రమేష్ ఎస్ఐ మంగపేట్ తాహీర్ బాబా,పిఎస్ఐ తాడ్వాయి శ్రవణ్ కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

అంకురార్పణతో బ్రహ్మోత్సవాలు ప్రారంభం

తొలి రోజే తరలివచ్చిన సందర్శకులు

నవతెలంగాణ-మంగపేట :

శ్రీహేమాచల లక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాలు సోమవారం ఉదయం 10 గంటలకు అంకురార్పణ కార్యక్రమాలతో ప్రారంభమయ్యాయి. భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయం నుండి వచ్చిన అమరవాది యాజ్ఞికులు మురళీకష్ణమాచార్యుల బంధం ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలోని యాగశాలలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. అక్కడ నుండి ఉత్సవ మూర్తులను సుందరంగా అలంకరించిన కళ్యాణ మండపంలో ఉంచి అంకుర్పణ క్రతువును ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు కార్యక్రమాలతోపాటు సాయంత్రం 6 గంటలకు అంకురార్పణ అళ్వార్ తిరుమంజనం గావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రవణం సత్యనారాయణ, ఆలయ చైర్మన్ నూతులకంటి ముకుందం, రుత్వికులు పెరంబుదూరు మదన్మోహనాచార్యులు,



పవన్కుమారాచార్యులు, రామనర్సింహాచార్యులు, వెంకటాచార్యులు, భరద్వాజాచార్యులు, ఆలయ ప్రధాన అర్చకులు కైంకర్యం రాఘవాచార్యులు, ముక్కాలమల రాజశేఖరశర్మ, వెంకటనారాయణశర్మ రాజీవ్ ఫణిశర్మ, పవన్ కుమారాచార్యులు, ఈశ్వరచంద్ రామానుజ, సిబ్బంది సీతారాములు, సుధీర్, గణేష్, అజయ్, నవీన్, నాగార్జున, పుల్లయ్య, నాగేశ్వరరావు, నర్సింహారావులు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో పాడి గేదె మృతి

నవతెలంగాణ-చిట్యాల

విద్యుద్ఘాతంతో పాడి గేదె మృతి చెందిన సంఘటన మండలంలోని చింతకుంట రామయ్య పల్లి గ్రామంలో సోమవారం జరిగింది. బాధిత రైతు శ్రీనివాసరావు తెలిపిన ప్రకారం ఉదయం గేదెలను తోలుకు పోతున్న గ్రామంలో ట్రాన్స్‌ఫార్మర్ ఎర్త్ వైర్ ఫెయిల్ కాగా దానికి గేదె తాకడంతో విద్యాద్ఘాతానికి గురై మృతి చెందినట్లు తెలిపారు. గేదె విలువ సుమారు రూ.60వేలు ఉంటుందని ప్రభుత్వం ఆదుకోవాలని రైతు కోరారు.



మే డే స్ఫూర్తితో ఉద్యమించాలి : సీఐటీయూ

నవతెలంగాణ- తాడ్వాయి

ఎనిమిది గంటల పని దినం మరియు శ్రామిక వర్గ హక్కులను సాధించడం కోసం పోరాటం చేసి ప్రాణాలర్పించిన చికాగో అమరవీరుల స్మృతి దినం మే డే స్ఫూర్తి తో ఉద్యమించాలని సీఐటీయూ ములుగు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ అన్నారు. సోమవారం మండలంలోని కాటాపూర్ గ్రామం లో సీఐటీయూ జెండా ను ఎర్రజు సత్యనారాయణ, తాడ్వాయి మండలం కేంద్రం లో జమున రాణి ఆవిష్కరించారు. అంతకు ముందు కాటాపూర్ గ్రామంలో ఎర్రజెండాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రత్నం రాజేందర్ మాట్లాడుతూ... ఈ ఏడాది మే డే నాటికి మనదేశంలో మే డే జరుపుకుని 100 ఏళ్ల పూర్తయ్యాయని అన్నారు. 1923లో అప్పటి మద్రాసు నగరంలో కామ్రేడ్ ఎం.సింగరవేలు ఎర్రజెండా ఎగురవేశారని అన్నారు. పోరాటాలతో సాధించుకున్న కార్మికుల హక్కులను, 8 గంటల పని విధానాన్ని, వారి కనీస వేతనాలు సామాజిక భద్రతను చిన్నాభిన్నం చేయడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. హిందూ రాష్ట్రం కింద మార్చడానికి తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరెస్సెస్ చేస్తున్న ఇలాంటి విచ్ఛిన్నకర కుతంత్రాల పట్ల కార్మికవర్గం అప్రమత్తంగా ఉండాలని అన్నారు. లేబర్ కోడ్ లు అమలు ఇప్పటికే ప్రారంభమైందని, దానికి సంబంధించి పాలనాపరమైన చర్యలను ప్రభుత్వం వేగవంతం చేసింది అన్నారు. పాలకవర్గం వినాశకర, ప్రజావ్యతిరేక నియంతత్వ విధానాలకు వ్యతిరేకంగా కార్మికుల ఐక్య పోరాటాలతో ప్రతిఘటిస్తామని పేర్కొన్నారు. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో మోడీ ప్రభుత్వాన్ని ఓడించాలని అన్నారు. కార్మికులు, ప్రజలు కార్మిక అనుకూల, ప్రజా అనుకూల విధానాల కోసం విస్తారంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. సర్పంచ్ పుల్లూరి గౌరమ్మ కేజీకేఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు పులి నర్సయ్య గౌడ్, తెరాస నాయకులు మోహన్ రావు, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు తుర్క వీరబాబు, మాజీ సర్పంచ్ లంజపెల్లి నర్సయ్య, గిరిజన సంఘం నాయకులు దుగ్గి చిరంజీవి, సీఐటీయూ మండల నాయకులు చిట్టినేని శ్రీనివాస్, కేజీ కేఎస్ నాయకులు పాలకుర్తి రవీందర్, పులి రవి, జమున రాణి, రుక్మిణి, బుజ్జిబాబు,నామని శంకర్, కాట నర్సింగరావు, నిర్మల, సరిత, నాలి జయసుధ, రమాదేవి, సురేష్, కవిత, ఎట్టి నరేష్, హమాలి, కేజీ కేస్, అంగన్వాడి ఆశాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఉద్యమాలకు సిద్ధం కావాలి : ఏఐటీయుసి

నవతెలంగాణ - ములుగు

మే డే పోరాట స్ఫూర్తి తో కార్మిక హక్కుల పరిరక్షణ కోసం కార్మికులు సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలని జిల్లా ఆస్పత్రి సూపరింటెంట్ డాక్టర్ జగదీష్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ పిలుపునిచ్చారు.ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా సోమవారం ఏఐటియుసి ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో, మజీద్ సెంటర్ లో, ఏరియా వైద్యశాల లో మేడే జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించి ఏరియా వైద్యశాల లోని సమావేశ హల్‌లో పెద్దకాసు వినోద్ అధ్యక్షతన ఏర్పాటైన సమావేశంలో వారు మాట్లాడారు. 44 కార్మిక చట్టాలను 4కోడ్స్ గా కుదించారన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల రక్షణకు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మజీద్ సెంటర్‌లో జరిగిన మేడే జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో సహాయ కార్మిక శాఖ అధికారి గౌరవ వినోధ పాల్గొన్నారు. మల్లంపల్లి లో, జంగాలపల్లి లో మేడే ఘనంగా నిర్వహించారు. అన్నపూర్ణ హమాలీ కార్మికులు, మెడికల్ కాంట్రాక్టు కార్మికులు, వ్యవసాయ మార్కెట్ హమాలీ కార్మికులు, సివిల్ సప్లై హమాలీ కార్మికులు డాక్టర్ వంశీ క్రిష్ణ, నర్సింగ్ సూపరింటెండెంట్ మేరీ, హాస్పిటల్ సిబ్బంది, ఏఐటియుసి నాయకులు ముత్యాల రాజు, ఇంజం కొమురయ్య, తనుగుల రాజు, గొర్రె రఘు, వినోద్, శ్రీనివాస్, భాస్కర్,అజిత, ప్రమీల, రమేష్, లావుడ్య రాములు, జంపయ్య, పైడి, బిక్షపతి, రఘు, నరేష్, వీరన్న రాజు, బిఎస్పి జిల్లా అధ్యక్షుడు నరేష్ తదితరులు పాల్గొన్నారు



పంచాయతీ కార్యదర్శుల దీక్షకు సీపీఐ(ఎం) మద్దతు

నవతెలంగాణ-వాజేడు

జూనియర్ పంచాయతీ కార్యదర్శులు,అవుట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శుల నాలుగు రోజులుగా చేస్తున్న దీక్షకు సోమవారం సీపీఐ(ఎం) మద్దతు ప్రకటించింది. పార్టీ మండల కార్యదర్శి కొప్పుల రఘుపతి పాల్గొని మాట్లాడుతూ.. జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఔట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శుల ఉద్యోగాల క్రమబద్ధీకరించాలన్నారు. ప్రొబేషన్ 4సంవత్సరాల కాలంను సర్వీస్ లో కలపాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఒకే పరీక్ష నిర్వహణ ద్వారా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు,అవుట్ సోర్సింగ్ కార్యదర్శులుగా వేరు వేరు పద్ధతుల్లో నియామకాలు చేపట్టడం దారుణమన్నారు. పంచాయతీలకు సంబంధం లేని ఉపాధి హామీ పనులు వారి చేత చేయించి వారిని వెట్టిచాకిరీ చేయించిందని అన్నారు. ప్రొబేషన్ కాలం పూర్తి అనంతరం రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం కాలపరిమితి ముగిసిన వారిని క్రమబద్ధి కరణ చేయకుండా పట్టించు కోకపోవడం సరికాదన్నారు. పంచాయతీ కార్యదర్శులు న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారించాలని కోరారు. జేపీస్, ఓపిఎస్ బౌష్యత్ పోరాటాలకు సిపిఎం పార్టీ అండగా నిలుస్తుందని తెలిపారు. పార్టీ మండల కమిటీ సభ్యులు దబ్బకట్ల లక్ష్మయ్య దామోదర్, కష్ట బాబు, రమాదేవి పాల్గొన్నారు.

సర్పంచుల సంఘీభావం

నవతెలంగాణ -మహాముత్తారం

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరించాలని సర్పంచులు అన్నారు. సోమవారం మండలంలోని పంచాయతీ కార్యదర్శుల నాలుగవ రోజు సమ్మెలో భాగంగా మండలంలోని 24 గ్రామపంచాయతీల సర్పం చులు వారి సంపూర్ణ మద్దతును తెలిపారు. కొత్తగా నియమించిన స్పెషల్ ఆఫీసర్లను గ్రామ పంచాయతీకి ఆహ్వానించబోమని, వారి విధులకు ఎట్టి పరిస్థితుల్లో సహకరించమని అన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగులుగా తీసుకుని మూడేళ్లలో రెగ్యులర్ చేస్తామని, ప్రభుత్వ హామీ నిలబెట్టుకోవాలని సర్పంచులు అన్నారు.

మేడే సందర్భంగా రెపరెపలాడిన ఎర్రజెండాలు

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని ప్రతి ఊరు ప్రతి వాడలో సోమవారం మే డే దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఏఐటియుసి, సిఐటియుసి, ఐఎన్టీయూసీ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో జెండా పండుగను జరుపుకున్నారు. చల్వాయి, పస్రా, గోవిందరావుపేట, రంగాపురం గ్రామాల్లో సీపీఐ(ఎం) గ్రామ కమిటీలు, వ్యవసాయ కార్మిక సంఘాలు, రైతు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మేడేను ఘనంగా నిర్వహించారు. పస్రా సీపీఐ(ఎం) కార్యాలయ కాంప్లెక్స్ వద్ద గ్రామ కమిటీ అధ్యక్షులు నాగరాజు జెండాను ఆవిష్కరించారు. రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కష్టారెడ్డి పాల్గొని మాట్లాడారు. తాపీ మేస్త్రీల సంఘం వద్ద సీఐటీయూ నాయకులు ఉపేంద్ర చారి మాట్లాడారు. పస్రా గుడిసెవాసుల సంఘం ఆధ్వర్యంలో నూతనంగా మే డేను నిర్వహించారు. ఇక్కడ గుడిసె వాసుల కమిటీ సభ్యులు పార్టీ సీనియర్ నాయకులు అంబాల పోశాలు జెండా ఆవిష్కరణ చేశారు. జిల్లా కమిటీ సభ్యులు చిట్టిబాబు. బి రెడ్డి సాంబశివ, గొంది రాజేష్, సోమ మల్లారెడ్డి ప్రసంగించారు. మే డే సందర్భంగా భారీ ర్యాలీలు నిర్వహించారు.

కాటారం : ఏఐటీయూసీ అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కార్మికుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనేకమంది కార్మికులు మతిచెందారని తెలిపారు. ప్రాణాల త్యాగమే మనం జరుపుకునే మేడే వేడుకలు అన్నారు. దానికి ప్రత్యేకగా మేడేను ప్రపంచం కార్మికుల దినంగా గుర్తించినట్లు వారు తెలిపారు. ఐదు మండలాలకు కూడలిగా ఉన్నటువంటి కాటారం మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మిక సంఘంకు స్థలం కేటాయించి పక్కా భవన నిర్మాణం ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతి ఒక్క కార్మికునికి ఇన్సూరెన్స్ సౌకర్యం అమలు చేయాలని అన్నారు. ఎంపీపీ పంతకాని సమ్మయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు పసుల మొగిలి, ఎంపీటీసీ తోట జనార్ధన్, జాడి మహేశ్వరి, ఉప సర్పంచ్ నాయన శ్రీనివాస్, కాంగ్రెస్ యూత్ మండల అధ్యక్షులు చీమల సందీప్, సర్పంచ్ అంగజాల అశోక్, శీను, రాజు, శంకర్, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు చిన్న రామన్న, మల్లేష్ పాల్గొన్నారు.

మహాముత్తారం :మహాముత్తారం మండలం పోలంపల్లి గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మేడే దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సంఘం జిల్లా కార్యదర్శి పొలం చిన్న రాజేందర్ పాల్గొని మాట్లాడారు. 137 ఏళ్ల క్రితం బానిస సంకెళ్లను బద్దలు కొట్టే మహత్తర పోరాటానికి కార్మిక వర్గం శ్రీకారం చుట్టిన మే డేను ఘనంగా నిర్వహించుకుంటున్నామన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక నిత్యవసర సరుకుల ధరలు, గ్యాస్ ధరలు అమాంతం పెంచిందని అన్నారు. దేశంలో బిజెపి ఫాసిస్టు పాలనను కొనసాగిస్తూ పేద ప్రజల నడ్డి విరుస్తుందని అన్నారు. మతకలహాలు సృష్టిస్తూ ప్రజల మధ్య చిచ్చు పెడుతుందని తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గొరిగి శంకరయ్య, పొలం శేఖర్, గుంటి శంకరయ్య , బీసీల దేవేందర్, కల్వపల్లి శంకరమ్మ, తోట తిరుమల, పొలం రాజమ్మ, రామినేని మల్లక్క, రామునేని పోచయ్య, కండెలా లక్ష్మి, జంగా పోషక, కార్మికులు కర్షకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మహదేవపూర్ : మహదేవపూర్ మండలల కేంద్రంలో సోమవారం హమాలి సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు నిర్వహించారు. స్థానిక హమాలీల సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు ధర్మయ్యజెండా ఆవిష్కరించారు. జిసిసి గోదాం కార్యాలయం ముందు గిరిజన హమాలి సంఘం ఆధ్వర్యంలో సంఘ అధ్యక్షులు కాల్‌లేని రాములు జెండా ఆవిష్కరించారు. సంఘ సభ్యులు గోస్కుల మల్లయ్య, జాక బాలయ్య, రాజేష్, కుర్రి పోచయ్య, గోస్కుల వెంకటయ్య, సంపత్ పాల్గొన్నారు

చిట్యాల : మండల కేంద్రంలో వెంకట్రావుపల్లి(సి), జడలపేట గ్రామంలో హమాలీ సంఘం అధ్యక్షులు పుల్ల సమ్మయ ఆధ్వర్యంలో మేడు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి జండా ఆవిష్కరించారు. ఎంపీటీసీ ధబ్బెట అనిల్, ఏవైఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు పుల్ల మల్లయ్య, సీనియర్ నాయకులు దొడ్డి కిష్టయ్య పాల్గొని మాట్లాడారు. కార్మికుల హక్కులకు భంగం కలగకుండా చూడాలని, వారి సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించాలని కోరారు. జడలుపేట సర్పంచ్ కామెడీ రత్నాకర్ రెడ్డి సీనియర్ నాయకులు దుడపాక సాంబయ్య, హమాలీ సంఘం నాయకులు పుల్ల రవి,పుల్ల భద్రయ్య,పుల్ల శైలేందర్, ధబ్బెట భద్రయ్య, మాస్ కుమార్,పుల్ల రాజయ్య, నద్దునూరి భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

రేగొండ : మండలంలోని రేగొండ తిరుమలగిరి చిన్నకోడపాక లింగాల పోచంపల్లి దమ్మన్నపేట రేపాక సోమవారం కార్మికులు ఘనంగా జరుపుకున్నారు. సిపిఐ ఆధ్వర్యంలో మేడే దినోత్సవాన్ని పలు గ్రామాలలో నిర్వహించడం జరిగింది. సిపిఐ సీనియర్ నాయకులు మామిడాల సమ్మిరెడ్డి మాట్లాడుతూ.. మేడే దినోత్సవాన్ని పురస్కరించుకొని కమ్యూనిస్టులు కలలుగన్న సోషలిస్ట్ సమాజ స్థాపనకై ప్రతి ఒక్క కమ్యూనిస్టు కంకణ బద్ధులై పోరాటాలకు నడుం బిగించాలని అన్నారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పైళ్ల శాంతి కుమార్ మాట్లాడుతూ పేదల కోసం బడుగు బలహీన వర్గాల కోసం కుల మత వర్గ రహిత సమ సమాజం కోస ఎర్ర జెండా చేతబట్టి అనేక పోరాట ఉద్యమాలు చేసిన ఘనత కమ్యూనిస్టులదని అన్నారు. అన్నారపు రాజేందర్ మాట్లాడుతూ మే డే దినోత్సవాన్ని పురస్కరించుకొని మరిన్ని పోరాటాలకు శ్రీకారం చుట్టాలని పిలుపునిచ్చారు. పెంట రవి మాట్లాడుతూ హమాలి మధ్యాహ్న భోజనం బిల్డింగ్ వర్కర్స్ ఆశా వర్కర్లు అంగన్వాడి వర్కర్లు సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. సిపిఐ మండల సహాయ కార్యదర్శి గుర్రాల రవీందర్ మడికొండ రాజమల్లు, భవాని లక్ష్మి భాగ్య పుష్ప రవి రాములు, రాజు సారయ్య వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

వాజేడు : మేడే దినోత్సవం సందర్భంగా సోమవారం మండల వ్యాప్తంగా సీపీఐ(ఎం), సీఐటీయూ జెండాలు వివిధ గ్రామాలలో రెపరెపలాడాయి. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దబ్బకట్ల లక్ష్మయ్య పాల్గొని మాట్లాడారు. ప్రతి కార్మికుడికి కనీస వేతనం నెల వారిగా 26వేలు ఇవ్వాలని సుప్రీం కోర్టు ఆదేశించినా అమలు చేయట్లేదన్నారు. కార్మిక చట్టాల పై దాడి చేస్తూ కార్మికులు హక్కులు కాలరాస్తుందని పార్టీ మండల కార్యదర్శి కొప్పుల రఘుపతి విమర్శించారు. ఢిల్లీ రైతాంగ ఉద్యమస్ఫూర్తితో కార్మికులంతా ఏకతాటిపై వచ్చి హక్కులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. మండల నాయకులు దామోదర్, బచ్చల కష్టబాబు, రమాదేవి, శాంతకుమారి, ఉయిక రాజేష్, ప్రభాకర్, సందీప్, సీత,వెంకటమ్మ, బతుకమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ములుగు : ములుగులో సీఐటీయూ, సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మేడే దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సిఐటియు మండల కార్యదర్శి బోడ రమేష్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అమ్జద్ పాషా పాల్గొని మాట్లాడారు. కార్మిక వర్గం 1886లో 8 గంటల పని దినం కావాలని చికాగో నగరంలో ధతమైన పోరాటం చేసి రక్తాన్ని చిందించి ఎనిమిది గంటల పని దినాన్ని సాధించుకున్నారన్నారు. కానీ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తూ ఎనిమిది గంటల పని దినాన్ని రద్దు చేస్తూ 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కోడ్ లుగా మార్చి కార్మిక హక్కులను కాల రాసిందని అన్నారు. బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించడం కోసం కార్మికులు కర్షకులు ఐక్యంగా ఉద్యమించాలని అన్నారు. రైతు సంఘం జిల్లా నాయకులు గఫూర్ పాషా, నీలాదేవి, కవితా, స్వాతి, గ్రామ పంచాయతీ కార్మికులు, జయకర్ సుదర్శన్, సిఐటియు నాయకులు సద్దాం హుస్సేన్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

గణపురం : మండలంలో సోమవారం మే డే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు మండలం చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్.అధ్వర్యంలో కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్టు ప్రధాన ముఖద్వారం వద్ద బాబా సాహెబ్ విగ్రహం ముందు మే డే ను ఘనంగా నిర్వహించారు. చికాగో అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

మల్హర్‌రావు : కార్మికుల హక్కులను బీజేపీ ప్రభుత్వం కాలరాస్తోందని యువైఎఫ్ఐ (బారత సమైక్య యువజన) అధ్యక్షుడు అక్కల బాపు యాదవ్ ఆరోపించారు. సోమవారం 137వ అంతర్జాతీయ కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని కొయ్యూర్ గ్రామంలో ఏఐటియు జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాల రాస్తుందన్నారు.కార్మికులకు వ్యతిరేకంగా 4లేబర్ కోడ్లు తీసుకువచ్చారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలు కారుచౌకగా కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా అమ్మి వేశారాని విమర్శించారు. నిరుద్యోగ యువతకు ఉద్యగా అవకాశాలు కల్పించడం, ఉపాధి కల్పించడం లో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. కార్మికుల హక్కుల కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. హమాలి,భవన నిర్మాణ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో తాడిచెర్ల, మల్లారం,ఎడ్లపల్లి, కొండంపేట గ్రామాల్లో మేడే వేడుకలు నిర్వహించారు. జగిరి అరవింద్,గొట్టం ఎల్లయ్య, జిముల లాల్,వేల్పుల స్వామి,గుంటి బాపు పాల్గొన్నారు.























గోరుకొత్తపల్లి, నిజాంపల్లి గ్రామాల్లో మే డే వేడుకలను

మే డే స్ఫూర్తితో ఉద్యమాలు కొనసాగించాలి

- **సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి**

నవతెలంగాణ - ములుగు(కన్నాయిగూడెం)

మే డే స్ఫూర్తితో ఉద్యమాలు కొనసాగించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. కన్నాయిగూడెం మండల కేంద్రంలో సోమవారం సీఐటీయూ, సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మే డే దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో తుమ్మల వెంకటరెడ్డి మాట్లాడుతూ... 1886 మే 3న చికా గో నగరంలో కార్మికుల రక్తంతో ఎర్ర జెండా రెపరెపలాడిందన్నారు. అమరవీరుల సాక్షిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం స్కీం వర్కర్లకు నిధులు తగ్గిస్తూ వారిని తొలగించే యోచనలో ఉందన్నారు. కార్మికులకు కనీస వేతనం రూ.26000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. దేశంలో ఉపాధి హామీ పనికి కేంద్రం నిధులు తగ్గించిందని అన్నారు. వ్యవసాయ కార్మికులు పనులు లేక ఇబ్బంది పడుతున్నారని వెంటనే ప్రభుత్వం ఉపాధి హామీ పనులు 200 రోజులు కల్పించాలని రూ.600 కూలి ఇవ్వాలని డిమాండ్ చేశారు.రైతుల పంటకు స్వామినాథన్ కమిషన్ సిఫారసు ప్రకారం మద్దతు ధర పార్లమెంట్లో నిర్ణయించాలని డిమాండ్ చేశారు. మే డే స్ఫూర్తితో కార్మిక కర్షకుల ఐక్యత ఆధారంగా ఉద్యమాలు నిర్మించాలని పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) మండల కన్వీనర్ కావిరి సుధాకర్, చిడం లక్ష్మణరావు, కోరం చిరంజీవి ,ఆశా వర్కర్లు రాజ్యలక్ష్మి ,రాజేశ్వరి, రమాదేవి అంగన్వాడి వర్కర్స్ సూరమ్మ నిర్మాణ కార్మికులు కావిరి సదానందం ,లే గల నాగేష్ ,పాస్టర్ మధు ,రంజిత్ ,మంచాల రామారావు, తదితరులు పాల్గొన్నారు.





కార్మికుల శ్రమను గౌరవించాలి

సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్

చెమట చుక్కలను దారబోస్తు శ్రమించే కార్మిక, కర్షకుల శ్రమను ప్రతి ఒక్కరు గౌరవించాలని ములుగు, భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అన్నారు. మే డేను పురస్కరించుకొని రామచంద్రాపురం గ్రామంలో కామ్రేడ్ యండి సర్వర్ స్మారక స్థూపానికి సోమవారం పూలమాలతో నివాళులర్పించారు. ప్రపంచం మనుగడ సాగిస్తుందంటే కార్మిక, కర్షకుల కష్ట ఫలితమేనని, కష్టాన్నే నమ్ముకునే కార్మిక, కర్షకుల శ్రమ వెలకట్టలేనిదని తస్లీమా అన్నారు.



జేఏసీ కార్మిక పక్షమే

నవతెలంగాణ-మంగపేట

బిల్ట్ కార్మిక జేఏసీ నాయకులు సోమవారం బిల్ట్ ప్రధాన గేటు వద్ద మేడే ఉత్సవాన్ని అరుణపతాకం ఎగురవేసి నిర్వహించారు. బిల్ట్ మూతపడకు ముందు వేలాదిగా పాల్గొన్న కార్మికుల మధ్య మేడే వేడుకలు అంగరంగవైభవంగా జరుపుకున్నామని గతాన్ని నెమరు వేసుకున్నారు. జేఏసీ నాయకులు కార్మికులనుద్దేశించి మాట్లాడుతూ కార్మికులు ఎన్సీఎల్టీ కోర్టు తీర్పులో కార్మికులకు తీవ్ర అన్యాయం జరగడంతో కార్మికులకు న్యాయంజరగలేదనే నిరాశలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తీర్పులో గ్రాట్యూటీ, పీఎఫ్ సహా చట్టపరంగా రావలసిన అన్ని బకాయిలను ఐఎంసీ (ఇంప్లిమెంటేషన్ మానిటరింగ్ కమిటీ)లో చర్చించి తగిన న్యాయం చేయాలని చెప్పినట్లు తెలిపారు. తీర్పు కాపీ లోని 12,13 పేజీలలో వివరంగా తప్పులను పేర్కొంటూ జేఏసీ ఇచ్చిన వివరణను కొందరు తప్పుగా ప్రచారం చేస్తూ కార్మికులను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్సీఎల్టీ కోర్టు తీర్పును సరిచేయమని అడగడం ఆర్పీతో కుమ్మక్కైనట్లు బురద చల్లడం సరైందికాదన్నారు. జేఏసీ కార్మికుల పక్షాన న్యాయం చేయడం కోసం చట్ట పరిధిలో ప్రయత్నం చేస్తుందే తప్ప తప్పుడు మార్గంలో కార్మికులను తప్పుదోవ పట్టించదన్నారు. సమావేశంలో జేఏసీ నాయకులు వడ్లూరి రామచందర్, ఎస్.కుర్బాన్ అలీ, మునిగాల వెంకటేశ్వర్లు, రామిడి సురేష్, పెద్ది నరసింహారావు, పప్పు వెంకట్ రెడ్డి, వంగేటి వెంకటరెడ్డి, బోనగిరి యాదగిరి, మారుపాక తిరుపతిరెడ్డి, బండారి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



కోల్ బెల్ట్‌లో మేడే వేడుకలు

నవతెలంగాణ-కోల్‌బెల్ట్

జయశంకర్ భూపాలపల్లి కోల్ బెల్ట్ ఏరియాలో 137వ మే డే ను పుష్కరించుకొని సోమవారం వివిధ కార్మిక సంఘాల నాయకులు సంఘాల కార్యాలయాలలో, గనులపై జెండాను ఎగురవేసి కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. సిఐటియు, ఏఐటీయూసీ, ఐఎఫ్టియు, టీబీజీకేఎస్, ఐఎన్టి యుసి ఆధ్వర్యంలో మేడే వేడుకలు నిర్వహించారు. సింగరేణి పర్మినెంట్, కాంట్రాక్ట్ కార్మిక సంఘం(సిఐటియు) ఆధ్వర్యంలో భూపాలపల్లి కేటీకే -1, 5,6,8, ఓసి-2 గనులలో, డిపార్ట్మెంట్ లలో , వివిధ అడ్డాల లోని రోడ్డుక్లీనింగ్ కార్మికులు సిఐటియు జెండాలు ఎగుర వేయడం జరిగింది. మేడే స్ఫూర్తితో కార్మిక వర్గ ప్రయోజనాల కోసం సిఐటియు నిరంతరం పోరాడుతుందన్నారు. కాంట్రాక్టు కార్మికుల రెగ్యులరైజ్,నాలుగు కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని అన్నారు. కార్మిక వర్గ ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. కెంచు ఐలయ్య, ఎం. సుధాకర్, సంపత్ రెడ్డి, లక్ష్మి, మళీదు వెంకయ్య, సంపత్, శ్రీనివాస్, సదానందం, స్వామి, రవి, శ్రీనివాస్, శంకర్, మహేందర్ పాల్గొన్నారు.

ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో...

గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం(ఐఎఫ్‌టియు) భూపాలపల్లి ఏరియా అధ్యక్షులు సి.హెచ్. నర్సింగం, కార్యదర్శి ఆర్. సమ్మయ్య ఆధ్వర్యంలో ఎర్రజెండా ఎగురవేసి మాట్లాడారు. పులి, బుర్రి కుమారస్వామి, ముని తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో.....

సోమవారం మే డేను పురస్కరించుకొని జయశంకర్ జిల్లా కేంద్రంలోని బాతల రాజు భవన్ లో తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం కార్యాలయం ఆవరణలో సంఘం రాష్ట్ర కన్వీనర్ కామెర గట్టయ్య ఆధ్వర్యంలో సంఘం సీనియర్ నాయకుడు నామాల శ్రీనివాస్ ఎర్రజెండాను ఆవిష్కరించారు. నాయకులు దాసరి జనార్ధన్, కలకోటి లింగయ్య, జయశంకర్, పాషా, చంద్రశేఖర్, నరసయ్య, యుగంధర్ , రాజ్ కుమార్ సింగ్ ఠాగూర్, మహేందర్, రమేష్ పాల్గొన్నారు.



కార్మిక హక్కులను కాలరాస్తున్న బీజేపీ

నవతెలంగాణ-వెంకటాపురం

కార్మిక హక్కులను బీజేపీ ప్రభుత్వం కలరాస్తుందని నాయకులు పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలో మేడే ఉత్సవాలను సీపీఐ(ఎం), సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలో పలు గ్రామాల్లో ఎర్రజెండాను ఎగురవేశారు. మేడే దినోత్సవ సందర్భంగా ఉత్సవాలు జరుపుకుంటుంటే దేశంలో నరేంద్ర మోడీ బీజేపీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తుందని సీపీఐ(ఎం) నాయకులు గ్యానం వాసు ఆరోపించారు. మాజీ జెడ్పిటిసి సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు వంకా రాములు ,సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కట్ల నరసింహాచారి, గుండమల్ల ప్రసాదు,చిట్టెం ఆదినారాయణ ,వాయిలాల పోషాలు, కోకిల మాణిక్యం, కంతం సత్యం, బొగటా సాంబి ,బొగటా విజయకుమార్, కంటి వెంకయ్య, రాజేష్,పండా సీతారాములు, పండా శీను, సత్యం,గ్రామపంచాయతీ కార్మికులు,హమాలీ కార్మికులు, అంగన్వాడీ,మిడ్ డే మీల్స్ కార్మికులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.



డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో...

నవతెలంగాణ-వెంకటాపూర్

మండల వ్యాప్తంగా సోమవారం మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామలలో పటువారి పల్లే,లక్ష్మీ దేవిపేట,నల్లగుంట, వెంకటాపూర్,కేశవపూర్, నర్సాపూర్, పాలంపేట, నారాయణగి రి పల్లె, నారాయణపురం, జవహర్ నగర్గ్రామాలలో మే డేను కార్మి కులు పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం ప్రవీణ్ మాట్లాడుతూ అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సమగ్రమైన చట్టం లేక కనీస సౌకర్యాలు లేక కార్మికులు నిరంతరం శ్రమ దోపిడీకి గురవుతున్నారన్నారు. పోరాడి సాధించుకున్న నలభై నాలుగు కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా మార్చివేసి కార్మిక హక్కులను కేంద్ర ప్రభుత్వం హరించి వేస్తోందన్నారు. పాలకులకు వ్యతిరేకంగా పోరాటాలు చేయాల న్నారు. అలువలా ఐలయ్య, పసుల కోటయ్య రఘు, కొమురయ్య, ఊరపెద్ది స్వామి,బ్రహ్మాచారీ, లింగయ్య, సతీష్, బొమ్మ రవీందర్, దుస్స రాములు, శ్రీరాముల రాజయ్య, నర్సయ్య, శివన్న, ప్రసాద్, గ్రామపంచాయతీ వర్కర్స్,లక్ష్మణ్ హమాలీ కార్మికులు ,రైతులు మారవేని ఘట్టయ్య తదితరులు పాల్గొన్నారు,

నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

నవతెలంగాణ-ఐనవోలు

పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఎంపీటీసీ బీరం మౌనికదేవేందర్‌రెడ్డి కోరారు. గర్మిళ్లపల్లి గ్రామంలో కురిసిన అకాల వర్షానికి కొనుగోలు కేంద్రం వద్ద అరపోసిన వరి ధాన్యం తడిసి ముద్దవడం, కొట్టుకపోవడంతో గర్మిళ్లపల్లి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ ఎంపీటీసీ బీరం.మౌనిక దేవేందర్ రెడ్డి పరిశీలించి రైతులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ కలకోటి ఏలెంద్ర, స్కూల్ చైర్మన్ జంపయ్య, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలబోయిన. రాజు, ఉపాధ్యక్షులు ఎల్లగౌడ్, బిక్షపతి, ఎండీ రషీద్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అనిల్,ఉపాధ్యక్షులు రాము,మురళి బీసీ సెల్ అధ్యక్షులు గండిరాము, ఎస్సీ సెల్ అధ్యక్షులు గబ్బెట.రాజు, రైతులు జయమ్మకుంట రాజు, జైపాల్‌రెడ్డి, కాగిత రాజు, పోషాలు,లక్ష్మారెడ్డి , వెంకటరెడ్డి,కేషాలు,తదితరులు పాల్గొన్నారు.







ఎర్రుపాలెం స్టేషన్‌మాస్టర్ ఔదార్యం



నవతెలంగాణ-వరంగల్

వరంగల్‌కు చెందిన ప్రయాణీకులు రైల్వేస్టేషన్‌లో మరచిపోయిన విలువైన వస్తువులున్న బ్యాగ్‌ను ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం రైల్వేస్టేషన్ స్టేషన్‌మాస్టర్ గాలి నాగరాజు బాధితులకు అందజేసి నిజాయితీని చాటుకున్నాడు. ఆదివారం వరంగల్‌కు చెందిన ప్రయాణీకులు ఎర్రుపాలెం రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫాంపై నగదు, విలువైన వస్తువులు, బట్టలు గల బ్యాగును మరచిపోయారు. దీంతో స్టేషన్ మాస్టర్ గాలి నాగరాజు బ్యాగును గుర్తించి అందులోని ఆధార్ నంబర్ సహాయంతో బాధితులకు సమాచారం అందజేశారు. దీంతో సోమవారం బ్యాగును రైల్వేస్టేషన్‌లో బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు స్టేషన్‌మాస్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఎస్ఎస్‌సీ విద్యార్థులకు ఉచిత శిక్షణ

నవతెలంగాణ-వేలేరు

అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ,ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో 2023 - 24లో 10వ తరగతి చదవబోతున్న విద్యార్థులకు ఉచిత కోచింగ్ స్థానిక జెడ్పీహెచెస్ వేలేరులో సోమవారం స్థానిక సర్పంచ్ కాయిత మాధవ రెడ్డి , ఉపసర్పంచ్ సద్దాం హుసేన్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2011 నుండి వేలేరు అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ నడిపిస్తున్నారని వారిని అభినందిచారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలనీ సూచించారు.ఉచిత కోచింగ్ అవసరాల కోసం ఖర్చులు తాను భరిస్తానని ఉపసర్పంచ్ సద్దాం హుసేన్ తెలిపారు. క్లాస్ రూం అరెంజ్ చేసిన ప్రధానోపాధ్యాయులు నాగకుమారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వేలేరు అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షులు, ఫ్యాకల్టీ మెంబర్స్ బొల్లం రాజు, మొగిలిచెర్ల శ్రీనివాస్, జిల్లెల నారాయణ పాల్గొన్నారు.

జేఈఈలో ఎంజేపీ బీసీ గురుకుల విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-సుబేదారి

జెఈఈలో మహాత్మా జ్యోతిబాపూలే బీసీ గురుకుల విద్యార్థులు ప్రతిభ చాటారని వరంగల్ జిల్లా ప్రాంతీయ సంచాలకులు జి.రాంరెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయస్థాయి ఐఐటి ఇంజనీరింగ్ కళాశాలలో అడ్మిషన్ల కోసం ప్రతి సంవత్సరము నిర్వహించే ప్రతిష్టాత్మక ప్రవేశ పరీక్ష జేఈఈ మెయిన్స్ లో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల కళాశాలలకు చెందిన పదిమంది విద్యార్థులు సత్తా చాటి జేఈఈ అడ్వాన్స్‌కు అర్హత సాధించారన్నారు. ఈ సందర్భంగా అర్హత సాధించిన సాధనకు కృషిచేసిన అధ్యాపకులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

జేపీఎస్‌ల రిలేదీక్షలో ప్లకార్డులతో చిన్నారులు



నవతెలంగాణ-రాయపర్తి

ప్రభుత్వానికి వ్యతిరేకం కాదు హక్కుల సాధన మా లక్ష్యం అనే సిద్ధాంతంతో పంచాయతీ కార్యదర్శులు శాంతియుతంగా చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం నాటికి 4వ రోజుకు చేరింది. దాంతో జూనియర్ గ్రామపంచాయతీ కార్యదర్శుల పిల్లలు సమ్మెలో పాల్గొని కెసిఆర్ తాత మా అమ్మ నాన్నలను రెగ్యులర్ చేయండి అనే ప్లాక్ కార్డులను ప్రదర్శించారు. దాంతో వారిని చూడడానికి అధికారులు సైతం సమ్మె వద్దకు వచ్చేసారు. ఈ సందర్భంగా జేపీఎస్‌లు మాట్లాడుతూ గ్రామాల అభివద్ధికి తాము కూడా మమేకమై పనిచేస్తున్నట్లు తెలిపారు. ప్రతిగ్రామఅభివద్ధిలో గ్రామ పంచాయతీ కార్యదర్శుల పాత్ర ముఖ్యంగా ఉందన్నారు. నాలుగు సంవత్సరాల ప్రొబేషన్ కాలాన్ని సర్వీస్‌లో కలపాలని, క్రమబద్ధికరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జూనియర్ జిపి కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షుడు ఒడేపెళ్లి రాజు, ఉపాధ్యక్షుడు అజిత్‌రెడ్డి, రాజు, రాకేష్, అనిల్, మహేందర్, సంతోష్, వెంకటేష్, లక్ష్మీ దేవి, రోజా, అస్మా,రాధిక,పూర్ణచందర్, తిరుపతి,అభిలాష పాల్గొన్నారు.

చేనేత బీమా బాండ్ల అందజేత

నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు బీమా తరహాలో చేనేత కార్మికులకు చేనేత బీమా అమలు చేయడంతో సంబంధిత చేనేత బీమా బాండ్లను సోమవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ చేనేత కార్మికులకు అందజేశారు. మండల కేంద్రంలోని చేనేత సొసైటీలో పనిచేస్తున్న కార్మికులను హన్మకొండకు తీసుకెళ్లి కలెక్టర్ చేతుల మీదుగా చేనేత బీమా బాండ్లను చేనేత జౌళి శాఖ ఏడి రాఘవరావు, డివో వెంకటేశ్వర్లు పంపిణీ చేయించారు. ఈ సందర్భంగా కార్మికులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

ధాన్యం కొనుగోలుకు చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-పర్వతగిరి

ధాన్యాన్ని కొనుగోలు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలి అని కిసాన్ కాంగ్రెస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు బోంపెల్లి దేవేందర్‌రావు డిమాండ్ చేశారు. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని అనంతారంలో సోమవారం వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి రైతుల ధాన్యం కుప్పలు తడిసి ముద్దయ్యాయని, కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి వదిలేసారని, ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాల్లోకి బార్దాన్ రాకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలాంటి షరతులు లేకుండా రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని అన్ని కొనుగోలు కేంద్రాల్లో బార్దాన్ అందుబాటులోకి తెచ్చి వెంటనే కాంటాలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు కష్టారెడ్డి, పీసీసీ మెంబర్ అశోక్ రెడ్డి, తిరుపతిరావు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పేర్వారం దేవేందర్, మేకిరి బిక్షపతి, జేరుపోతుల సాంబరాజు,యాట రాజు,కౌడిగాని జితేందర్, గోపనపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు మిట్టపల్లి నాగార్జున, ఎండి.పాషా, కారింగుల రాము,బోయిని నరేష్,ముంజల రవి, ఎండి నజీమ్ తదితరులు పాల్గొన్నారు.

కవి శ్రేష్ట బిరుదు అందుకున్న జనార్ధన్

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామానికి చెందిన ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రంథపాలకుడు, కవి, కందగట్ల జనార్ధన్ కవి శ్రేష్ట బిరుదు అందుకున్నారు. సంగారెడ్డి జిల్లాలో తెలుగు వెలుగు సాహిత్య జాతీయ వేదిక, ఎస్ వీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన జాతీయ సాహిత్య సంబరాలు కార్యక్రమంలో భాగంగా శతాధిక కవి సమ్మేళనం, కళాకారులకు పురస్కారాల ప్రధానం కార్యక్రమం ఆదివారం రాత్రి జరిగింది. సామాజిక రచనల ద్వారా ఉత్తమ రచనలు అందిస్తున్నందుకు జనార్ధన్‌కు కవి శ్రేష్ట బిరుదును జాతీయ ప్రధాన కార్యదర్శి మోటూరి నారాయణరావు, తానాఅంతర్జాతీయ సమన్వయకర్త చిలుకూరి శ్రీనివాస్, హాస్య బ్రహ్మశంకర్ నారాయణ, పద్మశ్రీ కొలకలూరి ఇనాక్, జబర్దస్త్ ఆర్టిస్ట్ కిరణ్, ఎమ్మెల్యే మహిపాల్ అందజేశారు. ఈ సందర్భంగా జనార్ధనను తోటి లెక్చరర్లు, సాహితీవేత్తలు అభినందించారు.

రైతులకు వరం నానో డీఏపీ ద్రవరూప ఎరువులు

ఇఫ్కో వరంగల్ ఉమ్మడి జిల్లా మేనేజర్ విశాల్ షిండే

నవతెలంగాణ-హన్మకొండ

రైతులకు పంట అధిక ఆదాయం ఉత్పాదకతను పెంచే నానో ద్రవరూప ఎరువులు రైతులకు వరం లాంటివి అని వరంగల్ ఉమ్మడి జిల్లా ఇఫ్కో మేనేజర్ విశాల్ షిండే తెలిపారు. సోమవారం ఆయన వరంగల్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేంద్ర హెూం, సహకార శాఖ మంత్రి అమిత్ షా ద్వారా మొట్టమొదటి నానో ద్రవరూప డిఎపి ఎరువులు దేశానికి అంకితం చేశా రని ఈఎరువు ద్వారా రైతులకు పంట,అధిక ఆదాయం ఉత్పాదకతను పెంచే విధంగా ఇఫ్కోద్వారా ప్రపంచంలోనే మొట్టమొదటి నానో డిఏపి ద్రవరూప ఎరువులు ఉపయోగపడతాయని అన్నారు. మొక్కల ఉత్పాదకతను పెంచడానికి ఇది సమర్థవంతమైన పరిష్కారమని ఆత్మ నిర్భర్భారత్ కిషికి అనుగుణంగా అభివద్ధి చేయబడిందని ఇది సాంప్రదాయ డిఏపి కంటే చౌకగా ఉంటుందని ఒక బ్యాగ్ డిఎపి 1350 అయితే ఒక బాటిల్ నానో డిఏపి లిక్విడ్ కేవలం 600 మాత్రమే లభిస్తుందని ఇది ఉపయోగించడానికి జీవశాస్త్రపరంగా సురక్షితమే కాకుండా నేల నీరు, వాయు కాలుష్యాన్ని తగ్గిస్తుందని దీనివలన సాంప్రదాయ డిఏపి దిగుమతులపై ఆధారపడడం గణనీయంగా తగ్గుతుందని రవాణా మరియు వేర్ హౌసింగ్ ధరను కూడా గణనీయంగా తగ్గిస్తుందన్నారు. భారతదేశాన్ని ఎరువుల రంగంలో స్వావలంబనగా మార్చడానికి ఇది ఒక ఆరంభం అని అన్నారు.

రసాయన ఎరువులతో నిండిన భూమి కారణంగా కోట్లాదిమంది భారతీయుల ఆరోగ్యానికి ముప్పు ఏర్పడుతుందని అందువలన ఇఫ్కో నానో డిఏపి (ద్రవరూప) పంట ఉత్పత్తికి నాణ్యత మరియు దిగుబడి రెండింటిని పెంచి రైతుల జీవనోపాధిని,ఆదాయాన్ని పెంచడంతోపాటు భూ పరిరక్షణ కాపాడడంలో భారీ సహకారం లభిస్తుందన్నారు. దేశంలో మొత్తం ఎరువుల ఉత్పత్తి 384 లక్షల మెట్రిక్ టన్నులు, దేశంలోని సహకార సంఘాలు 132 లక్షల మెట్లు టన్నుల ఉత్పత్తి చేస్తే 132 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువుల్లో ఇఫ్కో ఒక్కటే 90 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులను ఉత్పత్తి చేస్తుందని భారత దేశ స్వావలంబనలో ఇఫ్కో భారీ సహకారాన్ని కలిగి ఉంటుందని చెప్పారు. కాబట్టి తెలంగాణ రాష్ట్ర రైతులు కూడా ప్రపంచంలోనే మొట్టమొదటి నానో ద్రవరూప డిఏపి ఎరువులు వాడాలని సూచించారు. గ్రామాల ఎరువులపై అవగాహన సదస్సులు కూడా ఏర్పాటు చేస్తామన్నారు.

కార్మికుల హక్కుల కోసం ఎర్రజెండా

కమ్యూనిస్టుల పాలనలోనే ప్రజలకు భద్రత : సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు నాగయ్య, వీరయ్య







నవతెలంగాణ-వరంగల్

కార్మికుల హక్కులకోసమే ఎర్రజెండా అని కమ్యూనిస్టుల పాలనలోనే ప్రజలకు భద్రత ఉంటుందని సీపీఎం కేంద్ర కమిటీసభ్యులు నాగయ్య,వీరయ్య లు అన్నారు. వరంగల్ రాజశ్రీగార్డెన్‌లో సీపీఎం వరంగల్ జిల్లా కార్యదర్శి సిహెచ్.రంగయ్య అధ్యక్షతన మేడే వారోత్సవాలు నిర్వహిస్తున్న సందర్భంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ ఎం కేంద్ర కమిటీ సభ్యులు నాగయ్య, వీ రయ్యలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అంతరం వారు మాట్లాడుతూ మేడేను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని, మత కులాల మధ్య చిచ్చుపెట్టుకున్నదని అన్నారు.హక్కులకోసం నిరంతరం పోరాడాలి. అమెరికా, చైనా వంటి దేశాలు ఎర్రజెండా పోరాటాలను ఆపలేక పోయ్యాయని అన్నారు. మోడీ ప్రభుత్వం చూసి నేర్చుకోవాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో విసిగి వేసారిన ప్రజలు బీజేపీకి ఓటు వేశారని, ఎనిమిది ఏళ్ల గడిచినా ప్రజాస మస్యలు పరిష్కారం కాలేదని అన్నారు. మోడీ ప్రభుత్వం రాకముందు గ్యాస్ ధర రూ.412 వుంటే ప్రస్తుతం దాదాపు రూ.1250 గ్యాస్ ధర ఉన్నదని,పెట్రోల్ ధర, డిసిల్ ధరలు,నిత్యవసర సరుకుల ధరలు,కూరగాయల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. భారత దేశంలో మోడీ ప్రభుత్వం మాత్రం సంపద అ దానీ, అంబా నిలకు దిచిపెడుతున్నదని అన్నారు. మహిళలపై, వెనుకబడిన వర్గాలపై,దాడులు అనేకం జరుగుతు న్నాయని అన్నారు. ప్రభుత్వ రంగసంస్థలు ను ప్రైవేటీకరణ చేస్తున్న దని,పెట్టుబడి దారులకు సేవ చేస్తున్న దని మోడీ ప్రభుత్వం ఉన్నదనీ అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగరపు బాబు.నాలు గంటి రత్నమాల,జిల్లా కమిటీ సభ్యులు ఎం సాగర్, ఆకినపల్లి యాదగిరి, అరూరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్



నవతెలంగాణ-సుబేదారి

సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణి లో స్వీకరిస్తున్న దరఖాస్తులను ఆలస్యం చేయకుండా వెంటనే పరిశీలించి పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సంభందిత జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణిలో జిల్లాలోని పలు ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్‌ఓ వాసు చంద్రలు దరఖాస్తులను స్వీకరించి, వివిధ శాఖ ల జిల్లా అధికారులను వీటిపై వెంటనే స్పందించి, తగు చర్యలు తీసుకోవాల్సిందిగా సూచించారు. ఈ ప్రజావాణిలో మొత్తం 44 దరఖాస్తులు వచ్చాయని తెలియజేశారు. శాఖల వారిగా వాటి వివరాలు టుబిహెచ్‌కె డిస్ట్రిక్ట్ నోడల్ ఆఫీసర్ -01,ఏసీపి కాజీపేట్ -02, ఎసిపి పరకాల -01, ఏడి సర్వేల్యాండ్ రికార్డ్ -02, అసిస్టెంట్ కమిషనర్ ఎండోమెంట్ -01, జీడబ్ల్యుఎంసీ కమిషనర్-04 తదితర శాఖలనుంచి వచ్చాయని తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డీఆర్‌డిఎ పీడి ఆకవరం శ్రీనివాస్ కుమార్, డిఎంహెచ్‌వో సాంబశివరావు, డీపీవో జగదీశ్వర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మాధవి లత, మార్కెటింగ్ అధికారిసురేఖ తదితరులు పాల్గొన్నారు.

రైతు బాంధవుడు సీఎం కేసీఆర్ : ఎమ్మెల్యే పెద్ది



నవతెలంగాణ-నెక్కొండరూరల్

అకాల వర్షాలకు పంటలను తీవ్రంగా నష్టపోయిన రైతులను ఆదుకుంటున్న రైతు బాంధవుడుగా సీఎం కేసీఆర్ చరిత్రలో నిలుస్తారని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. గతేడాది జనవరి నెలలో కురిసిన అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలకు ఇన్పుట్ సబ్సిడీ (పంట నష్టం) చెక్కులను బాధిత రైతులకు సోమవారం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అందజేశారు. నెక్కొండ మండలంలోని పెద్దకొర్పోల్, తోపనపల్లి, నాగారం, నెక్కొండ, దీక్షకుంట క్లస్టర్ గ్రామాల బాధిత రైతులకు చెక్కులను అందజేశారు. నాగారం, సూరిపల్లి, చిన్నకొర్పోల్ క్లస్టర్ గ్రామాల రైతులకు 22లక్షల 37 వేల రూపాయలు, పెద్దకొర్పోల్, పత్తిపాక, గుండ్రపల్లి గ్రామాల రైతులకు 11 లక్షల 70 వేల రూపాయలు, తోపనపల్లి, వెంకటాపూర్, అప్పల్‌రావుపేట గ్రామాల రైతులకు17.83 లక్షలు, నెక్కొండ, పనికర, దీక్షకుంట, చంద్రుగొండ, ముదిగొండ గ్రామాల రైతులకు 9లక్షల 79 వేల రూపాయలు చెక్కులను క్లస్టర్ గ్రామాల బాధిత రైతులు మొత్తం 13 వందల మందికి గాను 62 లక్షల 55 వేల రూపాయల విలువగల ఇన్పుట్ సబ్సిడీ చెక్కులు రైతులకు అందజేశారు.

సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

సీఎం సహాయనిధిలో మండలంలో లబ్దిదారులకు మంజూరైన రూ.7.90 లక్షల రూపాయల సిఎం సహాయనిధి 37 చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో నెక్కొండ ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్, జెడ్పీటీసీ సరోజనహరికిషన్, మండల పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య, సొసైటీ చైర్మన్లు మారం రాము, జలగం సంపత్ రావు, సర్పంచులు అనంతలక్ష్మిరవి, ఫకీర్, కుమార్, మహబూబ్ పాషా, ఎంపీటీసీలు శ్రీనివాస్, నాయకులు రాజి రెడ్డి, చెన్నకేశవరెడ్డి, వ్యవసాయాధికారి నాగరాజు, ఏఈఓలు పాల్గొన్నారు.

కేజీబీవీ ఉద్యోగులకు వేసవి సెలవులు ఇవ్వాలి : డీటీఎఫ్

నవతెలంగాణ-సుబేదారి

కేజీబీవీ ఉద్యోగులకు వేసవి సెలవులు ఇవ్వాలని డీటీఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కే.శ్రీనివాస్, టి.సుదర్శనంలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో పని చేస్తున్న ఉపాధ్యాయినీలకు వేసవి సెలవులు ఇవ్వకుండా, ప్రతిరోజు పాఠశాలలకు వెళ్లాలని సమగ్ర శిక్షా స్టేట్ ప్రాజెక్ట్ అధికారి ఆదేశాలు జరీచేయడం సరికాదని, అన్ని పాఠశాలల మాదిరే కేజీబీవీ ఉపాధ్యాయులు, ఉద్యోగులకు కూడా వేసవిసెలవులు ఇవ్వాలని అన్నారు. కస్తూ ర్బా గాంధీ బాలికల విద్యాలయాలు రెసిడెన్షియల్ పద్దతిలో నడుస్తున్నందున అందులో పని చేసే మహిళా ఉపాధ్యాయులు ఇప్పటికే సెలవు దినాల్లో,పండుగ రోజుల్లో, నైట్ డ్యూటీ పేరుతోకూడా అనేక రకాల విధులు నిర్వహిస్తూ తీవ్రమైన పని ఒత్తిడికి లోనవుతున్నారని, ఇది చాలదన్నట్లు,విద్యార్థులు లేనప్పటికీ వేసవిలో కూడా ఉపాధ్యాయులు ప్రతిరోజు పాఠశాలకు హాజరు కావాలని హుకుం జారీ చేయడం విరమించుకోవాలని కోరారు.

పాఠశాల విద్యారంగం వెకేషన్ డిపార్మెంట్ అని,మిగతా ఉద్యోగుల్లా కాకుండా, విద్యాలయాల్లో పనిచేసే ఉపాధ్యాయులకు వేసవి సెలవులు ఉంటాయన్నారు. కేజీబీవీ పాఠశాలలు,అందులో పని చేస్తున్న ఉపాధ్యాయులు ఇప్పటికే అనేక సమస్యలతో సతమతమవుతున్నారని,సమాన పనికి సమాన వేతనం ఇవ్వకపోవడం,సెలవుల మంజూరిలో ఇబ్బందులకు గురిచేయడం,ఉద్యోగ భద్రత లేకపోవడం వంటి అనేక సమస్యలను పట్టించుకోని అధికారులు ఇలా ఆదేశాలు జారీచేయడం సరికాదన్నారు. వెంటనే వారికి కూడా వేసవి సెలవులు వర్తింపజేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

200 ఫీట్ల ఇన్నర్‌రింగ్‌రోడ్డుకు మోక్షమెన్నడో..?



నవతెలంగాణ-మట్టెవాడ

నాయుడు పెట్రోల్ పంపు ఆర్‌టిఏ జంక్షన్ నుండి వంగపాడు క్రాస్ రోడ్ వరకు ప్రతిపాదించిన 200 ఫీట్ల ఇన్నర్ రింగ్‌రోడ్‌ను 15 ఏళ్లైనా నిర్మించక పోవడం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం కాదా అని అఖిల భారత మహాత్మా జ్యోతి రావు పూలే సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు కేడల ప్రసాద్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వివిధ ప్రజా సంఘాల నాయకులతో కలిసి నాయుడుపంపు జంక్షన్ వద్ద 200 ఫీట్ల రోడ్డు పరిస్థితిని సోమవారం పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ తూర్పు, పరకాల, వర్ధన్న పేట నియోజక వర్గాల రెవెన్యూ పరిధిలో నుండి ప్రతిపాదించిన 200 ఫీట్ల ఇన్నర్ రింగ్ రోడ్ 15 ఏళ్లయినా నిర్మించకపోవడం పరిపాలనకు నిదర్శనం అని ముగ్గురు ఎంఎల్‌ఏలు ఉండి కూడా ఇంతవరకు రోడ్డు నిర్మాణం చేపట్టక పోవడం వారి వైఫల్యానికి నిదర్శనం అని అన్నారు. ఇప్పటికీ సర్వేలు అంటూ. భూ నిర్వాసితులకు నష్టపరిహారం అంటూ కాలయాపన చేస్తున్నారే తప్ప రోడ్డు నిర్మాణ పనులు మొదలు పెట్టట్లేదు అనిఅన్నారు. ఆర్‌టిఏ ఆఫీస్ ముందు మట్టి, బురద మయం అయిన గుంతల రోడ్ గుండానే నిత్యం కొన్ని వేల మంది అవస్థలు పడుతూ ప్రయానించవలసి వస్తున్నదనివెంటనే సంబంధిత ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి ఈ రోడ్ నిర్మాణ పనులు మొదలు పెట్టాలని అఖిల భారత మహాత్మా జ్యోతి రావు పూలే సామాజిక న్యాయ వేదిక ఆధ్వర్యంలో వివిధ ప్రజా సంఘాల నాయకులతో కలిసి ఆయన డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో లేక్ ప్రొటెక్షన్ కమిటీ చైర్మన్ పెరుమాళ్ళ లక్ష్మణ్ , దడిగెల రవి పటేల్, పుల్లోజు వేణుగోపాల్, తెలంగాణ కొమరయ్య, కే. రాజ్ సింగ్, కే. అవతార్ సింగ్, నీలం సంజీవ, నిమ్మల కిరణ్, కుమ్మరి కొమురయ్య, గన్నారపు అజయ్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కుమారుడి వివాహానికి ముఖ్యమంత్రిని ఆహ్వానించిన నాగుర్ల వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-నడికూడ

తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు మే 12న హనుమకొండలో జరగబోయే తన కుమారుడి వివాహ మహొత్స వానికి తెలంగాణ ప్రియతమ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ను మ ర్యాదపూర్వకంగా కలిసి మొదటి శుభలేఖ ఇచ్చి ఆహ్వానించారు. అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వాదం తీసుకున్నారు.

కార్మికుల చెమటచుక్కలే అభివృద్ధికి బాటలు

పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



నవతెలంగాణ-రాయపర్తి

కార్మికులు చిందించిన చెమట చుక్కలే అభివద్ధికి బాటలు వేస్తున్నాయని పంచాయతీ రాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. సోమవారం ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా మండలంలోని మొరిపిరాల క్రాస్ రోడ్డు ఆర్ అండ్ఆర్ కాలనీ వద్ద అరుణోదయ కార్మిక పతాకాన్ని మంత్రి ఆవిష్కరించారు. తదుపరి కార్మికులకు శుభాకాంక్షలు తెలిపి మిఠాయి పంపిణీ చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తుంది అని తెలిపారు. రాష్ట్ర పురోగాభివద్ధిలో కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారని అభినందించారు. ప్రపంచ వ్యాప్తంగా కార్మికులు ఐక్యంగా ఉండి కార్మిక శక్తిని చాటుతున్నారని తెలిపారు. కార్మికులను అన్ని రంగాల్లో ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వ్యాఖ్యానించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో భవన నిర్మాణ కార్మికులు, హమాలీ కార్మికులు, బైక్ మెకానిక్ కార్మికులు ఎర్రజెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కార్మికులు పాల్గొన్నారు.

మున్సిపల్ డంపు యార్డు ముందు స్థానికుల ఆందోళన



నవతెలంగాణ-మట్టెవాడ

గ్రేటర్ వరంగల్ మున్సిప ల్ కార్పొరేషన్ డంపు యార్డ్ వ ల్ల రోగాలు వచ్చి ఆసుపత్రుల పాలవుతున్నామని డంపును త రలించాలని 11వ డివిజన్ పోతననగర్ కాలనీవాసులు సోమ వారం రోడ్డుపై ధర్నాకు దిగారు. ఎన్ని వినతి పత్రాలు అందించి మొర పెట్టుకు న్నా పట్టించుకునే నాధుడే లేడని ప్రజాప్రతినిధులు, అధికారులకు వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేస్తూ పోతన నగర్ రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు. దీంతో ట్రాఫిక్‌కు తీవ్రఅంతరాయం ఏర్పడింది విషయం తెలుసుకున్న మట్టెవాడ పోలీసులు, జీడబ్ల్యూఎంసి ఎంహెచ్‌ఓ, మున్సిపల్ అధికారులు డంపు యార్డు వ ద్దకి చేరుకోవడంతో అధికారులను నిలదీశారు. గత కొన్ని సంవత్సరాలుగా డంపు యార్డు వల్ల వచ్చే దుర్వాసనతో స్థానికంగా ఉన్న తమకు రోగాలు వస్తున్నాయని ఆసుపత్రుల చుట్టూ తిరుగుతూ డబ్బులను ఆసుపత్రులపాలు చేస్తున్నామని ఎన్నోసార్లు మొరపెట్టుకున్న అధికా రులు గాని ప్రజాప్రతినిధులు పట్టించుకోవడంలేదని ఇక్కడి నుండి డంపు యార్డును తరలించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-ఆత్మకూర్

మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు జన్ను సాంబయ్య భార్య రమ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పెరుమాండ్ల బిక్షపతి బాధిత కుటుంబాన్ని సోమవారం సందర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి రూ.11వేలు ఆర్థిక సహా యం అందజేశారు. అదేవిధంగా అగ్రంపాడు సర్పంచ్ మదాసి అన్నపూర్ణరాజు, దయ్యాల రమేష్ రైస్-బ్యాగ్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మందరవి, దిలీప్ పాల్గొన్నారు.

కేయూ అసిస్టెంట్ ప్రొఫెసర్‌లను రెగ్యులర్ చేయాలి



నవతెలంగాణ-సుబేదారి

అనేక ఏళ్ల తరబడి అన్ని రకాల విద్యార్హతలు కలిగి చా లీచాలని వేతనాలతో వివిధ యూనివర్సిటీల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫె సర్‌ను తక్షణమే రెగ్యులర్ చేయాలని కాకతీయ యూని వర్సిటీ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల జేఏసీ చైర్మన్ డాక్టర్ పి.కర్నాకర్‌రావు అన్నారు. సోమవారం కాకతీయ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో కాం ట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు నిన్న రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కాంట్రాక్ట్ అధ్యా పకుల రెగ్యులరైజేషన్ ప్రక్రియలో యూనివర్సిటీలో పనిచేస్తున్న అ ధ్యాపకులను పరిగణలోకి తీసుకుపోవడంతో తమ నిరసనను వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాకతీయయూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపక జేఏసీ నాయకులు డాక్టర్ చిర్రా రాజు, డాక్టర్ ఫిరో పాషా, డాక్టర్ అంజన్‌రావు, డాక్టర్ లక్ష్మారెడ్డి, డాక్టర్ సాదురాజేష్, డాక్టర్ కనకయ్య, మాదాసి, డాక్టర్ సునీత, డాక్టర్‌లక్ష్మి, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ గోపీనాథ్, డాక్టర్ సూర్యం, డాక్టర్ టి.నాగయ్య డా క్టర్ రవికుమార్ డాక్టర్ డి.శ్రీనివాస్ డాక్టర్ ఎల్.జితేందర్, డాక్టర్ లక్ష్మారెడ్డి, డాక్టర్ నహీదా పర్వీన్, డాక్టర్ పుల్లరమేష్, చందులాల్ డాక్టర్ సురేష్, డాక్టర్ రమేష్ పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి


నగర మేయర్ గుండు సుధారాణి




నవతెలంగాణ-వరంగల్

పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్ట లేనివని బల్దియా మేయర్ గుండు సుధారాణి అన్నారు. సోమవారం ప్రపంచ కార్మికుల దినోత్సవం ను పుర స్కరించుకొని బల్దియా ఆవరణలో ఏర్పాటు చేసిన జెండాను మేయర్ ఆవిష్కరించి శానిటరీ సిబ్బంది కి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కార్మికుల రక్షణ దృష్ట్యా విధి నిర్వహణలో రక్షణనిమిత్తం విజిబుల్ జాకెట్లతో పాటు, ఆయా కాలలకు అనుగుణంగా వారి రక్షణ కోసం రెయిన్ కోట్లు, స్వెట్టర్ లు, టోపీలు, సేఫ్టీకిట్‌లను అందజేయడం జరుగుతున్నదని, సిబ్బంది ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ప్రత్యేక హెల్త్ క్యాంపులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.స్వచ్ఛ ఆటో డ్రైవర్ల కం ఓనర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కరిస్తానని, బల్దియాలో దినసరి వేతనంపై పనిచేస్తున్న 90 మంది మలేరియా సిబ్బంది నీ అన్ని విధాలా ఆదుకుంటానని మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రిజ్వాన మసూద్ షమీమ్,సీఎంహెచ్ ఓ డాక్టర్ రాజేష్, సానిటరీ సూపర్ వైజర్ లు సాంబయ్య, భాస్కర్, శానిటరీ ఇన్స్పెక్టర్లు శ్యామ్ రాజ్, సంపత్ రెడ్డి,రవీందర్,కరుణాకర్, యదయ్య, గోల్కొండ శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
4
జనగామ, మహబూబాబాద్
మంగళవారం 02.05.2023







మేడే సందర్భంగా సీనియర్ మేస్త్రీలకు సీఐటీయూ సన్మానం



నవతెలంగాణ-మహబూబాబాద్

మేడే సందర్భంగా సీఐటీయూ అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మేడే జెండాను మహబూబాబాద్ పట్టణ అధ్యక్షులు బానోత్ శంకర్ ఎగిరేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు మాట్లాడుతూ కార్మికులు తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపు నిచ్చారు. అనంతరం సీనియర్ మేస్త్రీలుగా పనిచేసి రిటైర్ అయిన తోట వెంకటేశ్వర్లు, కందగట్ల సత్యనారాయణ, మిల్లర్ కొమరయ్య, ఆనుమాన్ల రామచంద్రు, ఎల్లయ్యలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కోటేశ్వరరావు, సర్వన్, లాలు, యాకయ్య, సహదేవ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బైక్ మెకానిక్‌ల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-నెల్లికుదురు

బైక్ మెకానికుల సమస్యలను పరిష్కరించాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు మియాపూర్ రాధా కృష్ణ చారి, కార్యదర్శి మేకల సంపత్, కోశాధికారి వెంకట్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని మేడేను పురస్కరించుకొని కార్మిక జెండా ఆవిష్కరించిన అనంతరం సమావేశంలో మాట్లాడారు. తాము ఇబ్బందులకు గురవు తున్నామన్నారు. ప్రభుత్వం వెంటనే మాకు సబ్సిడీతో కూడిన బ్యాంకు రుణాలు నేరుగా వ్యక్తిగత అకౌంట్లో జమ చేయాలన్నారు. మాకు మండల కేంద్రంలో ఒక భవన నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలని కోరినట్లు తెలిపారు. అలాగే ఇన్సూరెన్స్ బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మడుపు ఈశ్వర్, వెంకన్నతో బైక్ మెకానిక్‌లు పాల్గొన్నారు.

మే డే స్ఫూర్తితో పోరాటాలు చేపట్టాలి

సీపీఎం, సీఐటీయూ ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు - జనగామలో భారీ ర్యాలీ ప్రదర్శన





నవతెలంగాణ-జనగామ

మేడే ఉద్యమాల స్ఫూర్తితో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహించాలని సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు, సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డిలు పిలుపు నిచ్చారు. మేడే కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని సీపీఎం, సీఐటీయూ ఆధ్వర్యంలో ఆదివారం జనగాం జిల్లా కేంద్రంలో కార్మికులు మహా ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. జనగామ పట్టణ మంతా ఎరుపుమయమైంది. కార్మికులంతా కదం తొక్కారు. డప్పు చప్పుళ్ళు, డీజే ఎర్ర జెండా పాటల నత్యాలతో కోలాహలంగా ప్రదర్శన నిర్వహించారు. స్థానిక ఆర్టీసీ చౌరస్తా నుండి వైష్ణవి గార్డెన్ వరకు భారీ ప్రదర్శనగా కార్మికులు కదిలి వచ్చారు. అనంతరం వైష్ణవి గార్డెన్‌లో మే డే బహిరంగ సభ సీపీఎం, సీఐటీయూ టౌన్ కార్యదర్శులు జోగు ప్రకాష్, సుంచు విజేందర్‌అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకరెడ్డి, సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు పాల్గొని మాట్లాడారు. మే డే అంతర్జాతీయ కార్మిక వర్గ ఐక్యతకు సంకేతం అని కొనియాడారు. కార్మిక వర్గ చైతన్యానికి ప్రతి రూపమని దోపిడికి వ్యతిరేకంగా వేలాది గొంతుకలు ఒకటైన రోజు అని పేర్కొన్నారు. మేడే అమరవీరుల స్ఫూర్తితో ఈ దేశంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున సమరశీల పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ఇర్రి అహల్య, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి,బి.చందునాయక్,అజారుద్దీన్, నరేందర్, ఉపేందర్, సీపీఎం, సీఐటీయూ ప్రజా సంఘాల జిల్లా పట్టణ నాయకులు మిట్యానాయక్, దస్తగిరి, కళ్యాణ లింగం,దూసరి నాగరాజు, పందిళ్ళ కళ్యాణి, వెంకట మల్లయ్య, పి.లలిత, చీర రజిత, బ్లెస్సింగ్‌టన్, విష్ణు, సుభాషిని, వెంకటేష్, మల్లేష్, రాజ్, కచ్చగాల వెంకటేష్, డప్పు కళాకారులు పాల్గొన్నారు.

కార్మిక హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలు

సీఐటీయూ, సీపీఎం ఆధ్వర్యంలో ఘనంగా మేడే





నవతెలంగాణ-పాలకుర్తి

ఎర్రజెండా నాయకత్వంలో కార్మికులు,కర్షకులుహక్కులను పోరాడి సాధించుకుంటే నేడు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మిక హక్కులు కాలరాస్తుందని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, సీపీఎం మండల కార్యదర్శి మాచర్ల సారయ్యలు విమర్శించారు. ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం సీఐటీయూ, సీపీఎం ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. గుడివాడ చౌరస్తా నుండి రాజీవ్ చౌరస్తా వరకు ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు. గూడూరులో ఎర్రజెండాలు చేత గునిన కార్మిక లోకం ట్రాక్టర్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. గుడివాడ చౌరస్తాలో సిఐటియు జెండా ఐలమ్మ స్మారక స్థూపంతో పాటు, రాజీవ్ చౌరస్తాలో సిపిఎం జెండాలు ఎగురవేశారు. మండలంలోని గూడూరు, బొమ్మెర, ఈరవెన్ను. కోతుల బాధ, దర్దపల్లి, తొర్రూరు, వల్మిడితో పాటు పలు గ్రామాల్లో మేడే సందర్భంగా ఎర్రజెండాలు రెపరెపలాడాయి. ఈ సందర్భంగా సోమయ్య, సారయ్యలు మాట్లాడుతూ దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలన్నీటిని ప్రవేట్ కార్పొరేట్ సంస్థలకు దోచిపెడుతున్నారని, ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మడం వల్ల కార్మికులను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నారని, భారత రాజ్యాంగాన్ని పూర్తిగా మార్చివేసి మనువాద సిద్ధాంతాన్ని అమలులోకి తీసుకొచ్చే కుట్రకు కేంద్ర ప్రభుత్వం బీజం వేసే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు.రైతులంతా ఐక్యమత్యంతో పోరాటంచేసి మోడీప్రభుత్వం చట్టాలను వెనక్కి తీసుకునేలా గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో గుమ్మడి రాజుల సాంబయ్య, సోమ సత్యం, ఏదునూరి మదర్, సోమ అశోక్ బాబు, ముస్కు ఇంద్రారెడ్డి, బెల్లి సంపత్, పనికిరా రాజు, రాపర్తి మంజుల, చిలువేరు సంధ్య, అంబటి సోమయ్య, సంగి అనిత, పెండ్లి భాస్కర్, సంధ్యారాణి,రజిత, ఏనుగతల వెంకన్న, గాదెపాక కొమురయ్య, తోట రాజు, చిట్యాల సంధ్యారాణి, కాకర్ల బాబు, ఎడ్ల బిక్షపతి, మంద సంపత్, దేవేంద్రం, సోమయ్య ఆంజనేయులు, కాకర్ల రమేష్, బక్క రాజేశ్వరి, గాదరి ఇస్తారి, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

దేవరుప్పుల : ఎర్రజెండా నాయకత్వంలో నాడు కార్మికులు కర్షకులు ఎన్నో హక్కులు సాధించుకుంటే నేడు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మిక హక్కులు కాలరాస్తుందని సిపిఎం జిల్లా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్ అన్నారు. మండలంలోని పలు గ్రామాలలో సోమవారం సీఐటీయూ, సీపీఎం, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జెండాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఐక్యమత్యంతో ఉన్న ప్రజల మధ్య మతం పేరుతో కులం పేరుతో రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పయ్యావుల బిక్షపతి, మాధవ రెడ్డి, వెంకట్ రెడ్డి, ఆంజనేయులు, అయోధ్య నరసయ్య, ఉప్పలయ్య లింగయ్య, పద్మ, వెంకటరెడ్డి, రామచంద్రు, పరశురాములు, మొగిలాన, యాదగిరి, ప్రవీణ్, అంజయ్య, శ్రీనునాయక్, రాములు, నారాయణ, ప్రణయ్, పాల్గొన్నారు.

ఘనంగా మే డే వేడుకలు







నవతెలంగాణ-గూడూరు

ఘనంగా 137వ మేడే ఉత్సవాలు వివిధ సంఘాల ఆధ్వర్యంలో వేరువేరుగా ఘనంగా నిర్వహించారు. మండలం కేంద్రంలో బిఆర్‌టియు యూనియన్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ ఖాసిం, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వేం వెంకటకృష్ణ రెడ్డి అధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా గ్రామపంచాయతీ కారోబారుల సంఘం అధ్యక్షులు అరిబండి లక్ష్మయ్య జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్, మండల సంయుక్త కార్యదర్శి పేసరి శివ, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండీ రహీం పాషా, బిఆర్ఎస్ మండల యూత్ ప్రధాన కార్యదర్శి బాషిపాక నవీన్ కుమార్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ ఎల్లయ్య, మండల పార్టీ ప్రచార కార్యదర్శి భూక్యా సురేష్, ఏదునూరి వెంకన్న, ఎడ్ల రమేష్, సంపంగి రాములు,మట్టేవాడ బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఆలకుంట వెంకటేష్, యువ నాయకులు మందుల ప్రవీణ్, మండలంలోని మండలంలోని కారోబారులు, అంగన్వాడి టీచర్స్ గ్రామపంచాయతీ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ఎంసీపీఐయు పార్టీ ఆధ్వర్యంలో...

మండల కేంద్రంలో 137వ ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా ఎంసీపీఐయు పార్టీ అధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు జరిపి ఎర్రజెండాలు ఆవిష్కరించారు గూడూరు మండల కేంద్రం బస్టాండ్ సెంటర్ నెక్కొండ రోడ్‌లోని అమరజీవి పెసరి సంజీవ స్థూపం వద్ద, చంద్రుగూడెం, ఏపూరు హాము తండా, సీతానగరం, మచ్చర్ల తదితర ప్రాంతాలలో ఎంసిపిఐయు జండాలు వేరు వేరుగా ఆవిష్కరించారు. అనంతరం ఆయా సెంటర్లలో జరిగిన కార్యక్రమంలో పార్టీ నాయకులు పానుగంటి నరసయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బంధాల వీరస్వామి, నాయ కులుఈసం రామయ్య, కటకం బుచ్చిరామయ్య, గుండగాని సత్తయ్య బానోతు లాలు, అరకాల స్వామి, తాడం నరసయ్య ధారావత్ పుల్యా,పెసరి చిలకమ్మ పాల్గొన్నారు.

గార్ల : అమెరికలోని చికాగో పట్టణంలో పని గంటల తగ్గించాలని జరిగిన పోరాటంలో అమరులైన కార్మికుల పోరాట స్ఫూర్తితో బిజెపి అనుసరిస్తున్న మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలనీ సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పి.సోమయ్య అన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా సిపిఎం, సిఐటియు అనుబంధ ప్రజా సంఘాల అధ్వర్యంలో మండల కేంద్రంలో భారీ ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మంగపతిరావు భవనం నుండి ప్రారంభమైన ర్యాలీ పట్టణ పురవీధుల గుండా స్థానిక నెహ్రూ సెంటర్ వరకు సాగింది. అనంతరం కందునూరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సభలో సోమయ్య మాట్లాడుతూ కార్మిక హక్కుల పరిరక్షణకు ఎర్ర జెండా ముందు ఉంటుందని పెట్టుబడులు,దోపిడీ దారులు, భూ స్వామ్య విధానాలను వ్యతిరేకంగా పోరాడుతుందని చెప్పారు. మతోన్మాదాన్ని వ్యతిరేకిస్తూ బిజెపిని ఓడించడానికి మేడే స్ఫూర్తిగా కార్మికులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో సియం కేసీఆర్ పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని, కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు .వివోఏలు,జూనియర్ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం సియం కేసీఆర్‌కు లేఖ రాసిన స్పందించడం లేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లానాయకులు కె.కవితా, బి.హరి, సిపిఎం, సిఐటియు నాయకులుయం.గిరిప్రసాద్, ఎ.సత్యవతి, కె.ఈశ్వర్ లింగం, వి.వెంకటేశ్వర్లు, ఎ.వీరాస్వామి, గోవింద్,జె.నరసింహారావు,ఉపేందర్ రెడ్డి,ఎల్లయ్య, నాగమణి, లోకేశ్వరావు, శ్రీను, కె.శోభ,రమా,మౌలానా, మహేశ్వరావు,శాంతి కుమార్, కొండయ్య, దాస్, మోహన్ తదితరులు ఉన్నారు.

భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో...

జనగామ : మేడే సందర్భంగా ఆదివారం జనగామ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు పాగాల సంపత్‌రెడ్డి పాల్గొని జెండా ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో బీఆర్‌టియు జిల్లా అధ్యక్షులు వేముల నర్సింగం, అంగన్వాడీ జిల్లా అధ్యక్షురాలు కోమల ఎల్లమ్మ, కార్యదర్శి అరుణ, ఫీల్డ్ అసిస్టెంట్ అధ్యక్షులు బాల్ రెడ్డి, మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు కరుణాకర్, గౌరవ అధ్యక్షులు ప్రవీణ్, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో....

సీపీఐ ఆధ్వర్యంలో మేడేను జిల్లా కేంద్రంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక వ్యతిరేకి బిజెపి మోడీ ప్రభుత్వాన్ని ఓడించాలని కార్మికులచే ప్రతిజ్ఞ చేశారు. మే డే 137 వ దినాన్ని ఏఐటీయూసీ ఆధ్వర్యంలోని హమాలి కార్మిక సంఘాలు, భవన నిర్మాణ కార్మికులు, 15 సెంటర్లలో జెండాలు ఎగరవేసి సిపిఐ ఆఫీసు నుండి భారీ ర్యాలీగా బయలుదేరి ఆర్టీసీ చౌరస్తా వద్దగల అంబేద్కర్ విగ్రహం ముందు ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఆకుల శ్రీనివాస్ అధ్యక్షతన సభ జరిగింది. ఈ సభలో ఏఐటీసీ జిల్లా గౌరవ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఆకుల శ్రీనివాస్, కామెడీ మల్లయ్య సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న, పట్టణ కార్యదర్శి చొప్పరి సోమయ్య మోటి శ్రీశైలం చామకూర యాకూబ్‌గూడెల్లి రాజు, దయ నగేష్ బూమల్ల ఐలయ్య, యాదగిరి, తోట సుశీల, యాకయ్య, గోరంకొండ నాగరాజు, బిచ్చ, సిద్దయ్య, తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం, సీఐటీయూ ఆధ్వర్యంలో...

మహబూబాబాద్ : మహబూబాద్ మండలం మాదాపురంలో ఘనంగా సీపీఎం, సీఐటీయూ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుడిగంటి రాజన్న, మండల పార్టీ కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి జెండా ఆవిష్కరణ వెంపటి యాకయ్య ఆవిష్కరించారు. మండల కమిటీ సభ్యులు చేపూరి గణేష్, బొడ్డుపల్లి బ్రహ్మ, నూకల లింగన్న, కాలపాక మధు,శ్రీను, ఆరూరి శ్రీను,నూకల వెంకన్న పాల్గొన్నారు.

కురవిలో సీపీఎం ఆధ్వర్యంలో...

మేడే సందర్భంగా కొరవి మండల కేంద్రంలో ఎర్ర జెండాలనుఎగరవేశారు. సిపిఎం జెండాను మండల కార్యదర్శి మల్లేడికోటయ్య ఎగరవేయగా, సిఐటియు సంఘం జెండాను మండల కార్యదర్శి పోతుగంటి మల్లయ్యఎగరవేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సిఐటియు నాయకులు నల్లపు సుధాకర్, ఆమెడీ నాగయ్య, కట్ల కృష్ణయ్య, బలపాల మాజీ సర్పంచ్ పిట్టల దర్గయ్య, మాలోతు కిషన్ నాయక్, జంగం ఉప్పలయ్య, కొరిని రాములు గంధసిరిపద్మ, తగరం తిరుపతి,జ్యోతిబాసు, మురళి, వీరేందర్, ఇస్లావత్ శ్రీధర్, సత్యం,నేరడ ఉప్పరిగూడెం, కందికొండ, సిరోల్లో జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.

ఐఎఫ్టియూ ఆధ్వర్యంలో...

మే డే సందర్భంగా ఐఎఫ్‌టియు జాతీయ కమిటీ పిలుపు మేరకు మహబూబాబాద్ మండలం కంబాలపల్లి గ్రామంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఐఎఫ్టియు జెండాను భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు ఇమామ్‌ఎగురవేశారు. బోడగుట్ట తండాలో కాడబోయిన శ్రీశైలం, రంగసాయిపేట గ్రామంలో రమేష్ కార్మికులను ఉద్దేశించి ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి హెచ్. లింగన్న భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి జబ్బర్‌లు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఎండి బాబన్న, ఇమామ్ పాషా, సురేష్, పురుషోత్తం, శ్రీను, యాకూబ్ పాషా, యాకయ్య, నీలం భద్రయ్య లింగంపల్లి లింగయ్య భాష్మియా, ఈద్దులు, లింగయ్య పాల్గొన్నారు.

బిఆర్‌టియు ఆధ్వర్యంలో...

మేడే సందర్భంగా మహబూబాబాద్ మున్సిపల్ కార్యాలయం వద్ద బీఆర్‌టీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి జెండా ఎగరవేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గోగుల రాజు, దాసరి రావిష్, బోనగిరి గంగాధర్, డౌలాగర్ శంకర్ మందుల రఘు, మెప్మా ఆర్పీల రాష్ట్ర ఉపాధ్యక్షులు జహెరా, మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు మంగళంపెల్లి రాజ్ కుమార్, అధ్యక్షులు పుచ్చకాయల మధుసూదన్, ప్రధాన కార్యదర్శి తప్పెట్ల శ్రీకాంత్, ఉపాధ్యక్షులు పుల్లూరి నాగేశ్వర్ రావు, పుచ్చకాయల ఎల్లయ్య, మహిళా అధ్యక్షురాలుఇమ్మడి పద్మ, పుచ్చకాయల లక్ష్మి, డ్రైవర్ యూనియన్ ఆవుల వెంకన్న, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

ఘనంగా మే డే వేడుకలు





నవతెలంగాణ-బయ్యారం

మండలంలో సీపీఐ(ఎం), సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం కార్మిక, కర్షక మేడే దినోత్సవం పురస్కరించుకుని జెండాను ఆవిష్కరించి అసువులు బాసిన వారికి ఘనంగా నివాళులర్పించారు. 137 మేడే సందర్భంగా మండల కేంద్రంలో భారీ ర్యాలీ, ప్రదర్శనతో బస్టాండ్ సెంటర్ నుండి గవర్నమెంట్ హాస్పిటల్ రోడ్డు నుండి ఎస్‌బిఐ బ్యాంకు నుండి బుడగ జంగాల కాలనీ వరకు ర్యాలీ ప్రదర్శన నిర్వహించడం జరిగింది. సుందరయ్య స్మారక స్థూపం పై సీపీఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు మండ రాజన్న, సీపీఎం పార్టీ ఆఫీస్ నందు మండల కార్యదర్శి నంబూరు మధు, సీఐటీయూ స్థూపంపై వెన్ను మోహన్, అమరవీరుల స్థూపం పై సీనియర్ నాయకులు మెరుగు వెంకన్న, ఏలూరి లక్ష్మీనారాయణ స్థూపం పై వల్లాల వెంకన్న జెండా ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం మారుస్తూ కార్మికుల హక్కులను కాలరాస్తుందని వారు కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. ఈకార్యక్రమంలో నిడికొండ చంటి, ఎస్.కే యాకూబ్, బి.మోహన్, ఏ.నాగేశ్వరరావు, ఆర్.మల్లి కాంబ, జుజ్జూరు శీను, పి.రాము, ఏ.వసంత, ఎస్.కే సైదులు, ఎస్కే లతీఫ్, రేణుక పాల్గొన్నారు.

కొత్తపేట సీపీఎం శాఖ ఆధ్వర్యంలో...

మండల పరిధిలోని కొత్తపేట శాఖ (ఎస్సీ కాలనీలో) శాఖ కార్యదర్శి కడారి విజయ జెండా ఆవిష్కరించడం జరిగింది.కొత్తపేటసెంటర్‌లో సిపిఎం మండల కార్యదర్శి వర్గసభ్యులు బల్లెం ఆనందరావు జెండా ఆవిష్కరించడం జరిగింది. గంధంపల్లి సెంటర్ నందు మందా దేవదానం జెండా ఆవిష్కరించారు.

సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో...

మండల కేంద్రంలో 137 వ మేడే కార్యక్రమం సందర్భంగా సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీగా బయలుదేరి అమరుడు తుడుం రామన్న స్థూపంపై బీరెడ్డి సంగయ్య, తెలంగాణ అమరవీరుల స్థూపం పై కుదుమూరి వీరభద్రం, కాచనపల్లి అమరవీరుల స్థూపం పై ఊకే పద్మ, ఐఎఫ్టియు స్తూపంపై ఏపూరి వీరభద్రంలు జెండాలు ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ పార్టీ జిల్లా నాయకురాలు ఊకే పద్మ, పివైఎల్ రాష్ట్ర నాయకులు తుడుం వీరభద్రంలు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఏపూరి వీరభద్రం, కొదుమూరి వీరభద్రం, బీరెడ్డి సంగయ్య, కూనూరు యుగంధర్, ఏనుగుల మురళి, కేసు మునీందర్, శేషు జనక లక్ష్మీ నారాయణ, మహేష్, పొన్నం శ్రీను, చల్ల మల్లయ్య కందగిరి, మారుతి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా ఆధ్వర్యంలో...

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వర్గ వ్యతిరేక విధానాలను కార్మిక చట్టాల సవరణకు వ్యతిరేకంగా కార్మిక వర్గం చికాగో అమరుల స్ఫూర్తితో ఉద్యమించాలని సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా అనుబంధ ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బిల్లా కంటి సూర్యం, సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా జిల్లా నాయకులు జగ్గన్న కార్మిక వర్గానికి పిలుపు నిచ్చారు. మండలంలోని అమరవీరుల స్థూపాలపై జెండాలు ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు నాయకులు పూజలు లచ్చయ్య, ఏరియా నాయకులు ముత్యాల భద్రయ్య, బత్తుల ధనంజయ, వాసంశెట్టి అప్పయ్య, చిన్నం రమేష్, కష్ణ, శ్రీను, రవి పాల్గొన్నారు.

సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో...

మండలంలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ అనుబంధ సంఘం భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్టియుల ఆధ్వర్యంలో మండలంలోని కొత్తపేట, గంధంపల్లి, వెంకట్రాంపురం, బాలాజీపేట గ్రామాలలో 137 వ మేడే ఉత్సవాలను నిర్వహించటం జరిగింది. నందగిరి సత్యం, రామచంద్ర మురళి,దిడ్డి లింగయ్య, కుషిని వెంకన్నలు మేడే అరుణ పతాకాలు ఆవిష్కరించారు. సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి బండారు ఐలయ్య, బయ్యారం సబ్ డివిజనల్ కమిటీ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ మండల కార్యదర్శి తోకల వెంకన్న, రమేష్, వెంకటనర్సు, రాముడు, శంకర్, నిరంజన్, సోమక్క, రాము పాల్గొన్నారు.

పని గంటల తగ్గింపుకై పోరాడుదాం : కొత్తపల్లి రవి



నవతెలంగాణ-తొర్రూరు

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని భారత కార్మిక సంఘాల సమైక్య మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. సోమవారం తొర్రూరులో 138వ మే డే సందర్భంగా మున్సిపల్ కార్మికులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం జండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ బహుళ జాతి కంపెనీలకు లబ్ధి చేకూర్చటానికే కార్మిక చట్టాలను సవరించి పని గంటల పెంపు అని అన్నారు. పనిగంటలు తగ్గించాలని, మెరుగైన వేతనాలు అందించాలని,భద్రతతో కూడిన ఉపాధి కల్పించాలని, దేశవ్యాప్తంగా కార్మిక వర్గం పెద్ద ఎత్తున పోరాడుతుందన్నారు. పెరిగిన ధరల భారంతో చాలీచాలని జీతాలు పొందుతున్న కార్మిక వర్గం అర్ధాకలితో జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీక రిస్తూ భారత రాజ్యాంగం ఇచ్చిన కనీస హక్కులను కాలరా స్తున్న బిజెపి ప్రభుత్వంపై కార్మిక వర్గం తిరగబడాలన్నారు. మతం పేరుతో, దేశభక్తి పేరుతో ప్రజల మధ్య చీలిక తెచ్చి ఐక్యతను విచ్ఛిన్నం చేస్తూ పోరాడే శక్తులకు నిర్వీర్యపరుస్తున్నారని ఆరోపించారు.రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం మోడీకి వ్యతిరేకమంటూనే మోడీ తీసుకొస్తున్న కార్మిక వ్యతిరేక విధా నాలను రాష్ట్రంలో ఎలాంటి మార్పులు లేకుండా అమలు చేయటం కార్మిక ద్రోహమే అన్నారు. కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని టిఆర్ఎస్ ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలపై సమరశీలంగా ఐక్య పోరాటాలు తీవ్రతరం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. మున్సిపల్ ఆఫీసు వద్ద యూనియన్ అధ్యక్షుడు ప్రసాద్, రామకృష్ణ టాకీస్ అడ్డ వద్ద రిక్షా కార్మిక నాయకులు వెంకన్న, గెస్ట్ హౌస్ వద్ద కొత్తపల్లి రవి జండాలను ఆవిష్కరిచి భారీ ర్యాలీ నిర్వహించారు.

చికాగో అమరవీరుల స్ఫూర్తితో పోరాడుదాం



నవతెలంగాణ-కొత్తగూడ

4 లేబర్ కోడ్స్ రద్దుకై చికాగో అమరవీరుల స్ఫూర్తితో పోరాడుదామని ఏఐకేఎంఎస్ జిల్లా సహాయ కార్యదర్శి గుజ్జు దేవేందర్, ఐఎఫ్‌టియు ఏరియా కార్యదర్శి పసునూరి రాజమల్లులు అన్నారు. మేడే ఉత్సవాలలో భాగంగా ఐఎఫ్‌టియు మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల సెంటర్‌లలో మే డే జెండా ఆవిష్కరణ చేశారు. కొత్తగూడ ప్రధాన రహదారి గుండా ప్రదర్శన నిర్వహించారు. ఎఫ్‌సిఐ గోదాంలో హమాలీ యూనియన్ అధ్యక్షులు కొనకటి మల్లారెడ్డి,ఆటో యూనియన్ గద్దెపై ఇఫ్టు ఏరియా కార్యదర్శి రాజమల్లు, టు వీలర్ మెకానిక్ అసోసియేషన్ తరుపున నామోజు క్రిష్ణ, గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం తరుపున జిల్లా కార్యదర్శి గుగ్గిల్ల వెంకన్నలు కార్మిక జెండా ఆవిష్కరించారు. అనంతరం న్యూడెమోక్రసీ కార్యాలయంలో తాటికాయల వెంకీ అధ్యక్షతన జరిగిన సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన ఏఐకెఎంఎస్ జిల్లా సహాయకార్యదర్శి గుజ్జు దేవేందర్ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి సర్కార్ సామ్రాజ్యవాదం బహుళ జాతి కంపెనీలకు దాసోహం అంటూ అనేక సంవత్సరములుగా కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 రకాల కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా మార్చివేసి చట్టం తీసుకువచ్చిందని దీని మూలంగా ఎంతో మంది కార్మికులు అమరత్వం పొంది సాధించుకున్న కార్మిక వర్గ హక్కులను కాలరాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కార్మిక కర్షక ఐక్యతతో ముందుకు సాగుతూ మే డేను మరింత ఉత్సాహపూరితంగా ఘనంగా జరుపుకొని, కార్మిక వర్గ ఐక్యతను చాటి చెప్పాలని కార్మిక వర్గానికి పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బూర్క వెంకటయ్య, యుగేందర్, సాంబరాజు, జీవన్ బుచ్చిరాములు, సురేందర్, పూర్ణచందర్, గట్టి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల హక్కులను కాలరాస్తున్న మోడీ ప్రభుత్వం

నవతెలంగాణ-లింగాలగణపురం

కార్మికుల హక్కులను కాలరాస్తున్న మోడీ ప్రభుత్వం రోజుల దగ్గర పడ్డాయని ప్రతి కార్మికునికి అండగా ఎర్రజెండా నీడేనని సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు గండి అంజయ్య అన్నారు. సోమవారం మేడే దినోత్సవం పురస్కరించుకొన అన్ని గ్రామాలలో ఎర్ర జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకులు కేమిడి మల్లయ్య, పెయింటింగ్ సంఘం అధ్యక్షుడు గండి పరశురాములు, తాపీ మేస్త్రి సంఘం అధ్యక్షుడు కొలుపుల అంజయ్య, అనీల్, ఉపేందర్, యాకన్న, అజయ్, అరవిందు, గండి అంజయ్య, జోగు సోమ నరసయ్య, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరిస్తా : మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-తొర్రూరు

ఏఐటీయూసీ నిర్వహించిన మేడే కార్యక్రమంలో పాల్గొని సంఘీభావం తెలియజేసి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తానని, వారి సమస్యల పరిష్కారానికి నిబద్ధతతో చేస్తా అని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. సోమవారం మే డే సందర్భంగా సీపీఐ ఆధ్వర్యంలో మేడే ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అమాలి కార్మికులు, ఏఐటీయూసీ కార్మికులకు రెండు భవనాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కార్మిక సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని, తెలంగాణ రాష్ట్రం కెసిఆర్ నాయకత్వంలో దేశానికే ఆదర్శంగా నిలిచిందని అన్నారు. ఇలాంటి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మనందరం కాపాడుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జునుగు సురేందర్ రెడ్డి, జెడ్పిటిసిసభ్యులు శ్రీనివాస్ రైతు సేవా సమితి మండల అధ్యక్షుడు అనుమాండ్ల దేవేందర్ రెడ్డి, లింగాల వెంకట్ నారాయణ గౌడ్, సిపిఐ మండల కార్యదర్శి గట్టు శ్రీమన్నారాయణ, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు ఓమా బిక్షపతి, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్, ఏఐటీయూసీ మండల నాయకులు మంగళంపల్లి మల్లయ్య, వీరన్న, బికేయంయు నాయకులు గణపురం లక్ష్మణ్, మండల సహాయ కార్యదర్శి బందు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.





ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

వైస్ ఎంపీపీ, సర్పంచ్ చల్లా ఉమాసుధీర్ రెడ్డి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని వైస్ ఎంపిపి, సర్పంచ్ చల్లా ఉమాసుధీర్ రెడ్డి దంపతులు ఆకాంక్షించారు. సోమవారం మండలంలోని తాటికొండ గ్రామంలో శ్రీ కనక దుర్గ అమ్మవారి నూతన ఆలయవిగ్రహయంత్ర శిఖర ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా లలితా సహస్ర పారాయణం, గణపతి పూజ, పుణ్యాహవాచనం, రక్షాబంధనం, మత స్సంగ్రహణం, దీక్షా స్వీకరణ ఆరేగింపులో స్థానిక వైస్ ఎంపిపి, సర్పంచ్ చల్లా ఉమా సుధీర్ రెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాములు, ఆలయ ధర్మకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పాండురంగనాథుని బ్రహ్మోత్సవాలు



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

మండలంలోని పామునూరు గ్రామంలో శ్రీ పాండురంగనాథ రుక్మిణి సత్యభామ కళ్యాణ సమతా మహోత్సవము ఘనంగా సోమవారం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఆలయం ప్రాంగణమంతా భక్తులతో కిటికీటలాడింది. ఈ బ్రహ్మోత్సవాలలో అంకురార్పన, ధ్వజరోహణం, దేవతాహ్వానం, భేరీ పూజ, శ్రీవారి మూలమంత్ర హవనం, సూర్యప్రభ వాహన సేవ, మూడున శేషవాహన తిరువిధి సేవ, హనుమద్వాహన సేవ, మంటపోత్సవం, మోహిని అలంకరణ, గరుడ వాహన సేవ, శ్రీవారి కల్యాణంతో పాటుగా శ్రీవారి తిరువీధి సేవ, రథాంగ హోమం, గజవాహన సేవ, రథోత్సవం నిర్వహించారు. స్థానిక సర్పంచ్ కోతి రేణుకా రాములు, ఎంపిటిసి ఇనుగాల రజిత రాజిరెడ్డి, అలాగే భక్తులు భక్తిశ్రద్ధలతో పాండురంగనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి బుచ్చయ్య, బత్తిని రవి, పురోహితులు ఆరుట్ల శేష చార్యులు, గ్రామ శాఖ అధ్యక్షుడు కలకోల నరేందర్ గ్రామస్తులు బత్తిని ఎల్లయ్య, కుమార్ పాల్గొన్నారు.

మండల కేంద్రంలో చోరీ



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండల కేంద్రంలో ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఓ ఇంట్లో చోరీ పాల్పడినట్లు ఎస్ఐ ప్రవీణ్ తెలిపారు. వివరాల ప్రకారంరాత్రి సమయంలో మండల కేంద్రంలోని కళ్లెం గ్రామానికి వెళ్లే దారిలో ఉన్న బోయిని రాములు తన కూతురు దగ్గరికి ఇంటికి తాళం వేసి భువనగిరికి వెళ్లగా, తాళం పగలగొట్టి గుర్తు తెలియని వ్యక్తులు, తులం బంగారం 60 గ్రాముల వెండి ఇరవై వేల రూపాయల నగదు దొంగలించినారు. వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు పోలీసులు తెలిపారు. క్లూస్ టీం బృందం వివరాలు సేకరించారు.

దడువాయిలకు ఏకరూప దుస్తువులు పంపిణీ

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌లో విదులు నిర్వహిస్తున్న ధడవాయిలకు (34మంది) ఏకరూప యూనిఫాం దుస్తులు పంపిణీ చేసిన కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ నీలం సుహాసిని దుర్గేష్,కేసముద్రం మండల పరిషత్ ఛైర్మన్ ఓలం చంద్రమోహన్, కేసముద్రం జడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ దామర కొండ ప్రవీణ్ కుమార్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నజీర్ అహ్మద్, ఆత్మ చైర్మన్ నెహ్రూ రెడ్డి, మార్కెట్ కమిటి డైరెక్టర్‌లు జాటోత్ హరీష్ నాయక్, కూన భద్రాద్రి, మార్కెట్ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి అమర లింగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
హనుమకొండ, వరంగల్
5
మంగళవారం 2 మే 2023







వైభవంగా బ్రహ్మోత్సవాలు



నవతెలంగాణ-ఆత్మకూర్

ఆత్మకూరు మండల కేంద్రంలోని శ్రీ వేణు గోపా లస్వామి ఆలయంలో శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత వేణు గోపాలస్వామి బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. వేదపండితులు నరసింహాచార్యులు, పు రోహితులు మాధవామూర్తులు సోమవారం స్వామివారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. వేద మంత్రాలతో అధ్యయనోత్సవం నిర్వహించారు. మంగళవారం బ్రహ్మోత్సవం దేవి పూజ వుంటుం దని అర్చకులు ఆరుట్ల మాధవ మూర్తి అన్నారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామిని దర్శించుకున్నారు.

లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు హాజరైన ఎమ్మెల్యే



నవతెలంగాణ-ఐనవోలు

మండలం కక్కిరాలపల్లి శ్రీ లక్ష్మి నరసింహస్వామి పంచమ వార్షిక బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యే అరూరి రమేష్ హాజరై ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ చైర్మన్‌గా పబ్బతి సత్యనారాయణతోపాటు నలుగురు సభ్యులతో కూడిన కమిటీని ఎమ్మెల్యే ప్రకటించారు. అనంతరం ఉత్సవకమిటీ సభ్యులకు ఎమ్మెల్యే అరూరి రమేష్‌కి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

దివ్యాంగులు సదరం స్లాట్‌బుక్ చేసుకోవాలి

నవతెలంగాణ-శాయంపేట

మండల పరిధిలోని దివ్యాంగులు సదరం క్యాంపు కోసం ఈ నెల నాలుగు నుండి స్లాట్ బుక్ చేసుకోవాలని ఎంపీడీవో ఆమంచ కష్ణమూర్తి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సదరం క్యాంపు కోసం ఎంజీఎం అధికారులు షెడ్యూలు విడుదల చేశారని తెలిపారు. ఆర్థోపెడిక్, అంధత్వ, మానసిక, వినికిడిలోపం కలిగిన దివ్యాంగులు ఈ నెల 4న ఉదయం 11:30 నిమిషాల నుండి స్లాట్ బుక్ చేసుకోవాలని ఎంపీడీవో తెలిపారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-ధర్మసాగర్

జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ధర్మసాగర్ 2002 2003లో పదవ తరగతి, చదువుకున్న పూర్వ విద్యార్థుల బాలికల బ్యాచ్ 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంని సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులు కొట్టే అర్పిత 2002 లో చదువుకున్న వారి తోటి విద్యార్థులు ఆ రోజుల్లో వారికి ఉపాధ్యాయులుగా చదువు చెప్పిన టీచర్ల సమక్షంలో ఈ ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్క స్నేహితురాళ్లు వారి చిన్ననాటి జ్ఞాపకాలన్నీ నెమరు వేసుకొని ఎంతో సంతోషంగా టీచర్లు మధ్య గడిపారు. అనంతరం విద్యార్థులు అందరూ కలిసి వారి టీచర్లను సన్మానించినారు. కార్పొరేటర్ ఇమ్మడి లోహిత రాజు మాట్లాడుతూ నేను ఈరోజు ఈ స్థాయిలో ఉన్నానంటే నాకు చదువు చెప్పిన ఉపాధ్యాయులులేనని, నాతో చదువుకున్న ప్రతి ఒక్క స్నేహితులు వారితో ఈరోజు గడిపినందుకు ఎంతో సంతోషంగా ఉందని వ్యక్తపరిచినారు. కార్యక్రమంలో కొట్టే అర్పిత, కార్తిక, శ్రీసుధా, తిరుమల తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని చింత నెక్కొండ గ్రామానికి చెందిన తాళ్ళ కుమార్ గత కొన్ని సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతిచెందాడు. మేడే సందర్భంగా కామ్రేడ్ గటిక నర్సయ్య జ్ఞాపకార్థంగా సోమవారం హితకారిణి సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గటిక మల్లయ్య మతుని కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పర్వతం ఎల్లాస్వామి, దబ్బేట నరసింహులు, బత్తుల ఐలయ్య,ఎం డి. బాషా,గటిక స్వామి,జీడీ వలరాజు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమమే దేశ సంక్షేమం

వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్

నవతెలంగాణ-హసన్‌పర్తి



కార్మికుల సంక్షేమమే భారత దేశ సంక్షేమమని మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ అన్నారు. కార్మిక దినోత్సవం మేడేను పురస్క రించుకొని మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ తన జన్మదిన వేడుకలను 66వ డివిజన్ కేంద్రం హసన్‌పర్తిలో సోమవారం ఆటో డ్రైవర్ల సమక్షంలో జరుపుకున్నారు. ఈ సందర్భంగా తన పుట్టిన రోజును స్థానిక కార్పోరేటర్ గురుమూర్తి శివకుమార్, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ చేతు ల మీదుగా ఆటో కార్మికులకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొండే టి శ్రీధర్ మాట్లాడుతూ ఒక కార్మికుడిగా ఉన్న నన్ను నియోజకవర్గ ప్రజలు ఎమ్మె ల్యేగా గెలిపించారని గుర్తు చేసుకున్నారు. రాబోయేరోజుల్లో నియోజకవర్గ ప్రజలు అధికారంతో విర్రవీగుతున్న ఎమ్మెల్యేకు కర్రుకాల్చివాత పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ప్రజల కోసం వారి సంక్షేమం కోసంపాటుపడే పాలకులను ప్రజలు గుండెల్లో పెట్టుకొని చూసుకుంటున్నారన్నారు.

ఈ కార్యక్రమంలో ఆటోయూనియన్ అధ్యక్షులు ఆరెపెల్లి స్వామి, ప్రధాన కార్యదర్శి తాళ్లమధు, కన్వీనర్ తాళ్లపెల్లి కుమారస్వామి, భాజపా సీనియర్ నాయకులు మారపెల్లి రాంచంద్రా రెడ్డి, తాళ్ల రమేష్, డివిజన్ అధ్యక్షులు మేకల హరి శంకర్, బండారి శేఖర్, మట్టేడ సుమన్, గంట సత్యం, దాసరి రాజు, దాట్ల సునిల్, ఇమ్మడి కరుణాకర్, వెలుగటి తిరుపతి రెడ్డి, దాది మదుసుదన్, ఉప్పుల సురేందర్, పర్ష సతీష్, శ్రీరామోజు వేనుచారి, కడిపికొండ పట్టాభి రెడ్డి, సుదర్శన్ రెడ్డి, దూలం సురేష్, ఆటోయూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలలో అఖండ హరినామ సంకీర్తన

నవతెలంగాణ-శాయంపేట

గట్లకానిపర్తికి చెందిన శివాలయ మహిళా భజనమండలి సభ్యులు తిరుమల తిరుపతి దేవస్థానంలో సోమవారం ఉదయం, సాయంత్రం వేళల్లో అఖండ హరి నామసంకీర్తన చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గూడ విజయ, సుమతి, రమ, రాధిక, హైమ, శ్రీలత, శిరీష, సునీత, స్వప్న, ఉమ, రమాదేవి పాల్గొన్నారు.


ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-ఆత్మకూర్

మండలంలోని నీరుకుల్ల గ్రామ ఉన్నత పాఠశాలలో 1988-89 సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని స్థానిక చెన్న కేశవ స్వామి ఆలయ ఆవరణంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాటి హెచ్‌ఎం కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మీ కలయిక అపూర్వం.. అద్వితీయమన్నారు. 34 ఏళ్ల తర్వాత అప్పుడు పదో తరగతి చదివిన 94మంది విద్యార్థులుకలవడం అభినందనీయమన్నారు. చదువుకున్న పాఠశాలను, కన్న తల్లిదండ్రులను మరవకూడదని, ఇది పాటించినవారు ఉన్నత స్థాయికి చేరుకుంటారని సూచించారు.అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి, సదానందం, సతీష్, కరుణాకర్‌రావు సార్లను ఘనంగా సన్మానించి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కన్వీనర్ మంగ రాజన్న, కో-కన్వీర్లు జాల్లారపు రామస్వామి, డాక్టర్ పావుశెట్టి శ్రీధర్, పొతరాజు రాజు, పెరుమాండ్ల వెంకట్, పసుల వెంకటస్వామి, పావుశెట్టి సంతోష్, రామూర్తి, రాజేశ్వర రావు, రమేష్, ఎన్నపురెడ్డి రమేష్, గంట రాజు, లక్ష్మారెడ్డి, రాజశేఖర్, కోటి లింగం, దామోదర్‌రెడ్డి, కిషన్‌రెడ్డి, శ్యామ్‌సుందర్, దేవేందర్‌గౌడ్, కొల రాజేందర్, హరిశంకర్, మంజుల, శ్రీదేవి, అస్మత్ బేగం, రమ, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి

నవతెలంగాణ-నడికూడ



మండలంలోని పలు గ్రామాల్లో అకాల వర్షాలతో నష్టపోయిన పంట పొలాలను సీపీఎం నాయకులు పర్యటించి పరిశీలించారు. గతవారం రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వమే అన్నివి ధాలా ఆదుకోవాలని సీపీఎం పార్టీ పరకాల పట్టణఇన్చార్జి బొచ్చు కళ్యాణ్ అన్నా రు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వడ్ల కొనుగోలు వెంటనే ప్రారంభించాలన్నారు. తేమశాతంతో పని లేకుండా ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలన్నారు. అలాగే మొక్కజొన్న రైతులకు వెంటనే నష్ట పరిహారం అందించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అకాల వర్షం కారణంగా పంటనష్ట పోయినవారికి వెంటనే ప్రజా ప్రతినిధులు స్పందించి రైతులకు న్యాయంచేయాలని సిపిఎం పార్టీ తరఫున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బొచ్చు అఖిల్, సాయి, సిద్ధు, నితిన్, నాయకులు పాల్గొన్నారు.

మార్కెట్ ను సందర్శించిన పోలీస్ అధికారులు

నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ (ఏనుమాముల) వ్యవసాయ మార్కెట్ ను సోమవారం ఈస్ట్ జోన్ డిసిపి కరుణాకర్, క్రైమ్ డిసిపి మురళీధర్ లు సందర్శించారు. అనంతరం మార్కెట్ కార్యాలయ సమావేశ మందిరంలో హమాలీ, ఇతర కార్మికులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా యార్డులలో దొంగతనాలు ఇతర ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు యార్డులలో ఉన్న సీసీ కెమెరాలు వాటి పనితీరు గురించి మార్కెట్ చైర్ పర్సన్ దిడ్డి భాగ్యలక్ష్మి, ఉన్నత శ్రేణి కార్యదర్శి బీవీ.రాహుల్ లను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఉన్న సీసీ కెమెరాలకు అదనంగా వివిధ యార్డులలో ఉన్న ప్రతిషెడ్డుకు నాలుగు దిక్కుల సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లయితే యార్డులలో బస్తాల మిస్సింగ్, ఎలాంటి దొంగతనాలు జరగకుండా అరికట్టవచ్చునని తద్వారా రైతుల సరుకులకు రక్షణ ఉంటుందని, ఆ దిశగా వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాలేరు కరంచంద్, కమిటీ సభ్యుడు గోలి రాజయ్య, మామునూర్ ఏసిపి కపాకర్, క్రైమ్ ఏసిపి డేవిడ్ రాజ్, ఏనుమాముల సిఐ మహేందర్, ఎస్సై శ్రీకాంత్, మార్కెట్ అధికారులు తోట చందర్ రావు, రాజ్ కుమార్, జన్ను భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

భద్రతలేని రహదారి - బాధ్యతలేని అధికారులు



నవతెలంగాణ-చెన్నారావుపేట

ఎడతెరిపి లేకుండా విపరీతంగా కురుస్తున్న ఆకాల వర్షాలతో ప్రధాన రహదారిపై మొరానికి బదులు చెరువులోని మట్టి రహదారిపై ప్రయాణికులకు , వాహనాలకు భద్రత, అధికారులకు బాధ్యత కరువైందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఎవ్వరు ఏం చేసినా, ఎలా చేసినా చెల్లుతుందని అధికారులు పట్టించుకోరని ధీమతో ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారు. నూతన రహదారి పనులను కాంట్రాక్టర్ చేతివాటం ప్రయాణికులు వాహనదారుల పాలిట శాపంగా మారింది, ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి రహదారి పనుల్లో మొరానికి బదులు చెరువు మట్టి పోస్తూ మమ అనిపిస్తున్నారు. మండల పరిధిలోని రోడ్డు వెడల్పు నిర్మాణం పనుల్లో అధికారుల నిర్లక్ష్యంతో కొత్త బిల్డింగులు కూలగొట్టడంలో ఎక్కడ ఎన్ని ఫీట్లు పెట్టవలసి వస్తుందో స్థానికులకు, చిరు వ్యాపారులకు అర్థం కాక అయోమయంలో పడుతూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు వెడల్పు పనుల్లో మొరానికి బదులు రాళ్లకుంట చెరువు మట్టి పోస్తున్నారు. ఇందుకు రెండు జెసిబిలను వాడుతున్నారు. ఈ మట్టి తరలింపుకు ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణ లేనే లేదు. నిర్మాణానికి చెరువు మట్టిని ఉపయోగించడం వల్ల భారీ వాహనాలు రవాణాతో రోడ్డు కొద్ది రోజులకే దెబ్బతినే పరిస్థితి ఉందని పలు గ్రామాల ప్రజలు వాపోతున్నారు. కోట్ల రూపాయలతో నిర్మాణం జరుగుతున్న రోడ్డు పనులు ఇంత నాసిరకంగా జరుగుతున్న ఎవరు పట్టించుకోకపోవడంలో ఉన్న అంతర్యం ఏమిటని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.

వ్యక్తిత్వ లక్షణాలను పెంపొందించుకోవాలి : సీడబ్ల్యూసీ

నవతెలంగాణ-కమలాపూర్



పిల్లలకు చిన్ననాటి నుండే వ్యక్తిత్వ లక్షణాలను పెంపొందించేలా ప్రతి తల్లి దండ్రులు కషి చేయాలని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు కజాంపురం దామోదర్ అన్నారు. సోమవారం కమలాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో పల్లవి అధ్యక్షతన మండల బాలల పరిరక్షణ కమిటీని(ఎంసిపిసి) ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల పెంపకం విషయంలో ప్రతి తల్లిదండ్రులు సరైన వాతావరణంలో పెంచాలని, ఆర్థిక సామాజిక మానసిక సమస్యలు అధిగమించి పిల్లలు అన్ని విషయాల పట్ల జాగ్రత్త వహించాలని అన్నారు. తల్లిదండ్రుల తర్వాత విద్యావ్యవస్థ ప్రధానమని పిల్లలకు విద్యా వనరులు అందించాలని, విద్యా హక్కు చట్టం నియమ నిబంధనలకు అనుగుణంగా స్నేహ పూర్వక వాతావరణంలో పిల్లల మానసిక వికాసానికి కృషి చేయాలని అన్నారు. ఎంపిపి తడక రాణి మాట్లాడుతూ బాలల పరిరక్షణ కమిటీలు ఎంత చురుగ్గా ఉంటే ఆయా గ్రామాల్లో బాలలజీవితం అంత మెరుగ్గా ఉంటుందని, గ్రామ, డివిజన్,మండల స్థాయిలలో కమిటీలు ఏర్పాటు చేసి వాటిని బలోపేతం చేయాలని, బాలల రక్షణ సంరక్షణలో సమస్యాత్మక గ్రామాలపై దృష్టి సారించాలని అన్నారు, సేఫ్‌టచ్ అన్‌సేఫ్‌టచ్ గురించి తమ పిల్లలకు అవగాహన కల్పించాలని, వాటి పట్ల జాగ్రత్త వహించాలని తల్లీ తండ్రులకు సూచించారు.

ఎంపిడివో పల్లవి మాట్లాడుతూ మండల కమిటీ ఆధ్వర్యంలో బాలల సమస్యలు గుర్తించి సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక బాలల సభ మండల స్థాయిలో నిర్వహిస్తామని అన్నారు.

పంచాయితీ కార్యదర్శులకు బాల్య వివాహాల బాల్య వివాహ నిరోధక చట్టం, తప్పని సరి వివాహ నమోదు చట్టం గురించి అవగాహన సదస్సు నిర్వహిస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలోబాలరక్షా భవన్ కో-ఆర్డినేటర్ కే.శిరీష, ఐసిడిఎస్ సూపర్వైజర్ శిరీష, బాలల పరిరక్షణ అధికారి ఎస్.ప్రవీణ్ కుమార్, ఐసిపిఎస్ సోషల్ వర్కర్ జీ.సునీత, చైల్డ్ లైన్ టీమ్ మెం బర్ బి.రవి కృష్ణ, బి.జ్ఞానేశ్వరీ, అంగన్వాడి టీచర్లు ఎం.పద్మకుమారి, పూర్ణిమ,శ్రీలత, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

దరిచేరే దాకా సమ్మె వీడేదెలే...

నవతెలంగాణ-ఖానాపురం



నాలుగవ రోజు సమ్మెలో జేపీఎస్‌లు

అసెంబ్లీ సాక్షిగా సీఎం కేసీఆర్ఇచ్చిన హామీని నిలబెట్టుకొని జూనియర్ పం చాయతీ కార్యదర్శుల ఉద్యోగాన్ని క్రమబద్ధీకరించేంతవరకు సమ్మె వీడేదే లేదని జిల్లాఅధ్యక్షుడు కృష్ణంరాజు అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో చేపడుతున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నిరవధిక సమ్మె సోమవారం నాటికి నాలుగోరోజుకు చేరగా జిల్లా అధ్యక్షుడు సమ్మెలో పాల్గొని మాట్లాడారు. దేశంలోనే రాష్ట్రానికి గొప్పగా పేరు తెచ్చిన పల్లె ప్రగతి పథకాన్ని అమలు చేసే విషయంలో పంచాయతీ కార్యదర్శుల పాత్రకీలకమైందని అన్నారు. గ్రామపంచాయతీల అభివద్ధిలో కీలక పాత్ర పోషించిన పంచాయతీ కార్యదర్శిలను ప్రభుత్వం మరచిపోవడం బాధాకరమైన విషయం అని అన్నారు. గ్రామాలలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు అనేక ఒడిదొడుకులు ఎదుర్కొని చేసిన పనులను చూసి కూడా పట్టించుకోలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉందని అందుకుగాను సోమవారం సమ్మెలో భాగంగా కార్యదర్శులు కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన తెలుపుతున్నారన్నారు. ప్రభుత్వం ఉద్యోగ భద్రతను ప్రకటించేదాకా సమ్మెను కొనసాగిస్తామని వారు ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సమ్మెను ప్రభుత్వం పరిగణలోకి తీసుకొని, పలు డిమాండ్లతో కూడిన వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల విధులను వేరే వారికి అప్పగించడం చాలా బాధాకరమైన విషయం అని తెలిపారు. నిరవధిక సమ్మెలో అంబటి వరుణ్ కుమార్, భూక్య సుధాకర్ ,కాసుల రాంబాబు ,హుస్సేన్, యుగంధర్, బైరు సోనీ, బత్తినిఉష ,చిట్టె హైమ,దివ్య ఆబేధబేగం తోపాటు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం

నవతెలంగాణ-పరకాల



ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే ను పురస్కరించుకొని పట్టణంలోని 1వ వార్డు పరిధిలో పారిశుద్ధ్య సేవలు అందిస్తున్న కార్మికులను సోమవారం ఒకటవ వార్డు కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల శ్రమను గుర్తిద్దాం . శ్రమను గౌరవిద్దాం, స్వచ్ఛతే మాకు మతం, శుభ్రత మా కులం అంటూ ప్రాణాలను తెగించి ఉత్తమ సేవ అందిస్తున్న పారిశుద్ధ్య సేవలు ఎంతో ఆదర్శమని అన్నారు. ఈసందర్భంగా ఒకటవ వార్డు పరిధిలో పారిశుద్ధ్య సేవలు అందిస్తున్న కార్మికులను టిఆర్ఎస్ పట్టణ సమన్వయ నాయకులు పావుశెట్టి వెంకటేశ్వర్లు, కందుకూరి విద్యాసాగర్ ,ఘనంగా శాలువాలతో సత్కరించారు .ఈ కార్యక్రమంలో స్థానిక టిఆర్ఎస్ నాయకులు, పారిశుద్ధ కార్మికులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

దంచి కొట్టినవాన-తడిసి ముద్దయిన ధాన్యం

నేలవాలిన మొక్కజొన్న - ఆందోళనలో అన్నదాతలు

నవతెలంగాణ-శాయంపేట





మండల పరిధిలోని గ్రామాల్లో ఆదివారం రాత్రి ఎడతెరిపి లేకుండా వర్షం దంచి కొట్టింది. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు తోడు, ఆదివారం కురిసిన భారీవర్షానికి మక్కజొన్న పంటలు నేల వాలాయి. వరిధాన్యం తడిసి ముద్దయింది. పంట చేతికి అందివస్తున్న తరుణంలో అకాల వర్షాలతో పంట చేన్లు నీటితో నిండిపోయి వరి పంటలు మురిగిపోతున్నాయి. మరికొన్నిచోట్ల కోత వేసిన మక్కలు నీటిలో తడిచి నల్లబడిపోయి ఫంగస్ సోకుతున్నాయి. తడిసిన వరి ధాన్యాన్ని, మక్కలని ప్రైవేట్ వ్యాపారస్తులు ఇదేఅదనుగా భావించి అతి తక్కువ ధరకు కొనుగోలు చేస్తుండడంతో రైతులు నష్టపోవాల్సి వస్తుంది.

నీటితో నిండిన పంటచేలు

మండల పరిధిలోని గ్రామాలలో ఇటీవల కురుస్తున్న అకాలవర్షాలకు కనుచూపుమేరలో పంట చేలు నీటితో నిండిపోయి దర్శనమిస్తున్నాయి. వర్షాలకు గొలుసులు రాలిపోయి వరి క్షేత్రాలు ఎక్కడ చూసినా నేలవాలి కనిపిస్తున్నాయి. ఆరుగాలం శ్రమించి అప్పులు తెచ్చి పంటలు పండించగా మరో వారం రోజుల్లో పంట కోతకు వస్తుందనుకున్న తరుణంలో అకాల వర్షాలు కురిసి పంటలు పూర్తిగా ధ్వంసం అయ్యాయని రైతులు చల్ల రాజ్ కుమార్, వైద్యుల వెంకటరాజిరెడ్డి, పోరెడ్డి రాజిరెడ్డి, తలబోయిన సుమన్ లు తెలిపారు. తొమ్మిది ఎకరాలలో వరి పంట సాగు చేయగా ఎకరాకు రూ.60 వేల ఖర్చు వచ్చిందని, గొలుసులు వేసి మరో వారంరోజుల్లో పంట కోతకు సిద్ధమయ్యా మని, ఇటీవల కురిసిన వర్షాలతో చేన్లలో నీటితో నిండిపోయి పంటనష్టం వాటిల్లిందని, ప్రభుత్వం ఆదుకోవాలని రైతు రాజకుమార్ తెలిపారు. పెద్దకోడపాక గ్రామంలో మక్కలు కోసి చేనులలో ఆరబెట్టామని, వర్షాలకు తడిసి గింజలకు ఫంగస్ సోకిందని రైతు సవాసి రమేష్ తెలిపారు.

ప్రభుత్వం కొనుగోలు చేసి ఆదుకోవాలి

అకాల వర్షాలతో తడిసి ముద్దయిన మక్కలు, వరి ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు కేంద్రాల ద్వారా, మార్కెఫెడ్ ద్వారా కొనుగోలు చేసి, మద్దతు ధర చెల్లించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. ప్రైవేటు వ్యాపారులు తడిసిన ధాన్యానికి, మక్కలకు అతి తక్కువ ధర చెల్లిస్తూ రైతును దోచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వ్యవసాయ అధికారులతో సమగ్ర సర్వే చేసి పంట నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించి, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

కాంట్రాక్ట్ ఉద్యోగుల కుటుంబాల్లో వెలుగులు నింపిన కేసీఆర్

టీఎన్‌జీవో అధ్యక్షుడు ఆకుల రాజేందర్

నవతెలంగాణ-సుబేదారి



నూతన సచివాలయం ప్రారంభం రోజున కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధికరణ ఫైలుపై సంతకం చేసి కాంట్రాక్ట్ ఉద్యోగుల కుటుంబాల్లో కేసీఆర్ వెలుగు నింపారని ఎన్‌జీవో అధ్యక్షుడు ఆకుల రాజేందర్ అన్నారు.సోమవారం టీఎన్ జీవోస్ భవన్‌లో హనుమకొండ జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ అధ్యక్షుడు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో జిల్లా టిఎన్జీవో బాధ్యులు, ఉద్యోగులు, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తూ కలెక్టరేట్‌లోని టీఎన్జీవోస్ భవన్ ఆవరణలో స్వీట్లు పంపిణీ చేసుకుంటూ ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ మాట్లాడుతూ జీవో 38ద్వారా రెండు దశాబ్దాల నుండి ఎదురుచూస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల కల నిజం చేస్తూ సీఎం ఇచ్చిన మాట ప్రకారం నలభై విభాగాల్లో 5,544మంది కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేస్తూ కాంట్రాక్టు ఉద్యోగుల కుటుంబాల్లో వెలుగులు నింపారని పేర్కొంటూ యావత్ ఉద్యోగుల పక్షాన, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల కుటుంబాల పక్షాన ముఖ్యమంత్రి కు కతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ కొరకు సహకారం అందించిన మంత్రి హరీశ్‌రావుకు టీఎన్జీవోస్ యూనియన్ పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుం టున్నాం అని అన్నారు. కాంట్రాక్ట్ హెల్త్ అసిస్టెంట్ల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వెంకటస్వామి మాట్లాడుతూ కాంట్రాక్టు ఉద్యోగులను కాంట్రాక్ట్‌లోకం నుండి విముక్తి చేస్తూ రెగ్యులర్ ఉద్యోగులుగా చేసిన ముఖ్యమంత్రికి, మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు కి ఎల్లవేళలా రుణపడి ఉంటామని పేర్కొంటూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీఎన్జీవో నాయకులు లక్ష్మీ ప్రసాద్, రాజేష్ ఖన్నా ,జిలకర రమేష్, గౌతమ్ కాంట్రాక్టు హెల్త్ అసిస్టెంట్ల యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వోడ్నాల వెంకటస్వామి, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు డి శ్రీనివాస్ ,కార్యదర్శి సంతోష్ కుమార్ ,బండి కష్ణమూర్తి , నాగయ్య,ఉపేంద్ర చారి, రాజేందర్, శ్యాంసుందర్, రఘుపతి, లింగారెడ్డి ,కష్ణమూర్తి ,ప్రేమ్ కుమార్, సాయికృష్ణలు పాల్గొన్నారు.

కాకతీయ యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలి

నవతెలంగాణ-కేయూ క్యాంపస్



కాకతీయ విశ్వవిద్యాలయంలో సోమవారం జరిగిన కాకతీయ యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం జనరల్ బాడీ సమావేశంలో కాకతీయ యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులు సంఘం అధ్యక్షులు డాక్టర్ శ్రీధర్ కుమార్‌లోథ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 38 ద్వారా 5544 ఒప్పంద ఉద్యోగస్తులు, అధ్యాపకుల్ని రెగ్యులరైజ్ చేశారు యూనివర్సిటీ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులు 1335 మందిని రెగ్యులరైజ్ చేయాలని చెప్పి డిమాండ్ చేశారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2015 వ సంవత్సరంలో యూనివర్సిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ కూడా చేయటం జరిగింది కాబట్టి తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి యూనివర్సిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులు 1335 మందిని రెగ్యులర్ చేయాలని చెప్పి డిమాండ్ చేయటం జరిగింది జనరల్‌బాడీ సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగింది. లేనియెడల కాంట్రాక్ట్ అధ్యాపకులు పోరాటాలకు సిద్ధంగా ఉండాలని చెప్పి ఆయన పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులు సంఘం ప్రధాన కార్యదర్శి ఆర్డీ ప్రసాద్, డాక్టర్ అనిల్ కుమార్,డాక్టర్ మధుకర్‌రావు, డాక్టర్ విజయ్ కుమార్, రమేష్, దయాకర్ , రాజేష్‌రెడ్డి దయాకర్, ఓవైసీ అమరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ యువజన సంఘం కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని దౌలత్‌నగర్‌లో సోమవారం అంబేద్కర్ యువజన సంఘం కులపెద్ద మనుషుల సమక్షంలో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బర్ల రాజశేఖర్, ఉపాధ్యక్షులుగా గాదరి రవివర్మ, ప్రధాన కార్యదర్శిగా ఐలపాక అనిల్, సహాయక కార్యదర్శిగా బర్ల హరీష్, కోశాధికారిగా గాదరి హరీష్, ఉప కోశాధికారిగా ఐలపాక రవీందర్, సలహాదారులుగా గాదరి ఉప్ప స్వామి, ఐలపాక ఉప్పలయ్య, బర్ల గాలయ్య లు ఎన్నికయ్యారు. అలాగే అంబేద్కర్ విగ్రహ కమిటీ కూడా ఏర్పాటు చేశారు. అంబేద్కర్ విగ్రహ కమిటీ అధ్యక్షులుగా బర్ల యాకుబ్, ఉపాధ్యక్షులుగా ఉప్పస్వామి, ప్రధాన కార్యదర్శిగా ఐలపాక ఉప్పలయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

నిరుపేదల ఆరోగ్యానికి అండగా సీఎంఆర్ఎఫ్

నవతెలంగాణ-హసన్‌పర్తి



రాష్ట్రంలోని అన్నివర్గాలకు అండగా నిలుస్తూ నిరుపేదల ఆరోగ్యానికి అండగా నిలుస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరిరమేష్ అన్నారు. హసన్‌పర్తి మండలం మడిపల్లి గ్రామానికి చెందిన చిర్ర జ్యోతిక అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకునేందుకు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయం ఎమ్మెల్యే దష్టికి రావడంతో వెంటనే ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రత్యేకచొరవ తీసుకొని 2లక్షల 50వేల రూపాయల ఎల్ఓసీ మంజూరు చేయించి లబ్దిదారునికి హన్మకొండ ప్రశాంత్‌నగర్‌లోని ఎమ్మెల్యే నివాసంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల రైతు బంధు సమితి కో-ఆర్డినేటర్ అంచూరి విజయ్‌కుమార్, ఎంపిటిసి ఆకుల ఇంద్రయ్య, మండల సోషల్ మీడియా అధ్యక్షుడు తుమ్మల రాజు, ఉప సర్పంచ్ బుర్ర రంజిత్, గ్రామ పార్టీ అధ్యక్షుడు బుర్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

మిల్లర్ల దోపిడీని అరికట్టాలి : కాంగ్రెస్

నవతెలంగాణ-హసన్‌పర్తి



ఆరుగాలం కష్టపడి పంట పండిస్తే అకాల వర్షంతో పంట నష్టపోయి రైతులు ఇబ్బంది పడుతుంటే మరో పక్క మిల్లర్లు రైతులను నిలువుదోపిడీ చేస్తున్నారని వారి ఆగడాలకు అడ్డుకట్ట వేసి రైతులకు న్యాయం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని నాగారం గ్రామంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కాంగ్రెస్ మండల పార్టీ అధ్వర్యంలో సందర్శించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నాగారం ఐకేపీ సెంటర్ లో ధాన్యం కొనుగోలు జరపకపోవడంతో అకాల వర్షాలకు రైతు పండించిన వడ్లు తడిసి మెలకెత్తుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. 15 రోజులక్రితం నుండి రైతులు కొనుగోలు సెంటర్ లలో వడ్లు అమ్మకానికి పెట్టారని కానీ నిర్వాహకులు రైతుల నుంచి గింజ ధాన్యం కొనటం లేదని అధికారులను నిలదీస్తే మిల్లర్లు 1 క్వింటానికి 10 కిలోలు తరుగు కింద తీస్తేనే వడ్లు కొంటామని చెప్తున్నారని సెంటర్ నిర్వాహకులు చెబుతున్నారని రైతులు తలలు పట్టుకుంటున్నారు. వడ్ల కొనుగోలు చేయకపోవడంతో ఇంకా కురిసే వర్షాలకు రైతులు మరింత నష్టపోయే పరిస్థితులు ఉండడంతో రైతులకు న్యాయం జరిగేలా చూడాలని కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. క్వింటాల్ కి 10 కిలోల చొప్పున తరుగు తీస్తే రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఎదురవుతుందని వడ్లు తరుగు లేకుండా కొనాలని కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన వెంట ఐకేపీ సెంటర్ నిర్వాహకులు, రైతులు కొమురారెడ్డి, సాంబయ్య, రాజిరెడ్డి, మల్లయ్య తదితరులున్నారు.

అకాల వర్షంతో రైతుల ఇక్కట్లు

నవతెలంగాణ-వేలేరు



మండలంలో గత వారం రోజులతో పాటు ఆదివారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన అకాల వర్షంతో కళ్లాలు, కొనుగోలు కేంద్రంలో నిల్వఉన్న ధాన్యం తడవడంతో రైతుల ఇక్కట్లు వర్ణనాతీతం. తడిసిన ధాన్యం నేర్పుతూ ఆరబెడుతు రైతులు అవస్థపడుతున్న పరిస్థితి మండల వ్యాప్తంగా ఉంది. మార్చి నెల 18 నుండి 20 వ తేదీలలో ఈదురుగాలుల వర్షం వల్ల దాదాపు మండలంలో 250 కి పైగా ఎకరాలలో వరి, 100 ఎకరాలకు పైగా మొక్కజొన్న చేన్లు, 25ఎకరాలకుపైగా మిర్చితోపాటు , టమాటో తోట లు వేర్లతో పాటు నేలకొరిగి, మామిడి తోటలలో కాయలు నేల రాలడంతో రైతులు నష్టపోతున్నట్లు వాపోయారు. ఇప్పుడేమో కల్లాలకు, కొనుగోలు కేంద్రాలకు చేరిన ధాన్యం అకాల వర్షంతో తడడంతో అట్టి దాన్యాన్ని రైతులు దుక్కాన్ని దిగమింగుకుంటూ ఆరబెడుతూ అవస్థ పడుతున్నారు. రైతులకు పంటనష్టం ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్న పరిస్థితి ఉంది. మండలంలో 8744 ఎకరాలలో వరి , 3276 ఎకరాలలో మక్కజొన్న, 9 ఎకరాలలో మిర్చి సాగుచేసినట్లు సమాచారం.

చందర్‌రావుపై కఠిన చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-దుగ్గొండి

రైతుల సౌకర్యార్థం నిర్మించిన తెలంగాణ రైతు సంఘం భవనంను ఆక్రమించుకుని, ఘర్షణ వాతావరణ సష్టిస్తున్న మోర్తాల చందర్ రావు పై చట్టం పరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకుడు రేమడాల దామోదర్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం మండలంలోని గిర్ని బావి లో రైతు సంఘం మండల సమావేశం లడేమోహన్‌రావు అధ్యక్షతన జరిగింది. ఇట్టి సమావేశానికి హాజరైన దామోదర్ రెడ్డి మాట్లాడుతూ వరంగల్ నగరంలోని అబ్బని కుంట ప్రాంతంలో తెలంగాణ రైతు సంఘం పేరుతో ఉమ్మడిగా భవన నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. ఈ భవనమును, ఖాళీ స్థలమును చందర్ రావు స్వాధీనం చేసుకొని అల్లుడైన పెండ్లి లింగమూర్తి పేరున తప్పుడు పద్ధతిలో రిజిస్ట్రేషన్ చేయించగా, దీనిని రద్దు చేయాలని రిజిస్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేయగా, రిజిస్ట్రేషన్ రద్దు చేయడం జరిగిందన్నారు. ఇతనిపై మీల్స్ కాలనీ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదయింది అన్నారు. చట్ట వ్యతిరేక పద్ధతులు అవలంబిస్తున్న చందర్‌రావుపై చర్యలు తీసుకొని, భవనాన్ని రైతులకు అప్పగించాలని రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు జంగ జనార్ధన్ రెడ్డి, మండల నాయకులునల్ల విజేందర్ గుండెకారి రాజేశ్వరరావు, ఎర్రబంటి నర్సింగరావు, ఇజ్జగిరి రాజన్న, గోపగానిసమ్మయ్య, నల్ల శ్యాంసుందర్‌రెడ్డి, రవీందర్‌లు పాల్గొన్నారు.

ఘనంగా కార్మిక దినోత్సవ వేడుకలు









నవతెలంగాణ-హన్మకొండ

కార్మికుల పర్వదినమైన మేడే సందర్భంగా సోమవారం 31 డివిజన్లోని న్యూ శాయంపేట హంటర్ రోడ్ బస్టాండ్ కూడలిలో షాప్ గుమస్తా కార్మికులు మరియు మున్సిపాలిటీ కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో వేల్పుల సారంగపాణి చేతుల మీదుగా మేడే జెండా ఆవిష్కరణ జరిగినది. అనంతరంసిఐటియూ, హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సారంగపాణి మాట్లాడుతూ మే డే అంతర్జాతీయ కార్మిక వర్గ ఐక్యతకు సంకేతం కార్మిక వర్గ చైతన్యానికి ప్రతిరూపం శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా వేలాది గొంతుకలు ఒక్కటైన కాలానికి నిలువెత్తు సాక్ష్యం ఎనిమిది గంటల పనిదినాలు కార్మికుల కోసం నినాదించిన మహోజ్వల ఘట్టం కార్మికుల రక్త తర్పణతో చరిత్ర లిఖించబడినదే మే డే అని అన్నారు. మోడీ పాలనలో గత 8ఏళ్లుగా స్వదేశీ విదేశీ పారిశ్రామికవేత్తల ఆర్థిక ప్రయోజనాల కోసం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోర్డును తెచ్చారు ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలు పొడిగించేందుకు పని భారం పెంచేందుకు శ్రీకారం చుట్టారు యూనియన్లు పెట్టుకునే హక్కును నిరాకరిస్తున్నారు కనీస వేతనాలు సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వాలన్న చట్టబద్ధ ఆదేశాలను న్యాయస్థానాల తీర్పులను బుట్ట దాఖలు చేస్తున్నారు.

కార్మిక సంక్షేమం సాంఘిక భద్రత ఉపాధి ఉద్యోగ రక్షణ లేకుండా పోతున్నాయని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలని కార్మికుల హక్కులను రక్షించాలని సామాజిక బాధ్యత ప్రభుత్వాలు వహించాలని ప్రభుత్వాలను మేడే సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాజరాజేశ్వరి ఆటో యూనియన్ అధ్యక్షులు వేల్పుల సాంబమూర్తి, టిఆర్ఎస్ మాజీ డివిజన్ అధ్యక్షులు వేల్పుల వేణు, తెలంగాణ మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘాల కార్యదర్శి రాజారపు భాస్కర్, జవాన్ ఇంద్రసేన ,షాపు వర్కర్స్ యూనియన్ పిండి అనిల్, కుమార్ స్వామి, శ్రీనివాస్ మంద సువర్ణ, రూత, మణెమ్మ బి భాగ్య, సంధ్య ఎల్లమ్మ లలిత కనకధారా నిరంజన్ శీను శ్రీహరి కనకధారా నిరంజని సంతోషి ఆదర్శ తదితర కార్మికులు పాల్గొన్నారు.

మట్టెవాడ : మే డే సందర్భంగా సీపీఐఎం రంగసాయిపేట ఏరియా కమిటీ సభ్యులు గానేపాక ఓదేలు అధ్యక్షతన 41 42 43 44 డివిజన్లో మే డే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సీపీఎం పార్టీ రంగసాయిపేట ఏరియా కమిటీ కార్యదర్శి మాలోత్ సాగర్ ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తున్నదని మాయమాటలు గారడీ చేస్తూ నిత్యావసర సరుకు ధరలను పెంచడంతోపాటు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తుందని మండిపడ్డారు. చాలీచాలని జీతాలతో కార్మికులు నరకయాతన పడుతున్నారని పెరిగిన ధరలతో బతుకు భారమై రోజులు గడుపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ ఏరియా కమిటీ సభ్యులు మాలోతు ప్రత్యూష, ధర్మారపు సాంబమూర్తి, నన్నూరి జ్యోతి, లక్క రమేష్, రత్నం ఉసిల్ల కుమార్, ప్రశాంత్, శ్యామ్, భరత్, ఉపేందర్, అనిల్, శ్రీనివాస్, కవిత, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

కాశిబుగ్గ : భవిష్యత్తులో ఉద్యమాలు నడిపి భారతదేశంలో పెట్టుబడిదారీ పాలన అంతం చేసి ఎర్రకోటపై ఎర్రజెండా ఎగురవేయడమే తమ ప్రధాన లక్ష్యమని సిపిఐ పార్టీ సీనియర్ నాయకుడు పనాస ప్రసాద్ అన్నారు. ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ వద్ద మార్కెట్ హమాలి యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో జరిగిన 137వ మేడే వేడుకలకు హాజరైన ప్రసాద్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ హమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు షేక్ హఫీజ్, ప్రధాన కార్యదర్శి దామెర కృష్ణ, నాయకులు రవి కుమార్, ప్రసన్నకుమార్, దాసు, శంషు, సుగుణాకర్, మనోహర్, మహేందర్, పద్మ కుమార్, కోటి, కమలాకర్, మోహన్, బాబు, ఆదాం, రవి, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా సోమవారం గ్రేటర్ వరంగల్ 35, 36వ డివిజన్ ల పరిధిలోని ఏసి రెడ్డి నగర్, శివనగర్ లలో స్థానిక సిపిఎం నాయకులు మేడే జెండా ఆవిష్కరించారు. ఈసందర్భంగా సిపిఎం పార్టీ నాయకుడు వలదాసు దుర్గయ్య మాట్లాడారు. సిఐటియు నాయకుడు నాగపురి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు డి.రవి, సాంబారావు, రాధమ్మ, లక్ష్మి, యాకమ్మ, నీలమ్మ, మల్లయ్య ఇమ్మానుయేల్ జరిగిన రామస్వామి మాదాసి రవి, చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండ రూరల్ : నెక్కొండ మండలంలో మేడే వేడుకలు కార్మిక, కర్షక సంఘాలు, వామపక్షాల పార్టీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు నెక్కొండ మండల శాఖ ఆధ్వర్యంలో యూనియన్ అధ్యక్షులు భూక్య నరేష్, యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య, వీరస్వామి, సాయిలు, ఏఐఎఫ్టియు (న్యూ) అనుబంధం మిల్ అండ్ హమాలీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు తోట వెంకన్న 138వ మే డే ను ఘనంగా నిర్వహించడం జరిగినది. సంఘం నాయకులు, చందర్ మెండే మల్లయ్య శ్రీనివాస్, సాగర్ పాల్గొన్నారు.

హన్మకొండ : కార్మిక చట్టాలను గౌరవిస్తూ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని టీఎస్ యుటిఎఫ్ హనుమకొండ వరంగల్ జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏం సదాశివరెడ్డి, తాటికాయల కుమార్ , పెండెం రాజు, బద్దం వెంకటరెడ్డిలుఅన్నారు. సోమవారం అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని హంటర్ రోడ్ లోని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో ఉద్యమ పతాకాన్ని హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఎం సదాశివరెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఇంకా హనుమకొండ , వరంగల్ జిల్లాల కోశాధికారులు డి.కిరణ్‌కుమార్, సి సుజన్ ప్రసాద్ రావు, జిల్లా ఉపాధ్యక్షుడు మేకరి దామోదర్, జిల్లా కార్యదర్శులు కుమారస్వామి ,వెంకటేశ్వరరావు, సిహెచ్ లింగారావు, పి చంద్రయ్య, తిరునగరి శ్రీనివాస్, కరుణాకర్, ఎంఎ ర ఉఫ్ ,జి భాస్కరరావు, కే సదానందం ,పాక శ్రీనివాస్, టీవీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి : లేబర్ కోడ్ల రక్షణ కోసం కార్మికులంతా ఐక్యంగా ఉద్య మించాలని హమాలీ వర్కర్స్ అండ్ యూనియన్,సెంట్రల్ వర్కర్స్ అండ్ యూని యన్, తాపీ మేస్త్రి సంఘం,సిఐటియు రావుల రాజు,చెన్నమాల నర్సయ్య,జిల్లా ధర్మయ్యలు అన్నారు. మండల కేంద్రంలో సోమవారం మే డే ను పురస్క రించుకుని జెండా ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక సర్పంచ్ చింత పట్ల మాలతి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు మాడుగుల రాజు, బొ ట్ల మహేంద్ర, అంగన్వాడి రాష్ట్ర నాయకురాలు బొంపల్లి రుక్మిణి, ఉప సర్పంచ్ రంగు జనార్ధన్, దేవేందర్‌రావు, రంగుకుమార్, చీదురు కిష్టయ్య పాల్గొన్నారు.

మండలంలో ఘనంగా మే డే ఉత్సవాలు

మండలంలోని ఆయా గ్రామాల్లో మే డే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని చింత నెక్కొండలో ఏఐటియుసి వరంగల్ జిల్లా అధ్యక్షుడు కందిక చెన్న కేశవులు, హితకారిణి సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు గటిక మల్లయ్య ఆధ్వర్యంలో జెండాఆవిష్కరణ చేశారు. అలాగే చౌటపల్లిలో డప్పు కళాకారుడు గౌరారపు యుగేందర్, ఏనుగల్ లో హమాలీ సంఘం అధ్యక్షుడు వాకిటి రాజు, ఉపాధ్యక్షుడు సాంబయ్య, దేవేందర్, మహేందర్, నరేష్, శంకర్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. అలాగే వడ్లకొండలో రంగనాయక స్వామి హమాలీ సంఘం ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ ఆమడగాని రాజుయాదవ్, కార్మిక నాయకులతో కలిసి జెండా ఆవిష్కరణ చేశారు.

మట్టెవాడ : మతోన్మాద దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా ఢిల్లీ రైతాంగ ఉద్యమ స్ఫూర్తితో ప్రజా పోరాటాలు చేపట్టాలని ఎంసిపిఐ(యు) వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే పురస్కరించుకొని ఎంసిపిఐ(యు) వరంగల్ జిల్లా కార్యాలయం ఓంకార్ భవన్ వద్ద ఎర్రజెండాను పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేశ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నగర కార్యదర్శి కామ్రేడ్ సుంచు జగదీశ్వర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, జిల్లా కమిటీ సభ్యులు మాలి ప్రభాకర్ ఐతం నాగేష్ రాయినేని ఐలయ్య నరసయ్య రాజేందర్ రవి గోవర్ధన్ రాజు అనూష ప్రేమలత లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

హనుమకొండ చౌరస్తా : అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా ప్రభుత్వ చీఫ్ విప్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే కార్పొరేటర్ చెన్నం మధుతో కలిసి హనుమకొండ జిల్లా ప్లంబర్ లు మరియు శానిటరీ వర్కర్ల యూనియన్ లష్కర్ బజార్ మర్కాజి హై స్కూల్ దగ్గర జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్లంబర్ మరియు శానిటరీ యూనియన్ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొనారు.

కాశిబుగ్గ : పెట్టుబడిదారీ అనుకూల బూర్జువా భూస్వామ్య పార్టీలకు మేడే వేడుకలు జరిపే హక్కు లేదని ఎంసీపీఐ (యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. మేడే సందర్భంగా సోమవారం కాశిబుగ్గ చౌరస్తాలో జరిగిన వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన రమేష్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు, త్యాగాలు చేసి కార్మికులు సాధించుకున్న హక్కుల ను కాలరాస్తూ దోపిడీ వర్గాలకు కొమ్ము కాస్తున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వల్ల ప్రజలకు ఎంతో హాని ఉందని అన్నారు. కెసిఆర్ మోసపూరిత వైఖరితో రాష్ట్ర ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఇలాంటి సమయంలో కష్టజీవులందరినీ ఏకం చూసి పోరుబాట పట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి నర్రా ప్రతాప్ నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్, నాయకులు అయిత నగేష్, పరిమళ గోవర్ధన్, రాజు, వెంకటేష్, ప్రేమలత, అనూష, స్వామి, అజయ్, నాగమణి, రేణుక, స్వర్ణలత, స్వామి, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

హనుమకొండ చౌరస్తా : హనుమకొండ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం, కార్మిక హక్కుల దీక్ష దినం, చికాగో కార్మిక అమరవీరుల స్ఫూర్తిగా నిర్వహించుకునే మే డే కార్యక్రమాన్ని హనుమకొండ జిల్లా మున్సిపల్ యూనియన్ల ఆధ్వర్యంలో ఈరోజు ఉదయం హనుమకొండ లోని అశోక జంక్షన్ మున్సిపల్ వార్డు ఆఫీస్ వద్ద నిర్వహించారు. మొదట మేడే కార్మిక జెండాను వ్యవస్థాపక అధ్యక్షులు బోట్ల బిక్షపతి జెండాని ఆవిష్కరించడం జరిగింది. అనంతరం సిఐటియు జిల్లా అధ్యక్షులు టీ.ఉప్పలయ్య, జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ వేల్పుల ధర్మరాజు లు ఈ సందర్భంగా మాట్లాడారు. కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి రాజారపు భాస్కర్ అధ్యక్షత వహించగా, సిఐటియు నాయకులు బరుపట్ల మహేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు యాసబాబు, మాతంగి నవనిత, టిఎంఆర్పిఎస్ నాయకులు మున్నంగి రఘు, బొట్ల రమేష్, డెంగ్యూ దామోదర్, జవాన్లు రాము,శ్యాము,మల్లయ్య, ఎల్ల స్వామి, మహిళా కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మట్టెవాడ : మే డే సందర్భంగా శివనగర్ లోని సిపిఐ వరంగల్ జిల్లా పార్టీ కార్యాలయం తమ్మెర భవన్‌లో మే డే ఉత్సవాలు ఘనంగా నిర్వహించరూ. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి మేకల రవి పాల్గొని అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 1886లో చికాగో నగరంలో 8 గంటల పని దినం కావాలని జరిగిన పోరాటంలో అసువులు బాసిన కార్మికుల రక్తంతో ఎర్రజెండా ఏర్పడిందని అది కార్మిక హక్కుల పరిరక్షణకు నిరంతరం ఉద్యమిస్తూ ఉంటుందని గుర్తు చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల చట్టాలను నీరుగార్చే ప్రయత్నాలు చేస్తున్నది .ఎన్నో సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను కాలరాస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శులు షేక్ బాష్ మియా, పనాస ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు గుండె బద్రి, సంగీ ఎలేంధర్, ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు ల్యాదల్ల శరత్, నాయకులు యండి యాకూబ్ యాకాంబర చారి సుంకరి భవాని, నవంబి, వనం సౌందర్య నల్లతీగల కుమార్ రాజేందర్, విజయలక్ష్మి, పద్మసువర్ణ, జన్ను రాజు తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లి : చికాగో అమరవీరులు, మత సాహసాలతో త్యాగాలతో ఎగురవేసిన పోరాట ప్రతాపం ఎత్తి పెడదాం తెలంగాణ రైతు కూలి సంఘం జిల్లా నాయకులు కామ్రేడ్ బర్ల గౌరయ్య ఎఐఎఫ్టీయూ (న్యూ) అనుబంధ మిల్లు హమాలి వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు ఏర్ల రాజు. మండలంలోని ఏఐఎస్టియు న్యూ ఆధ్వర్యంలో సిపిఐ ఎమ్మెల్ ఆధ్వర్యంలో 138వ మే డే ను ఎంతో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మేడపల్లి గొల్లపల్లి కొండాపురం శనిగరం నల్లబెల్లి మండల కేంద్రంలో ఉండబడిన రైస్ మిల్ ఇండస్ట్రీస్ హమాలీ సంఘం ఆధ్వర్యంలో జెండాను ఎగురవేసి ఎంతో ఘనంగా మేడేను నిర్వహించారు. ఎంసిపిఐ యు మండల కార్యదర్శి దామ సాంబయ్య ఆధ్వర్యంలో మేడే వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించి జెండాను ఆవిష్కరించి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శ్రీనివాస్ సాగర్, సదానందం, సారయ్య, బాల కొమురయ్య, రవి, గణేష్, ప్రసాద్, రవి. గౌతమి తాపు సంఘం సభ్యులు సామల లక్ష్మీనారాయణ, బోద్దుల నరసయ్య, ఉడుత రాజు, గాజుల ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

మట్టెవాడ : ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఆల్ షాప్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వరంగల్ బట్టల బజార్లో మేడే జెండాను గుమాస్తాల సంఘం నాయకుడు పెండెం కుమారస్వామితో కలిసి ఆవిష్కరించారు. అనంతరం కరీమాబాద్ సిఐటియూ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ఎస్సీఐ సెంటర్లో మేడే జెండాను సిఐటి రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి ముఖ్య అతిథిగా పాల్గొని కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ కార్మికుల ఐక్యతకు పోరాట స్ఫూర్తి కి మే డే నిదర్శనమని కార్మికులు పోరాడి హక్కులను సాధించుకున్నారన్నారు కార్యక్రమంలో కార్మికులు గున్నాల ప్రభాకర్, మీర్, శ్రీను, యాకూబ్ పాషా, ఇస్మాయిల్, రవీందర్, మల్లేష్, మురళి, మెహబూబ్, నరసింహ రాఘవరెడ్డి, దివ్య వాణి, సరిత, భార్గవ్, కిరణ్, జుబేదా, సూరయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఐనవోలు : ప్రపంచ కార్మిక దినోత్సవం 137వ మేడేను పురస్కరించుకొని వెంకటపురం, ముల్కలగూడెం గ్రామాలలో ఏఐకేఎస్ ఆధ్వర్యంలో జెండావిష్కరణ చేయడం జరిగింది. వెంకటపురం లో ఏఐకేఎస్ మండల కార్యదర్శి మేకిరి మోహన్‌రావు, ముల్కలగూడెంలో మండల నాయకులు కందుగుల చాందయ్య జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథిదిగా ఏఐకేఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బండి పర్వతాలు హాజరై మాట్లాడుతూ ఎర్రజెండా నాయకత్వంలో నాడు కార్మికులు కర్షకులు ఎన్నో హక్కులను సాధించుకుంటే నేడు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఆ కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మికుల హక్కులను కాలరాసిందని అన్నారు. ఐక్యమత్యంతో ఉన్న ప్రజల మధ్య మతం పేరుతో కులం పేరుతో ప్రాంతం పేరుతో విభజిస్తూ బిజెపి నాయకులు రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు, మడిగె నాగరాజు, కొంకాల నారయణ రెడ్డి, వరికెల గోపాల్ రావు, మహేందర్, నర్సయ్య ఉప్పలయ్య, సలీమ్, వెంకటస్వామి, యాకుబ్, రాజు, ఆటో కార్మికులు, హమాలి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

హనుమకొండ చౌరస్తా : హనుమకొండ చౌరస్తా లోని జీవన్ లాల్ కాంప్లెక్స్ ముందు ఈరోజు 11 గంటలకు ఆల్ షాప్ వర్కర్స్ యూనియన్ సిఐటియూ, హెూటల్ కార్మికుల ఆధ్వర్యంలోదాచేపల్లి కారుణ్యా ,మహిళా కార్మికురాలి చేతుల మీదుగా మేడే జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగినది .సిఐటియు హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సారంగపాణి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు ప్రతి ఏటా లక్షల కోట్ల రాయితీలు కట్టబెడుతూ ప్రజలపై భారాలు వేస్తున్నారని దేశం అంటే అంబానీ ఆదానిల సొత్తుగా మారుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గుమస్తాల సంఘం పిండి అనిల్, శివ, ఏ సుబ్రహ్మణ్యం, భద్రయ్య, వి వీరేశం, అరుణ, నాగరాజ్, రమేష్, సతీష్, రమ, కష్ణ, పద్మ, తదితర కార్మికులు పాల్గొన్నారు.

హనుమకొండ జిల్లా జిడబ్ల్యూఎంసిబిఆర్‌టియు (కార్మిక సంఘం) జిల్లా అధ్యక్షులు నద్దునూరి రాజేష్ ఖన్నా అధ్యక్షతన పబ్లిక్ గార్డెన్ యందు అర్బన్ మలేరియా కార్యాలయంలో మే డే జెండా పండుగ సందర్భంగా ముఖ్య అతిథిగా మేకల బాబురావు సుగుణాకర్ రెడ్డి జెండా ఆవిష్కరణ చేయగా సభ అధ్యక్షులు నద్దు నూరి రాజేష్ ఖన్నా మేడే సభను ఉద్దేశించి మేడే చికాగోలో పుట్టి ప్రపంచమంతా జరుగుకునే పండుగ గా కార్మిక లోకం కదం తొక్కిన రోజు బానిస బతుకుల పోరాటం ద్వారా హక్కులను దక్కించుకొని రక్తాన్ని చిందించి 8 గంటల పని హక్కును సాధించుకున్న కార్మికుల తొలి విప్లవమే మేడే 1884 సంవత్సరం నుండి ప్రారంభమై కుల మత ప్రాంతీయ బేదం లేకుండా ప్రపంచమంతా జరుపుకునే ఏకైక పండుగ మేడే అని కొనియాడారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ పున్నం చందర్ మహేందర్ రామ్ చందర్ అర్బన్ మలేరియా 90 మంది అధ్యక్షులు ఉమేందర్ వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్ల హరి శంకర్ మట్టెడ అనిల్ కుమార్ అమ్మ విజయ్ సిహెచ్ సంపత్, రవితేజ, జిల్లా నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

కాజీపేట : అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా కాజీపేట మండల పరిధిలో కార్మికులు మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కార్మికులు ఆర్ఇసి ఆటో స్టాండ్, కాజీపేట మున్సిపాలిటీ కార్యాలయం, మడికొండ మంతెన నారాయణరెడ్డి నగర్ లో మేడే వేడుకలు నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం మండల కార్యదర్శి తోట్టె మల్లేశం హాజరై జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గడ్డం అశోక్, పోతర బోయిన సర్వయ్య, లక్ష్మణ్, చంటి రవి, జయరాజు, కట్టయ్య మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

సిఐటియు ఆధ్వర్యంలో

కాజీపేట మున్సిపల్ సర్కిల్ ఆఫీస్ నందు మే డే వేడుకలు నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్ హాజరై జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రమ దోపిడికి వ్యతిరేకంగా కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలని 8 గంటల పని,కనీస వేతనాలు, కార్మిక హక్కుల కోసం జరిగిన వీరోచిత పోరాటమే మేడే అని, పోరాటం ఫలితంగా వచ్చిన హక్కులు నేటిపాలకులు అమలు చేయకుండా మళ్లీ శ్రమ దోపిడీ చేస్తూ వెట్టిచాకిరీ చేయిస్తూ కార్మికులను కట్టు బానిసలుగా చూస్తున్నారన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు ప్రతి ఏటా లక్షల కోట్ల రూపాయల రాయితీలు కట్టబెడుతూ ప్రజలపై భారాలు వేస్తున్నదని విమర్శించారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న బిజెపి ప్రభుత్వం ఉన్న ఉద్యోగాలను తీసివేస్తూ కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ పేరుతో కనీస వేతనాలు అమలు చేయకుండా కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని మేడే స్ఫూర్తితో మరోమారు బిజెపి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమించాలన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మున్సిపల్ యూనియన్ నాయకులు తొట్టె మల్లేశం, గడ్డం అశోక్, బొట్ల బిక్షపతి, ధర్మరాజు, బరుపట్ల మహేష్, యాస బాబు, వెంకటయ్య, సుధాకర్ రెడ్డి, దేవయ్య, కోటి సుశీల్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం ఆధ్వర్యంలో శ్రమ శక్తి అవార్డు గ్రహీత బస్కే దశరథం అధ్యక్షతన నేడే వేడుకలు నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దర్గా పిఎసిఎస్ చైర్మన్ రెడ్డి ఊకంటి వనం రెడ్డి, 45వ డివిజన్ కార్పొరేటర్ ఇండ్ల నాగేశ్వరరావు, మండల రైతు బంధు సమితి కోఆర్డినేటర్ కంకణాల సంపత్ రెడ్డి హాజరై జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్మికులు రాములు, బస్కే రామకృష్ణ, బస్కే భద్రయ్య, బస్కే నాగరాజు, రాజు, రిపిక పోశయ్య, టిఆర్ఎస్ నాయకులు శాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

కాజీపేట బాపూజీనగర్ ట్రైసిటీ ఆటో డ్రైవర్స్ యూనియన్, కాజీపేట ప్రైవేట్ ఎలక్ట్రీషన్ యూనియన్ గౌరవ అధ్యక్షులు మైసారపు సిరిల్ లారెన్స్ ఆధ్వ ర్యంలో మేడే వేడుకలు నిర్వహించాగ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తెలంగాణ జాగృతి ఉపాధ్యక్షులు దాస్యం విజయ్‌భాస్కర్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్మికులు మర్యాల కృష్ణ, సిలువేరు విజయ భాస్కర్, బండి విజయ కుమార్, ట్రై సిటీ ఆటో డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు ముచ్చు బిక్షపతి, ప్రవేట్ ఎలక్ట్రీషన్ అధ్యక్షులు పోగుల జాక్సన్, కందుకూరి కష్ణంరాజు భాస్కర్, వెంకటేశ్వర్లు, కుమార్, గోవర్ధన్, కేశవులు, భూషణం, రాంచందర్, రిజ్వాన్, ఫైడయ్యా, సురేష్, మధుకర్, కమాలకర్, శ్రీనివాస్, నాగరాజు, సారయ్య, తదితరులు పాల్గొన్నారు.























కార్మికులు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి

- **జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వైవి గణేష్**

నవతెలంగాణ-ములుగు

జిల్లాలోని కార్మిక గుర్తింపు పొందిన కార్డుదారులు ఉచితంగా చేసే వైద్య పరీక్షలు చేయించుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ వైవి గణేష్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని రైతు వేదికలో జిల్లా కార్మిక శాఖ ఆధ్వర్యంలో కార్మిక ఆత్మీయ సంబరాలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కార్మికశాఖ అధికారిని వినోద కార్మిక సంక్షేమ పథ కాలు వాటి వివరాలు భీమా సౌకర్యం వాటి నివేదిక వివ రించారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద నాయక్, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు పళ్ళ బుచ్చయ్యతో కలిసి జిల్లా అదనపు కలెక్టం హాజరై ఉచిత వైద్య పరీక్ష శిబిరాన్ని ప్రారంభించారు. వైద్య పరీక్షల వివరాలు వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. జిల్లా



కేంద్రంలో 2,3 తేదీలలో గ్రామపంచాయతీ కార్యాల యంలో వైద్య పరీక్షలు చేస్తారన్నారు. అనంతరం ఏర్పా టు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని కార్మికులు కార్మిక శాఖ ద్వారా కార్మిక గుర్తింపు కార్డులు పొందాలన్నారు.అసంఘటిత కార్మికులు ఈశ్రమ్ కార్డు పొందాలన్నారు.తద్వారా ప్రమాద బీమా రెండు లక్షలు రూపాయలు, అంగవైకల్యం సంభవిస్తే రూ.లక్ష లబ్ధి పొందే అవకాశం ఉందన్నారు. గ్రంథాలయ చైర్మన్ మాట్లాడుతూ... కార్మిక సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అన్నారు. వాటిని సద్వినియోగపరుచుకోవాలని కోరారు. వైద్య శిబిరంలో సుమారు 50మంది కార్మికులు ఉచిత వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్మిక శాఖ అధికారిని వినోద, ఎక్సైజ్ ఏస్ఐ వెంకన్నచందు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జంపాల రవీందర్, డిప్యూటీ డిఆర్డిఓ శ్రీనివాస్, ములుగు తాహసిల్దార్ సత్యనారాయణ స్వామి, కార్మిక సంఘ నాయకులు శానబోయిన అశోక్, నర్సింగం, సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

'పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలి'

నవతెలంగాణ-గణపురం

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్క రించాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యా లయం ముందు చేస్తున్న పంచాయతీల కార్యదర్శిల సమ్మె సోమవారం నాలుగవ రోజు కొనసా గింది. సమ్మెకు జీఎస్ ఆర్ సంఘీభావం తెలిపి మాట్లా డారు. పంచాయతీ కార్యద ర్శులను నాలుగు సంవత్స రాలుగా వెట్టి చాకిరి చేయించుకొని వారిని నట్టేట ముం చాడన్నారు. పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సమ్మె న్యాయబద్ధంగా ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇబ్బం దులకు గురిచేస్తున్నాడని అన్నారు. బీఆర్ఎస్‌కు తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. వైస్ ఎంపీపీ అశోక్, మాజీ జడ్పిటిసి ముత్యాల రాజయ్య, జోడు ప్రదీప్. పోశాల మహేష్, పంచాయతీ కార్యదర్శులు శరత్, పుప్పాల శ్రీకాంత్, ముక్కెర హేమంత్, సాయిని రమేష్, శఫీ, రాజు, అజయ్, నరేష్, రాకేష్, నవీన్, శ్రావణి, దివ్య శ్రీ, సరిత, గౌతమి, తదితరులు పాల్గొన్నారు.













సమస్యలు పరిష్కరించాలి : వైస్ ఎంపీపీ

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరి ష్కరించాలని వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్ పేర్కొన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు చేస్తున్న పంచా యతీల కార్యదర్శిల సమ్మె సోమవారం నాలుగవ రోజుకు చేరుకుంది. సమ్మెకు వైస్ ఎంపీపీ అశోక్ సంఘీ భావం తెలిపి మాట్లాడారు. శరత్, పుప్పాల శ్రీకాంత్, ముక్కెర హేమంత్, సాయిని రమేష్, శఫీ, రాజు, అజయ్, నరేష్, రాకేష్, నవీన్, శ్రావణి, దివ్య శ్రీ, సరిత, గౌతమి, తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌ల ఫోరమ్ సంఘీభావం

మల్హర్‌రావు : జూనియర్, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజేషన్ చేయాని ఏప్రిల్ 28వ నుంచి జేపీఎస్,ఓపిఎస్ పంచాయతీ కార్యదర్శులు నిరవధిక సమ్మె చేపడుతున్న విషయం తెలి సిందే. సోమవారం నాటికి సమ్మె నాలుగవ రోజుకు చేరింది. మండల జూనియర్ పంచాయతీ కార్యదర్శుల కు మండల సర్పంచ్‌ల ఫోరమ్ సంఘీభావం ప్రకటించి సంపూర్ణ మద్దతు తెలిపింది. సర్పంచ్‌లు పంచా యతీ కార్యదర్శులతోపాటు సమ్మె వేదికపై కూర్చుని, ప్లకా ర్డులతో నిరసన తెలిపారు. సమ్మె ఇలాగే కొనసాగితే జీపీల పాలన స్తంభించి, పల్లెల ప్రగతి కుంటుపడుతుం దన్నారు. వారి డిమాండ్లన్ని నెరవేర్చాలన్నారు.

పర్మనెంట్ చేయాలి : ఎంపీపీ

కాటారం : గ్రామపంచాయతీ కార్యదర్శులను పర్మి నెంట్ చేయాలని కాటారం మండల పరిషత్ అధ్యక్షులు, రాష్ట్ర ఎంపీపీల ఫోరం ఉపాధ్యక్షులు పంతకాని సమ్మయ్య అన్నారు. కాటారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన నిరవధిక సమ్మె శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ప్రొబేషనరి కాలాన్ని సర్వీసు కాలంగా పరిగణించాలని డిమాండ్ చేశారు. మరణించిన జూనియర్ కార్యదర్శుల కుటుంబాలను ఆదు కోవాలని, కారుణ్య నియా మకాలు చేపట్టాలని కోరారు. మండలశాఖ అధ్యక్షులు నాగరాజు, జిల్లా నాయకులు బీరెల్లి కరుణాకర్, శ్రీనివాస్, వేణుగోపాల్, రజిత, నవ్య, జోష్ణ, కృష్ణవేణి, అపర్ణ, శివ, సతీష్, ప్రసన్న, సునీత, శ్రీనివాసు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి : మండల సర్పంచుల ఫోరం

చిట్యాల: జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని సమస్యలను వెంటనే పరిష్క రించాలని కోరుతూ చేపట్టిన సమ్మెకు మండల సర్పం చుల ఫోరం సంపూర్ణ మద్దతు తెలిపింది సోమవారం వారితో సమ్మెలో పాల్గొన్న మండల సర్పంచులు సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు కామిడీ రత్నాకర్ రెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మె నాలుగవ రోజుకు చేరింది. సర్పంచుల మండల ఫోరం మద్దతు తెలిపింది. పంచాయతీ కార్యదర్శులను రెగ్యు లరైజ్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. సర్పంచ్‌లు పంచాయతీ కార్యదర్శులతో పాటు సమ్మె వేదికపై కూర్చుని ప్లకార్డ్స్ ప్రదర్శించి మద్దతు తెలిపారు. మండల అధ్యక్ష కార్యదర్శులు వినోద్ రెడ్డి, దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రెగ్యులర్ చేయాలి : నెమలి నరసయ్య.

గోవిందరావుపేట : జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం రెగ్యులర్ చేయాలని మాదిగ దండోరా జాతీయ నాయ కులు నెమలి నరసయ్య డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం ముందు నిరవధిక దీక్ష చేపట్టిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు ఎమ్మార్పీఎస్ తరపున పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా నరసయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ స్పష్టమైన హామీ ఇచ్చి కాలయాపన చేస్తున్న నిర్లక్ష్యానికి రాష్ట్రరాజధాని హైదరాబాద్ దిగ్బం ధం తప్పదని హెచ్చరించారు. సీఎం ఇచ్చిన హామీ అమ లు చేయకుంటే ప్రభుత్వాన్ని దిగ్బంది స్తామన్నారు. ఎం ఆర్పిఎస్ మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా సీనియర్ నాయకులు కోకిల సాంబయ్య పాల్గొన్నారు.

రెగ్యులైజేషన్ చేయాలి : మాచపాక రమేష్

రేగొండ : జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా కొనసాగుతున్న కార్యదర్శులను రెగ్యులరేషన్ చేయాలని పంచాయతీ కార్యదర్శిల అధ్యక్షులు మాచపక రమేష్ అన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీపీఎస్ ఎఫ్ రాష్ట్ర సంఘం పిలుపుమేరము మండలంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు జూనియర్ పంచా యతీ ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు శాంతి యుత నిరవధిక సమ్మె చేపట్టారు. జీపీ కార్యదర్శుల న్యా యమైన డిమాండ్లు నెరవేర్చాలని కోరారు. సోమవారం సమ్మెకు పలువురు సర్పంచులు సంఘీభావం తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు సురేందర్ ,నవ్య, శ్రీకాంత్, మనోజ్, తిరుపతి, శంకర్, కుమర్, సునీల్ పాల్గొన్నారు.

పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని రమణక్కపేటకు చెందిన ఎర్రం దేవా ఆర్సిల్‌కు ములుగు ఎమ్మెల్యే సీతక్క చొరతవో మంజూరైన రూ.24 వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కును సోమవారం అందజేసినట్లు కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రసిడెంట్ కొంకతి సాంబశివరావు తెలిపారు. తమ పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా ఎమ్మెల్యే సీతక్క బాదితుల పక్షాన నిలిచి బాధిత కుటుంబాలను ఆదుకుంటుందన్నారు. వచ్చే ఎన్నికల్లో సీతక్కను మరో సారి ఎమ్మెల్యేగా గెలిపించి మంత్రిని చేసుకోవాలని పిలుపుని చ్చారు. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ కోడం బాలకృష్ణ, బట్ట చందర్ రావు, వీర్ల సత్యనారాయణ, గుమ్మల మల్లికార్జున్, కూనారపు కేశవ్, ఎండి.మెహరాజ్, మంచర్ల సూర్యం పాల్గొన్నారు.

మహాదేవపూర్ : మండల కేంద్రానికి చెందిన అడుప రాజక్కకు బీఆర్ఎస్ మంథని నియోజకవర్గం ఇన్చార్జి, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్, భూపాలపల్లి జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిని రాకేష్, మండల అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాస్‌రావు చొరవతో మంజూరైన రూ.28000 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును సోమవారం మండల కేంద్రంలో ఎంపీపీ బి రాణిబాయి రామారావు, సర్పంచ్ శ్రీపతి బాపు, పట్టణ అధ్యక్షులు కురతోట రాకేష్ పంపిణీ చేశారు. ఉప సర్పంచ్ సల్మాన్ ఖాన్, గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్, నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు కేదారి గీత, మండల యూత్ అధ్యక్షులు అలీంఖాన్, బిసి సెల్ మండల అధ్యక్షులు కారెంగుల బాపు రావు, సోషల్ మీడియా ఇన్‌చార్జి దబ్బెట రవీందర్, పట్టణ యూత్ అధ్యక్షులు రేవెల్లి రాజశేఖర్, శిరిడీ సాయిబాబా ఆలయ చైర్మెన్ మెరుగు లక్ష్మణ్, మండల యూత్ ఆర్గనైజర్ చిలుక రమేష్, పాల్గొన్నారు

మహదేవపూర్ : మహాదేవపూర్ మండలం ఎడపల్లి గ్రామంలో లబ్ధిదారుకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును సోమవారం బీఆర్ఎస్ నాయకులు పంపిణీ చేశారు. పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గోల్కొండ కిరణ్, సర్పంచ్ కుమ్మరి చిన్న మల్లయ్య, ఉపసర్పంచ్ చేకుర్తి శ్రీనివాస్, గ్రామశాఖ అధ్యక్షులు సొన్నారి రాజ్ కుమార్, గ్రామ శాఖ యూత్ అధ్యక్షులు చేకుర్తి రాజబాబు ,ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి మోతే సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు. **అలాగే** సూరారం గ్రామంలోనూ చెక్కులు పంపిణీ చేశారు. సర్పంచ్ నాగుల లక్ష్మారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు చల్ల రాజిరెడ్డి, గ్రామ శాఖ యూత్ అధ్యక్షులు దేవులపల్లి కేశవ్, మండల ఎస్సీ సెల్ నాయకులు తిరుపతి, రాజబాబు, రాజయ్య, సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక చేయూత

నవతెలంగాణ-చిట్యాల

మండలంలోని తిరుమలాపూర్ గ్రామ శివారు రామచంద్రపురం గ్రామానికి చెందిన తాళ్ల కొమురయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడి పెద్ద కుమారుడు తాళ్ల శంకర్ పదవ తరగతి 2005-06బ్యాచ్ మిత్రులు కలిసి రూ.20వేలు బాధిత కుటుంబానికి సోమవారం ఆర్థిక చేయూతనందించారు. ఈ కార్యక్రమంలో మిత్రులు చింతల మహేందర్, మురహరి భానుచందర్, పాశీగంటి మహేందర్, గుండ తిరుపతి, పోతుగంటి సురేష్, జెట్టి తిరుపతి, ఉయ్యాల రమేష్, రాయిని శ్రీకాంత్, కమ్మగాని బాలకష్ణ, గజ్జి రామకృష్ణ, అనుప రాజు, కోడేల నరేష్, మాస్ సతీష్, చిలుకల తిరుపతి పాల్గొన్నారు.

చిన్ననాటి స్నేహితునికి ఆర్థిక చేయుత

నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రం సమీపంలోని వెలుతుర్లపల్లి క్రాస్ కు చెందిన కొత్తగట్టు రాజేందర్ అనారోగ్యంతో బాధపడుతున్నాడు. అతని చిన్ననాటి స్నేహితులైన 1982 10వ తరగతి పూర్వ విద్యార్థులు రూ. 10వేల ఆర్థిక సాయాన్ని సోమవారం అందజేశారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎండి గౌస్, బోజ్జా సంపత్‌రావు, శివశంకర్, రెడ్డి రవీందర్, చంద్రయ్య సుధాకర్, ప్రభాకర్, భద్రయ్య, బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


జెడ్పీటీసీ గొర్రె సాగర్ పరామర్శ

నవతెలంగాణ-చిట్యాల

మండల కేంద్ర సీనియర్ నాయకులు బీఆర్ఎస్ టౌన్ మాజీ అధ్యక్షులు పాండ్రాల వీరస్వామి మాతృమూర్తి ఐలమ్మ అనారోగ్యంతో మరణించింది. సోమవారం బాధిత కుటుంబాన్ని జడ్పీటీసీ గొర్రె సాగర్ పరామర్శించారు. సర్పంచ్‌లు పూర్ణచేందర్, పువ్వాటి రాణి వెంకన్న, సీనియర్ నాయకులు పిట్ట సురేష్, అల్లం రవీందర్, పెరుమాండ్ల రవీందర్, చిలుమల రమణచారి తదితర నాయకులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులకు సన్మానం

నవతెలంగాణ-టేకుమట్ల



మేడే సందర్భంగా స్థానిక గ్రామ పంచాయతీ కార్మికులను సోమ వారం ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి,జడ్పీటీసీ పులి తిరుపతి రెడ్డి మండల పరిషత్ కార్యలయ ఆవరణలో సన్మానించారు. నూతనంగా ఎర్పడిన మండలాన్ని పారిశుద్ధ్య రహిత మండలంగా వారు తీర్చిదిద్దారన్నారు. సర్పంచ్ పొలాల సరోత్తమ్ రెడ్డి, రామకృష్ణాపూర్ టి సర్పంచ్ గునిగంటి మహేందర్, ఎంపీటీసీ సభ్యులు ఆది సునీత రఘు, ఉపసర్పంచ్ నిమ్మల స్వామి, బీఆర్ఎస్ మండల నాయకులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్ ఉండొద్దు

- జిల్లా అదనపు కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ - ములుగు

ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని వాటికి కారణాలు ఉంటే ప్రజలకు తెలియపరచాలని ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్ లో ఉండొద్దని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇలా త్రిపాఠీ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ ఇలా త్రిపాఠీ, రెవెన్యూ అదనపు కలెక్టర్ వైవి గణేష్ డిఆర్ఓ కె రమాదేవితో కలిసి ప్రజా



వాణి దరఖాస్తులను స్వీకరించారు. కొన్నింటిని సత్వరమే పరిష్కరించారు. ప్రజావాణిలో ధరణి 4, డబుల్ బెడ్ రూమ్ 3, పెన్షన్ ఒకటి, ఇతర సమస్యల పై 8, మొత్తం 16 దరఖాస్తులు వచ్చాయి. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... వివిధ శాఖల్లో పెండింగ్ ఉన్న అర్జీల వివరాలు తెలుపుతూ ఆన్లైన్ లో పెండింగ్లో ఉండొదని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఉద్యోగుల హాజరు తప్పనిసరి ములుగు వెలుగులో యాప్ ద్వారా హాజరు నమోదు చేసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ ప్రసూన రాణి, జిల్లా వైద్యాధికారి ఏ అప్పయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రవి, సీపీఓ ప్రకాష్, మత్స్యశాఖ అధికారి శ్రీపతి, డీసీఓ సర్దార్ సింగ్, విద్యాశాఖ అధికారి పానిణి, బీసీ సంక్షేమ శాఖ అధికారి లక్ష్మణ్, డీపీఓ వెంకయ్య, డిఎస్ఓ అరవింద్ కుమార్ రెడ్డి, డిఎం శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.



నూతన తాసిల్దార్‌కు సన్మానం

నవతెలంగాణ -మహాముత్తారం

మహా ముత్తారం మండలం నూతన తాసిల్దార్ శ్రీనివాస్‌ను కాంగ్రెస్ పార్టీ సర్పంచులు ఫోరమ్ అధ్యక్షులు జాడి రాజయ్య ఆధ్వర్యంలో వివిధ గ్రామాల సర్పంచులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. రమ్య వంశీ నాయక్, మొక్కపు రాజేశ్వరి నర్సయ్య, తది తరులు పాల్గున్నారు.



ఎంపీడీఓ కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలకేంద్రంలో మండల ప్రజాపరిషత్ నూతన భవన ప్రారంబోత్సవ కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ఎంపీపీ రాణిబాయ్‌రామారావు, జెడ్పీటీసీ గుడాల అరుణ శ్రీనివాస్, ఎంపీటీసీలు ఆకుతోట సుధాకర్, మంచినీళ్ల దుర్గయ్య,మడక తిరుమల ప్రతాప్, సల్ల పద్మఓదయ్య, రెవెల్లి మమత నాగరాజు, ఎంపీడిఓ రవీంద్రనాథ్, అధికారులు అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

బీఎస్‌పీ సేవా కార్యక్రమం

నవతెలంగాణ -మహాముత్తారం

మహాముత్తారం మండలం లో పెగడపల్లి గ్రామంలో పాడైపోయిన చేతిపంపును భారత సమాజ్ పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ ఖాజా ఆధ్వర్యంలో సోమవారం మోటార్ బిగించి నీటిని ఐదో వార్డ్‌కు సరఫరా చేశారు. చేతి పంపు మూడు సంవత్సరాల నుండి పనిచేయకపోవడంతో మరుగున పడిందని, వచ్చే మిషన్ భగీరథ నీళ్లు సరిపోవడం లేదని, మండల అధ్యక్షుడు బోడ గణేష్‌కు స్థానికులు విన్నవించారన్నారు. తాను స్పందించి రూ.35000వేలతో చేతిపంపుకు మోటార్ బిగించామన్నారు. అనంతరం ఖాజాను స్థానికులు సన్మానించారు. బీఆర్ఎస్ యువజన నాయకులు బోడ బాలాజీ, సామ నాయక్, రాజేందర్, జయపాల్, రతన్‌సింగ్, పర్తి నాయక్, కస్య నాయక్, పాల్గొన్నారు.

కార్మిక హక్కులను వినియోగించుకోవాలి

- జిల్లా సీనియర్ న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి టి మాధవి

నవతెలంగాణ - ములుగు

కార్మికులు వారి హక్కులను వినియోగించుకోవాలని జిల్లా సీనియర్ న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి టి మాధవి తెలిపారు. మే 1 అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం సందర్భంగా బస్టాండ్ ఆవరణ ములుగులో ఆర్టీసీ కార్మికులు, ఆటో యూనియన్ కార్మిక సంఘాల నాయకుల ఆధ్వర్యంలో కార్మికుల దినోత్సవంను ఘనంగా నిర్వహించుకున్నారు. ముఖ్య అతిథులుగా టీ మాధవి పాల్గొని మాట్లాడుతూ ప్రపంచంలో కష్టపడే ప్రతివారూ కార్మికులేనని, శ్రమించే ప్రతివారూ శ్రామికులే నని అన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండి,వాటిని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని



తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు అదనపు జూనియర్ సివిల్ జడ్జి కుమారి సౌఖ్య, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్స్ ములుగు వి వినోద, ములుగు బారాసోసియేషన్ ప్రెసిడెంట్ సిహెచ్ వేణుగోపాల చారి, న్యాయవాదులు బి చంద్రయ్య, కే సునీల్ కుమార్, బి స్వామి దాస్, సిహెచ్ రాజేందర్, ఆర్ రాజ్ కుమార్, కే రవీందర్, బి సుధాకర్ కంట్రోలర్ ములుగు బస్ స్టేషన్, కండక్టర్లు, బస్ డ్రైవర్లు,ఆటో యూనియన్ తదితరులు పాల్గొన్నారు.

టీఏజీఎస్ రాష్ట్ర మహా సభ పోస్టర్లు ఆవిష్కరణ

నవతెలంగాణ-వాజేడు



తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం (టీఏజీఎస్)రాష్ట్ర మూడవ మహా సభలు భద్రాచలం లో జరగనున్నాయి. మహా సభల రేలా పండు ఆదివాసీ సాంస్కృతిక ఉత్సవాలు, బహిరంగ సభల గోడ పత్రికలను వాజేడు మండలం లో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి లక్ష్మయ్య మాట్లాడుతూ ఆదివాసీలు సాగులో వున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని(టీఏజీఎస్) ఉద్యమించిందని, సంఘం ఆధ్వర్యంలో 2016నుండి 2022వరకు పెండింగ్ తునికాకు బోనస్ సాధించినట్లు తెలిపారు. ఖాళీగా వున్న ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీచేయాలని, జనాభా ప్రాతిపదికన 8.5శాతం ఎస్టీలకు సంక్షేమానికి కేటాయించాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రయివేట్ పరిశ్రమలలో గిరిజన యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. గిరిజన గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇందుకు భద్రాచలం లో జరిగే మహా సభలలో కార్యాచరణ ప్రకటిస్తారరని అన్నారు. సంఘం మండల కార్యదర్శి జెజ్జరీ దామోదర్,బచ్చల కష్ణ బాబు,రాజేష్, ప్రభాకర్, సందీప్, రమాదేవి, సీత, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

సోకులపై ఉన్న శ్రద్ధ పాలనపై లేదు : బీజేపీ

నవతెలంగాణ - ములుగు

రాష్ట్ర ప్రభుత్వానికి సోకులపై ఉన్న శ్రద్ధ పాలనపై లేదని, అకాల వర్షాలతో అన్నదాతలు విలవిలలాడుతుంటే చోద్యం చూస్తున్నారని బీజేపీ జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మం డలంలోని సింగరకుంటపల్లి, పాపయ్యపల్లి, నర్సాపూర్ గ్రామాలలో అకాల వర్షంతో నష్టపో యిన పంటలను మండల అధ్యక్షుడు భూక్య జవ హర్‌లాల్‌తో కలిసి బీజేపీ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు భాస్క ర్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ సిరికొండ బలరాం కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు జింకల కృష్ణాకర్ రావు మాట్లాడారు. అకాల వర్షాలతో వేలాది ఎక రాల్లో వరి పంట దెబ్బతిందని, మిర్చి, పుచ్చ, మొక్క జొన్న సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులను ఓదార్చాల్సింది పోయి సీఎం కేసీఆర్ ఫామ్ హౌస్ పాలనతో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని అన్నారు. పంట నష్టాన్ని అంచనా వేయాల్సిన



అగ్రి కల్చర్ ,హార్టికల్చర్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తు న్నారని అన్నారు. తీరు మార్చుకుని రైతులకు న్యాయం చేసేలా పని చేయాలని కోరారు. లేదంటే పోరాటాలు చేస్తామన్నారు. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నగరపు రమేష్, అధికార ప్రతినిధి వాసుదేవరెడ్డి, సీనియర్ నాయకులు ప్రేమ్ సింగ్ గొల్లపల్లి రవి ధర్మయ్య కవ్వాల శ్రీనివాస్, రైతులు పొలాల రాజిరెడ్డి, గోపు దేవేందర్ రెడ్డి, బిల్ల రమేష్ ,కారకురి ఓదెలు, ఏలూరి సదయ్య ,పుప్పాల చిన్న వీరయ్య, గోపు రమేష్, గోపు భద్రయ్య, మైదం రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

కార్యాలయాన్ని జెడ్పీ సీఈఓ సందర్శన

నవతెలంగాణ- కాటారం

మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని జిల్లా పరిషత్ సీఈవో ఎల్ విజయలక్ష్మి సోమవారం సందర్శించారు. మండల అభివృద్ధి పనులపై సిబ్బందితో చర్చించారు. మండలంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులపై పలు సూచనలు చేశారు. అభివృద్ధి పనులు సకాలంలో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్వచ్ఛ భారత్, గ్రామీణ సర్వే పనులను త్వరగా నిర్వహించి పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని మండల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఈవో మకం రఘువరన్, మండల ప్రత్యేక అధికారి డి. సంజీవరావు, ఎంపీడీవో శంకర్ నాయక్, ఏపీవో వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

100 మంది పోలీసులతో సమానం : సీఐ

నవతెలంగాణ-గణపురం

ఒక్క సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానమని సిఐ వేణు చందర్ అన్నారు. సోమవారం మండలంలోని సీతారాంపురం గ్రామంలో ఎస్సై అభినవ్‌తో కలిసి సిసి కెమెరాలను ప్రారంభించి ఆయన మాట్లాడారు. సిసి కెమెరాలు ఏర్పాటుతో నేరాలను నియంత్రించవచ్చు అన్నారు. సీసీ కెమెరాలకు సహకరించిన గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామంచ భద్రయ్య, ఎంపీటీసీ మంద అశోక్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోలుసాని లక్ష్మీ నరసింగ రావు, గ్రామ శాఖ అధ్యక్షుడు వైనాల వెంకటేష్. మాజీ సర్పంచ్ గంధం ఓధాకర్, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కాళ్ల రంగయ్య. గోపాలమిత్ర సురేందర్, బీసీ సెల్ అధ్యక్షుడు గంధం విజేందర్, లక్ష్మీనారాయణ, నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.



మంత్రికి చైర్మన్ ఆహ్వానం

నవతెలంగాణ-మంగపేట

హేమాచల లక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ నెల 5న జరగనున్నస్వామి అమ్మవార్ల కళ్యాణానికి ప్రభుత్వం తరుపున పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించేందుకు హాజరుకావాలని మంత్రి యర్రబెల్లి దయాకర్‌రావును ఆహ్వానించినట్లు ఆలయ చైర్మన్ నూతులకంటి ముకుంధం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ తెలిపారు. సోమవారం హన్మకొండ జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బీ గెస్టు హౌజ్ లో మంత్రిని కలిసిన నాయకులు బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికలను అందజేశారు. వారి వెంట సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి, మల్లూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు సోయం ఈశ్వర్ తదితరులున్నారు.

గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడిగా రమేష్

నవతెలంగాణ-రేగొండ

గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడుగా రేగొండ గ్రామానికి చెందిన కరోబార్ ముష్క రమేష్‌ను సోమవారం గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం అందరు కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధానకార్యదర్శిగా కొత్తకొండ తిరుపతి కోశాధికారిగా సుంకరి రఘుపతి ఎన్నికయ్యారు. సందర్భంగా రమేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనను అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు అందరికీ ఆయన కతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో తమ సమస్యలపై ముందుండి పోరాడుతానని ఆయన అన్నారు. ఎన్నికలలో అన్ని గ్రామాల కారోబార్లు, సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ గా 'పూజరి సురేందర్ బాబు'

నవతెలంగాణ-మంగపేట

కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ గా మండలంలోని తిమ్మంపేటకు చెందిన ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడుగా ఉన్న సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పూజరి సురేందర్ బాబును నియమిస్తూ ములుగు ఎమ్మెల్యే సీతక్క సోమవారం ఉత్తర్వులిచ్చారు. సురేందర్ బాబు తండ్రి పూజరి లక్ష్మీనర్సయ్య సమితీ ప్రసిడెంట్ గా, మండల పార్టీ అద్యక్షుడుగా పార్టీకి ఎనలేని సేవలు అందించారు. తండ్రి బాటలోనే సురేందర్ బాబు సైతం కాంగ్రెస్ పార్టీలో 40 సంవత్సరాలు కొనసాగుతూ ఎన్నో పదవులను నిర్వహించారు. ఆయన సేవలను గుర్తించి వచ్చే సాదారణ ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేసేలా జిల్లా కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ భాద్యతలను అప్పగించినట్లు సీతక్క పేర్కొన్నారు. తనపై నమ్మకంతో పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ భాద్యతలను అప్పగించిన ఎమ్మెల్యే సీతక్కకు, రాష్ట్ర చైర్మన్ మధుయాష్కీ గౌడ్, రాష్ట్ర, జిల్లా, మండల పార్టీ నాయకులకు సురేందర్ బాబు కతజ్ఞతలు తెలిపారు.



అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక



తడిచిన ధాన్యాన్ని పరిశీలన

నవతెలంగాణ-గణపురం

మండలంలోని బస్వరాజుపల్లి, పరుశురాంపల్లి, జంగుపల్లి గ్రామాలలో అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని సొసైటీ చైర్మన్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి పరిశీలించారు. సోమవారం పంట నష్టపోయిన రైతుల వద్దకు వెళ్లి పరిశీలించి రైతులను ఓదార్చారు. ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి సహకారంతో రైతులకు నష్టపరిహారం వచ్చేలా కషి చేస్తానని హామీ ఇచ్చారు. గతంలో కురిసిన రాళ్ల వర్షంతో దెబ్బతిన్న పంటలకు పంట పరిహారం లిస్ట్ తయారైందని, రెండు మూడు రోజుల్లో నష్టపరిహారం రైతుల అకౌంట్‌లో పడతాయన్నారు.

కాటారం : కాటారం మండలంలోని శంకరంపల్లి, ధన్వాడ గ్రామాలలో తడిసిన వరి ధాన్యం కుప్పలను ఎంపీపీ పంతకాని సమ్మయ్య సోమవారం పరిశీలించారు. అకాల వర్షంతో ఆరబోసిన ధాన్యం తడిసి ముద్దాయి రైతులకు అపార నష్టం మిగిల్చిందన్నారు. భవనాలు కడుతూ ప్రారంభాల పేరుతో పబ్బం గడుపుతున్న అధికార పార్టీ నాయకులు వరి ,మిర్చి, మామిడి రైతులను ఆదుకోవడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. ఇద్దరు జడ్పీ చైర్మన్లు, మార్కెట్ కమిటీ, పిఎసిఎస్ చైర్మన్లు ఉండి కూడా రైతులను ఆదుకోకపోవడం బాధాకరమని అన్నారు. పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం అందించాలన్నారు. ఎంపీపీ సమ్మయ్య వెంట మహిళా మండల అధ్యక్షురాలు ఎంపీటీసీ జాడి మహేశ్వరి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీమల సందీప్, కుంభం రమేష్ రెడ్డి, అశోక్, మహేష్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

మల్హర్‌రావు : మండలంలో వరి పంట గింజ పాలు పోసుకొనే దశ నుండి కోతకు సిద్ధంగా వున్న దశలలో వుందిని మండల వ్యవసాయ అధికారి ముంజ మహేష్ సోమవారం తెలిపారు. ఆదివారం అర్ధరాత్రి కురిసిన అకాల వర్షాల కారణంగా మండలంలోని కొయ్యూరు, కొండంపేట, తాడిచేర్ల, రుద్రారం, వల్లెంకుంట, దబ్బగట్టు గ్రామాలలో సుమారుగా 550 ఎకరాల్లో పాక్షికంగా పంట నేల వాలడం గమనించడం జరిగిందన్నారు. వరి గింజలు మొలక రాకుండా మడులలోని నీరు తీసివేసి, 5 శాతం ఉప్పు ద్రావణాన్ని నేలపై వాలిన ప్రాంతంలో పిచికారి చేయాలని సూచించారు.

ఎర్రయ్యకు ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ -తాడ్వాయి

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ మంకిడి ఎర్రయ్య పెద్ద కుమారుడు మంకిడి ప్రదీప్ కిరణ్ మతి చెందగా సోమవారం డిడి ఎర్రయ్యను కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క పరామర్శించారు. మతి చెందిన మంకి డి ప్రదీప్ కిరణ్‌కు నివాళులు అర్పించారు. పిఎసిఎస్ డైరెక్టర్ లాలయ్య, మహిళా కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పోలేబోయిన సజన, యూత్ నాయకులు కోటి సతీష్, సర్పంచ్ నరసింహ స్వామి, ఐరన్ షాప్ సత్యం, చిరంజీవి, వీర బాబు, సాంబశివరావు పాల్గొన్నారు.

వేసవి వాలీబాల్ శిక్షణ ప్రారంభం

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్తు పాఠశాల గ్రౌండ్‌లో సోమవారం వాలిబాల్ శిక్షణ ప్రారంభమైంది. కోచ్ వెంకటేశ్వర్లు శిక్షణ ప్రారంభించారుజ 31 తేదీవరకు శిక్షణ ఇస్తామన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

'ప్రభుత్వమే కొనుగోలు చేయాలి'



నవతెలంగాణ-గోవిందరావుపేట

అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వాన్ని ఖరీదు చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అర్ సీతారాం నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కాంగ్రెస్ పార్టీ బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా సీతారాం నాయక్ మాట్లాడుతూ వర్షాల వల్ల నష్టపోయిన పంట నష్టాన్ని అంచనా వేసి నష్ట పరిహారం అందించాలని అన్నారు. వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలని ప్రారంభించి తడిసిన ప్రతి గింజను కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆరుగాలం పండించిన పంట వరదలో కొట్టుకు పోయేసరికి పంట పెట్టుబడికి తెచ్చిన అప్పులు కట్టలేని స్థితిలో రైతన్న ఉన్నాడని అన్నారు. రైతన్నను నష్ట పరిహారం అందించి ప్రభుత్వాలు ఆదుకోవాలన్నారు. గోవిందరావుపేట ఎఫ్‌సిఐ. ధాన్యం నిలువ చేసే స్థానాల్లో సరైన వసతులు లేక రైతులు ఎలాగోలా తెచ్చిన ధాన్యం కూడా వర్షం బారిన కాపాడలేకుండా ఉన్నాయని అన్నారు. వెంటనే వర్షపు నీరు నిల్వకుండా నేలను చదును చేసేందుకు అధికారులు తగిన నిధులు సమకూర్చి కనీస మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ రైతులకు అండగా పోరాటం చేయడానికి సిద్ధంగా ఉందన్నారు. కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల ప్రభాకర్, జిల్లా నాయకులు కణతల నాగేందర్ రావు, జెట్టి సోమయ్య, ఎంపీటీసీ గోపిదాసు ఏడుకొండలు, రామచంద్రపు వెంకటేశ్వర్ రావు, మద్దాలి నాగమణి, జంపాల చంద్రశేఖర్, నన్నెబొయిన కష్ణస్వామి, యాదగిరి మరియు రైతులు పాల్గొన్నారు.

రైతులు తీవ్రంగా నష్టపోయారు : అనంతరెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట

అకాల వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి యానాల అనంతరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో అకాల వర్షంతో నష్టపోయిన ధాన్యం రాశులను పార్టీ జిల్లా అధ్యక్షులు ధారావత్ దేవాతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అనంతరెడ్డి మాట్లాడుతూ రైతులకు కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం దారుణంగా వైఫల్యం చెందిందని అన్నారు. ధాన్యం రాశులపై కప్పుకు నేందుకు అవసరమైన టార్పాలిలను కూడా అందించలేని దుస్థితిలో ప్రభుత్వం కొనసాగుతోందని అన్నారు. మండలంలో కర్లపల్లి లక్ష్మీపురం తదితర ప్రాంతాల్లో రైతులు అధికంగా 1010 రకం సాగు చేయగా వడగళ్ల వానకు ధాన్యం రాలిపోయి కడగండ్లు మిగిలాయని అన్నారు. పంట నష్టం సర్వేలు రైతులకు నిరాశే మిగిలిందని అన్నారు. ప్రభుత్వం ఎకరానికి 50వేల రూపాయల పరిహారాన్ని సర్వే నిర్వహించి చెల్లించాలని చేశారు. పార్టీ మండల నాయకులు కంచర్ల కష్ణ ప్రసాద్, వసుల సమ్మయ్య, బానోతు గోపీచంద్ పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

నవతెలంగాణ-టేకుమట్ల

మండల కేంద్రంతోపాటు మండలంలోని గ్రామాలలో గతంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని యువజన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో అకాల వర్షాలతో కురిసిన పంటలను, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. అకాల వర్షాలతో పంటలు నష్టపోయి అల్లాడుతుంటే ఈ నియోజకవర్గ ఎమ్మెల్యేకు చీమ కుట్టినట్లు లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి వ్యవసాయ శాఖ అధికారులతో పంట నష్ట సర్వే చేయించి ఎకరాన 50 వేల రూపాయల నష్టపరిహారాన్ని అందించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అల్లం ఓదెలు, కౌడ గాని నవీన్, అచ్చే సంతోష్, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు యశ్వంత్, నాణ వేణి రాజు, జంగ మధుకర్, రాజు, రాజేష్, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి : ఎంపీపీ

నవతెలంగాణ-మల్హార్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్లతోపాటు మల్లారం, పెద్దతూండ్ల,కొయ్యుర్, కొండంపేట, వల్లేంకుంట, అన్‌సాన్‌పల్లి, చిన్నతూండ్ల, రుద్రారం గ్రామాల్లో ఆదివారం అర్ధరాత్రి కురిసిన అకాల ఈదురు గాలి,వర్షాలతో దెబ్బతిన్న వరి,మామిడి రైతులను ఆదుకోవాలని ఎంపిపి చింతలపల్లి మల్హార్ రావు కోరారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. అకాల వర్షాలు, ఈదురుగాలులతో మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో దెబ్బతిన్న వరి, మామిడి,ఇతర పంటలను రెవెన్యూ,వ్యవసాయ అధికారులతో వెంటనే సర్వేలు నిర్వహించాలన్నారు. నష్టపోయిన రైతులకు ఒక్కో ఎకరానికి రూ.50వేలు చొప్పున నష్టపరిహారం అందించాలని విజ్ఞప్తి చేశారు. తడిసిన,రంగుమారిన వరి ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేయాలన్నారు.

అన్నారం బ్యారేజ్ రైతులను ఆదుకోవాలి

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని మూడు రోజుల నుండి అకాల వర్షాల వల్ల పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని, అన్నారం బ్యారేజ్ కింది రైతులు కోలుకోలేని నష్టం వాటిల్లిందని, వెంటనే రైతులను ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, ఎంపీటీసీమంచినీళ్ల దుర్గయ్య, ఎస్సీ సెల్ మండలప్రధాన కార్యదర్శి కొండగొర్ల సంతోష్ డిమాండ్ చేశారు. సోమవారం సంబంధిత పంటలను పరిశీలించి వారు మాట్లాడారు. గత సంవత్సరం అధిక వర్షల వలన సరస్వతి బ్యారేజ్ బ్యాక్ వాటర్‌తో అన్నారం, చంద్రుపెల్లి, నాగపెల్లి, మద్దులపెల్లి, పల్గుల కుంట్లం పంటపొలాలు నాలుగు సార్లు నీటమునిగాయని అన్నారు. ప్రభుత్వానికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ఇప్పటివరకు ఒక్క ఎకరానికి కూడా నష్టపరిహారం అందించలేదన్నారు. అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టిన రైతులు అప్పులు తీర్చనికి ఊరుని విడిచిపెట్టి జీవనోపాధి కోసం పట్నం వెళ్లారన్నారు. మళ్లీ అప్పులు తెచ్చి ఏసంగి పంట వేయగా అకాల వర్షానికి పూర్తిగా నేలమట్టం అయ్యిందన్నారు. సరస్వతి బ్యారేజ్ క్రింది గ్రామాలకు వర్షకాలం బ్యారేజ్ బ్యాక్ వాటర్‌తో, ఏసంగి వడగాలులు అకాల వర్షంతో పంటలు దెబ్బ తినడం వల్ల రైతులకు వ్యవసాయం శాపంగా మారిందన్నారు. ప్రభుత్వం మాత్రం 4సార్లు మునిగిన పంటలకు నష్ట పరిహారం చెల్లించడంలో నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోందన్నారు. ఇప్పటికైనా వర్షకాలంలో సరస్వతి బ్యారేజ్ బ్యాక్ వాటర్ వలన నీటమునిగిన పంటలకు నష్ట పరిహారం చెల్లించాలని అన్నారు. దెబ్బ తిన్న పంటలకు ఎకరానికి రూ.50వేల నష్ట పరిహారం ఇచ్చి ఆదుకోవాలని కోరారు.



9గ్రామాల్లో స్వచ్ఛ సర్వేక్షన్

నవతెలంగాణ-మహాదేవపూర్

స్వచ్ఛ సర్వేక్షన్ 23 లో భాగంగా ఎంపికైన మహదేవపూర్ మండలంలోని తొమ్మిది గ్రామపంచాయతీలు పలుగుల, అన్నారం, బొమ్మపూర్, మద్దులపల్లి, కుదురుపల్లి, సూరారం, బెగుళూరు మరియు మహాదేవపూర్ గ్రామపంచాయతీలలో సోమవారం నుండి మే 20వ తేదీ వరకు స్వచ్ఛ సర్వేక్షన్ బృందం అధికారులతో సర్వే నిర్వహించనుంది. గ్రామపంచాయతీలో ఉన్న కుటుంబాలు ఎన్ని, వ్యక్తిగతం మరుగుదొడ్డి ఉన్నవారు ఎంతమంది, మరుగుదొడ్డి వాడుతున్నారా గృహాల్లో వాడిన నీరు ఇంకుడు గుంతకు మరలిస్తున్నారా, ఇంటిలోని తడి, పొడి చెత్తను సెగ్రిగేషన్ షెడ్‌కు తరలిస్తున్నారా, ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడి సెంటర్, ప్రభుత్వ కార్యాలయంలలో మరుగుదొడ్లు, మూత్రశాలలు ఉన్నయా, వాటిని వినియోగిస్తున్నారా, వైకుంఠ ధామం వినియోగిస్తున్నారా, తాగునీటి సౌకర్యాలు వంటి వివరాలపై సర్వే నిర్వహించనున్నారు. సోమవారం మహాదేవపూర్ గ్రామపంచాయతీలో సర్వే ప్రారంభించారు. మండల ప్రత్యేక అధికారి, జెడ్పీ సీఈఓ రఘువరన్ కూడా సర్వేలో పాల్గొననున్నారు. ఎంపీడీవో రవీంద్రనాథ్, ఎంపిఓ ప్రసాద్, ఏపిఎం రవీందర్, సిసి రవికుమార్, కార్యదర్శి రజినీకాంత్ రెడ్డి, నవాజుద్దీన్, రాజకుమార్ పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ -తాడ్వాయి

సీఎం కేసీఆర్ నూతన సచివాలయం ప్రారంభించిన సందర్భంగా పోడు భూముల పట్టాల ఫైల్ పై,కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ ఫైల్‌పై మొత్తం ఆరు రకాల ఫైల్స్ పై సంతకం చేసినందుకు సీఎం కెసిఆర్ చిత్రపటానికి సోమవారం వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ క్రమబద్ధీకరణ ఫైల్ పై సంతకం చేయడంతో 23 ఏళ్ల నిరీక్షణకు తెరపడిందన్నారు. పోడు వ్యవసాయం చేసుకుంటున్న ఆదివాసి గిరిజన రైతులకు సీఎం కేసీఆర్ వరం అన్నారు. మండల అధ్యక్షుడు దండగుల మల్లయ్య, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షురాలు గడ్డం అరుణ, సర్పంచ్లు నాగేశ్వరరావు, పుల్లూరి గౌరమ్మ, ఉప సర్పంచ్ అలేటి ఇంద్రసేనారెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు విక్రమ్, మహేష్, మహిళా నాయకురాలు నాగమ్మ, మాజీ మండల అధ్యక్షుడు బండారి చంద్రయ్య, జైపాల్ రెడ్డి, సతీష్, పూర్ణచందు, లక్ష్మణ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

బంజరలో ఘనంగా బొడ్రాయి బోనాలు

నవతెలంగాణ- తాడ్వాయి

మండలంలోని గంగారం గ్రామపంచాయతీ పరిధి బంజర ఎల్లాపూర్ గ్రామంలో సోమవారం బొడ్రాయి బోనాల పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. మొదట గ్రామ పెద్దమనిషి కొట్టెం సమ్మయ్య ఇంటి నుంచి బోనంతో ర్యాలీగా బొడ్రాయి వద్దకు చేరుకుని నైవేద్యాన్ని సమర్పించారు. గ్రామ పెద్దలు, మహిళలు, యూత్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కొట్టెం సమ్మయ్య, నాలి లక్ష్మయ్య, పూనెం బుచ్చయ్య, యూత్ నాయకులు పూనెం సంపత్ కుమార్, ఈ సం విజయ్, గుండెబోయిన రమేష్, స్వామి, లక్ష్మీనారాయణ, శంకర్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

పేకాట రాయుళ్ల అరెస్ట్, ఐదుగురుపై కేసు

నవతెలంగాణ-చిట్యాల


పేకాట స్థావరంపై దాడి చేసి ఐదుగురుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై గుర్రం కృష్ణప్రసాద్‌గౌడ్ తెలిపారు. మండలంలోని రామచంద్రపూర్ గ్రామ శివారులో సోమవారం వాహనాల తనిఖీ చేపట్టారు. రామచంద్రపురం గ్రామ శివారు గుట్టల్లో కొంతమంది పేకాట ఆడుతున్నట్లు సమాచారం మేరకు పేకాట స్థావరంపై దాడి చేసి సర్వపూర్, ముద్దాంపురం, మోరంచపల్లి గ్రామాలకు చెందిన బానోత్ నవీన్, గండికోట సాయి కుమార్, అంగోత్ రాములు,ఒద్నల సుధాకర్‌ల దగ్గర నుంచి 28 వేల నగదు,రెండు సెల్ ఫోన్లు, ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. పేకాట ఆడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏఎస్ఐ ఈశ్వరయ్య, కానిస్టేబుల్ సిద్దార్థ,లింగన్నలాల్ సింగ్ పాల్గొన్నారు.

28న బహిరంగ సభ : బత్తుల రవి

నవతెలంగాణ-గణపురం

ఈనెల 28న నిర్వహించే జిల్లా వడ్డెర సంఘం బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తుల రవి విజ్ఞప్తి చేశారు. సోమవారం మే డే సందర్భంగా గణపురం వడ్డెర సంఘం అధ్యక్షులు శివరాత్రి సారయ్య ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని వడ్డెర భవన్ ప్రాంగణంలో సమావేశం నిర్వహించి జెండా ఆవిష్కరించి ఘనంగా వేడుకలు నిర్వహించారు. 28న భూపాలపల్లిలో నిర్వహించే బహిరంగ సభకు వడ్డెరలు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా వడ్డెర సంఘం మహిళా అధ్యక్షురాలు దేవాంగుల మంజుల నియోజకవర్గం అధ్యక్షులు గంధం రవి గణపురం గ్రామ శాఖ అధ్యక్షులు దండగుల రవి తదితరులు పాల్గొన్నారు.





మంత్రి దయాకరరావు కలిసిన బీఆర్ఎస్ శ్రేణులు

నవతెలంగాణ-లింగాలఘనపురం



పంచాయతీ రాజ్ శాఖ, మంత్రి ఎర్రబెల్లి దయాకరరావును ఎమ్మెల్యే రాజయ్య ఆధ్వర్యంలో సోమవారం బీఆర్ఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. కలిసిన వారిలో జిల్లా చైర్మన్ సంపత్ రెడ్డి, జిల్లా దిశ కమిటీ సభ్యురాలు భాగ్యలక్ష్మి, సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షుడు గణపతి, వర్కింగ్ కమిటీ చైర్మన్ నాగేందర్, మార్కెట్ డైరెక్టర్ ఆంజనేయులు, గంగాధర్ తదితరులు ఉన్నారు.

అనాథ విద్యార్థులకు పంచాయతీ కార్యదర్శి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని పెద్దతండా (కె) గ్రామ పంచాయతీకి చెందిన బానోతు స్వర్ణ, మురళి దంపతులు క్షణికావేశంతో గత ఆరు నెలల క్రితం ఆత్మహత్య చేసుకోగా ఇద్దరూ కూతుళ్ళతోపాటు ఒక కుమారుడు అనాథలయ్యారు. వారిని ఆదుకునేందుకు స్టేషన్‌గన్‌పూర్ మండలం కోమటి గూడెం పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న లాకావత్ సంతోష్ ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని సోమవారం అందజేశారు. ఆర్థిక సహాయం చేయడం పట్ల గ్రామస్తులు సంతోష్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు లావుడియా తిరుపతి నాయక్, సభ్యులు లావుడియా శ్రీను నాయక్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ లావుడియా దేవా నాయక్, బీఆర్ఎస్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు ధారావత్ యాకూబ్ నాయక్, సేవాలాల్ ఆలయ నిర్మాణ కమిటీ యూత్ అధ్యక్షులు లావుడియా దేవేందర్ నాయక్‌లు పాల్గొన్నారు.



ఘనంగా ఎమ్మెల్యే హరిప్రియ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-బయ్యారం

ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ జన్మదినం సందర్భంగా మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మండల వైస్ ఎంపీపీ తాత గణేష్ ఆధ్వర్యంలో మండలంలో భారీ కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జన్మదిన వేడుక సందర్భంగా ఎమ్మెల్యే హరిప్రియ, హరిసింగ్‌లను భారీ గజమాలతో, శాలువాతో సత్కబరించి బహుమతిని అందజేసి ఘనంగా శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చేపూరి మౌనిక, పిఎసిఎస్ వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ, రైతుబంధు మండల అధ్యక్షులు రేఖ ఉప్పలయ్య, బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు భానోత్ లక్ష్మణ్ నాయక్, ఉపాధ్యక్షులు రేపాకుల వెంకన్న, ఆత్మ కమిటీ సభ్యులు ఏనుగుల ఐలయ్య, మండల ఉపాధ్యక్షులు మురళీకృష్ణ, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు ఇస్లావత్ వీరన్న, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చెరుకుపల్లి రవి, నాయకులు, మండల బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

బాలాజీపేటలో ఘనంగా వేడుకలు...

మండలంలోని బాలాజీపేట,గౌరారం గ్రామపంచాయతీ పరిధిలో బీఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బత్తిని రామమూర్తిగౌడ్, సొసైటీ వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఇల్లందు శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్ జన్మదిన వేడుకలకు కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచుకొని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తంగళ్ళపల్లి వీరభద్రం, వార్డు సభ్యులు నిమ్మరబోయిన వెంకన్న, మండల నాయకులు ఈడబోయిన వీరబాబు, బైగల్ల శ్రీనివాస్, లాకావత్ మక్కు, శ్రీనివాస్, మురళి, ఏకాంబరం, నరేష్, లక్ష్మ, రవి తదితరులు పాల్గొన్నారు.

గార్ల : ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని జయశంకర్ విగ్రహం ఎదుట సోమవారం బీఆర్ఎస్ పార్టీ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో కేక్ కట్ చేసి ఎమ్మెల్యే హరిప్రియ నాయక్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్థానిక కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రంలోని రోగులకు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ చేతులు మీదుగా పండ్లు, పాలు, బ్రెడ్‌లను పంపిణీ చేసి పలు దేవాలయాలలో హరిప్రియ నాయక్ పేరుతో పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్ నాయక్, కార్యదర్శి పానుగంటి రాధాకృష్ణ, ఎంపిపి మూడ్ శివాజీ చౌహాన్,సర్పంచ్ అజ్మీర బన్సీలాల్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు శీలంశెట్టి రమేష్, కోఆప్షన్ సభ్యులు ఎండి ఖదీర్ బాబా, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు భూక్య మోతీలాల్, సర్పంచ్‌లు రత్నావత్ శంకర్, నాయకులు ఎస్.నరసింహ, పి.వీరారెడ్డి, బీరవెల్లి లక్ష్మారెడ్డి, ఎల్.ఉమేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.


పేద కుటుంబాలను ఆదుకోవడమే లక్ష్యం : రవీందర్

నవతెలంగాణ-పాలకుర్తి

పేద కుటుంబాలను ఆదుకోవడమే లక్ష్యమని మహాత్మహెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంట రవీందర్ అన్నారు. మండలంలోని శాతాపురం గ్రామానికి చెందిన బీరెల్లి అనూష ఇటీవలే మృతి చెందడంతో సోమవారం మహాత్మ హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో గంట రవీందర్ మృతురాలి కుటుంబ సభ్యులు బీరెల్లి ముత్తయ్య, బీరెల్లి నరసయ్యలకు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనూష మృతి చెందడం బాధాకరమన్నారు. పేద, అనాథ కుటుంబాలకు సేవ చేసే దృక్పథాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని సూచించారు. డాక్టర్ చుక్కారామయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని గూడూరు మాజీ సర్పంచ్ మాచర్ల పుల్లయ్య మృతురాలి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మహాత్మ హెల్పింగ్ హాండ్స్ సభ్యులు, చెన్నూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పోతుగంటి నరసయ్య, వావిలాల ప్రాథమిక పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ కూనబోయిన కుమార్, షీలా లింగయ్య, గుగులోతు దేవోజి, బీరెల్లి రవి వర్మ, తొర్రూరు సొసైటీ డైరెక్టర్ పసులాది నాగరాజు, బీరెల్లి కిష్టయ్య, బీరెల్లి శ్రీనివాస్, దండు రామచంద్రం పాల్గొన్నారు.

సమ్మర్ క్యాంపును సద్వినియోగం : డీడీ సత్యవతి

నవతెలంగాణ-మహబూబాబాద్



తెలంగాణ ప్రభుత్వం, గిరిజన సంక్షేమ శాఖ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఏటూరు నాగారం ప్రాజెక్టు అధికారి ఆదేశాల మేరకు మానుకోటలోని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల ఏర్పాటు చేసిన సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని గిరిజన సంక్షేమ శాఖ ఇన్చార్జి డిప్యూటీ డైరెక్టర్ సత్యవతి తెలిపారు. సోమవారం మానుకోటలో గుర్రైన సంక్షేమ వసతి గృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు.ఉమ్మడి వరంగల్ జిల్లాలోని గిరిజన సంక్షేమ వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలలో ఉండేటటువంటి బాలురకు వివిధ రకాల నైపుణ్యాలను పెంపొందించుకొనుటకు సమ్మర్ సమ్మిట్-2023 క్యాంపును గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాల మహబూబాబాద్‌లో ఏర్పాటు చేయడమైనది తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మహబూబాబాద్ వరంగల్ హనుమకొండ, జనగాం, జయశంకర్ భూపాలపల్లి,ములుగు జిల్లాల నుండి పాఠశాల నుండి ఎంపిక చేయబడిన వంద మంది విద్యార్థులకు సమ్మర్ సమ్మిట్ 2023 క్యాంపును ఏర్పాటు చేయడమైనది అని తెలిపారు. ఈ క్యాంప్‌లో కంప్యూటర్ స్పోకెన్ ఇంగ్లీష్, ఆర్ట్ క్రాఫ్ట్, డాన్స్ సాంగ్స్ కల్చరల్ ఆక్టివిటీస్ గేమ్స్ స్పోర్ట్స్ యోగ శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.విద్యార్థులందరూ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని చెప్పారు. గిరిజన సంక్షేమ శాఖ జిల్లా ఏసీఎమ్ఓ మాట్లాడుతూ ఆహ్లాదకరమైన వాతావరణాన్ని పెంపొందించి వారికి నైపుణ్యాలను పెంపొందించుకొనుటకుచక్కటి అవకాశాన్ని కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడ ఏటిడిఓ భాస్కర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు క్యాంప్ ఇంచార్జ్ బానోత్ కిషన్ నాయక్, ఫిజికల్ డైరెక్టర్ కొట్టం శంకర్, కంప్యూటర్ కోర్స్ కోఆర్డినేటర్ బానోట్ నరేష్ నాయక్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం

నవతెలంగాణ-నెల్లికుదురు

జిల్లా యువజన, క్రీడా శాఖ ఆధ్వర్యంలో మండలంలోని రాజుల కొత్తపల్లి గ్రామం నందు వేసవి శిక్షణ శిబిరం కబడ్డీ అథ్లెటిక్స్ కార్యక్రమాన్ని ఎంపీటీసీ గోవర్ధన్‌తో కలిసి సోమవారం ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి కాలంలో విద్యార్థులు విచ్చలవిడిగా తిరగకుండా ఉండేందుకు వారి క్రీడల పై పట్టు సాధించేందుకు జిల్లా యువజన మరి క్రీడా శాఖ ఆధ్వర్యంలో నెల్లికుదురు మండలంలోని రాజుల కొత్తపెల్లి గ్రామానికి కాబట్టి అథ్లెటిక్స్ శిక్షణ శిబిరాన్ని నిర్వహించడం సంతోషకరమన్నారు. ఈ శిక్షణ శిబిరంలో 14 సంవత్సరాల బాలబాలికలు పాల్గొనాలని రాజుల కొత్తపల్లి వ్యాయామ ఉపాధ్యాయులు మహమ్మద్ ఇమామ్ తెలిపారు. ఈ శిక్షణ శిబిరం మే 1 నుండి మే 31 వరకు నెల రోజులపాటు జరగనుంది. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ అంజయ్య, ప్రధానో ఉపాధ్యాయులు శేషు కుమార్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బీఎస్పీ తెలంగాణ భరోసా సభ గోడపత్రిక ఆవిష్కరణ

నవతెలంగాణ-బయ్యారం



అసమానతల, అణచివేతల దొరల పాలన నుండి విముక్తి, బహుజన రాజ్యాధికారం కొరకు తెలంగాణ భరోసా సభ మే 7వ తారీఖున నిర్వహించనున్న సభ గోడపత్రికలను సోమవారం మండల కేంద్రంలో మండల అధ్యక్షులు కొత్త వినయ్ బాబు ఆధ్వర్యంలో ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షులు బాదావత్ ప్రతాప్ చేతుల మీదుగా గోడ పత్రికలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది బహుజనుల ఆత్మగౌరవ సభ అని అన్నారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చిప్పలపల్లి శ్రీనివాసరావు, మండల నాయకులు బచ్చలి సాయి కుమార్, గునిగంటి నరేష్, టీఎస్ ఎమ్మార్పీఎస్ మండల నాయకులు నెమలి రఘు, సాయి, కంపాటి నరేష్, రామ్ ప్రసాద్, వాసు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల హక్కుల సాధనకై రాజీలేని పోరాటాలు








నవతెలంగాణ-తరిగొప్పుల

కార్మికుల హక్కుల సాధనకై ఎర్రజెండా ఆధ్వర్యంలో రాజీలేని పోరాటాలను నిర్వహించేందుకు ఎల్లవేళలా సంసిద్ధంగా ఉంటామని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్య చందు నాయక్ అన్నారు. మే డేను పురస్కరించుకొని మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో హమాలి సంఘం పోతారం, అబ్దుల్ నాగరం, నర్సాపూర్, అంకుష పురం, అక్కరాజుపల్లిలో సీపీఎం, హమాలీ కార్మికులు, గ్రామ పంచాయతీ కార్మికులు సీపీఎం, సిఐటియు జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా భూక్య చందునాయక్ మాట్లాడుతూ ఎనిమిది గంటల పని దినం, శ్రామిక వర్గ హక్కులను సాధించడం కోసం పోరాటం చేసి ప్రాణాలర్పించిన చికాగో అమర వీరుల త్యాగ దినమే మేడే అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు పాండ్యాల అంజయ్య, గ్రామ పంచాయతీ యూనియన్ జిల్లా కార్యదర్శి నారోజు రామచంద్రం, సుంకు రాజు, సీనియర్ నాయకులు చింతల బుచ్చయ్య, హమాలి సంఘం అధ్యక్షుడు చింతల యోహాన్, నీలా రమేష్, నీళ్ల కుమార్, గుంటి రాజు, బెల్లంకొండ వెంకటయ్య, యాటల శ్రీనివాస్, రాజబోయిన శీను, రాజు, మేక కోటి, సమ్మయ్య, రవి, నరసింహులు హమాలి కార్మికులు గ్రామ పంచాయతీ కార్మికులు పెద్ద ఎత్తున అన్ని గ్రామాలలో జెండా ఆవిష్కరణల కార్యక్రమంలో పాల్గొన్నారు.

బచ్చన్నపేట : సోమవారం మండల కేంద్రంలో సిపిఎం, సిఐటియు గ్రామపంచాయతీ, హమాలి, ఆటో యూనియన్లతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో మేడే ఉత్సవాలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు గొల్లపల్లి బాపురెడ్డి సిఐటియు మండల కార్యదర్శి అన్నబోయిన రాజులు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఎనిమిది సంవత్సరాల కాలంలో కార్మికుల హక్కులను హరించి వేస్తున్నారని రాబోయే కాలంలో కార్మికులు హక్కుల కోసం సంఘటితంగ కార్మికుల హక్కుల కోసం కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక కార్మిక వ్యతిరేక విధానాలకు పెద్ద ఎత్తున కార్మికులు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విన్నలాపురం ఎల్లయ్య, రావుల రవీందర్ రెడ్డి, అన్నబోయిన శ్రీనివాసు, కళ్లెం శైలజ, ఎడబోయిన రవీందర్ రెడ్డి, కాగిత శ్రీనివాసు, బండకింది బాల నారాయణ,తాడూరి వెంకటమ్మ, తాడెం రాములు, సుధాకర్, జెర్రిపోతుల రవి, రామగల్ అశోక్, కంత్రి ఐలయ్య, మహంకాళి జనార్దన్, బుర్రి సుధాకర్, గోదాల బాలరాజు, లింగం, హమాలీ సంఘం నాయకులు లక్ష్మణ్, గ్రామపంచాయతీ నాయకులు దయాకర్ వివిధ కార్మిక సంఘాలు పాల్గొన్నాయి.

జఫర్‌గడ్ : మండలంలోని ఆయా గ్రామాలలో సిఐటియు, సిపిఎం ఆధ్వర్యంలో ప్రపంచ కార్మిక దినోత్సవ మేడే వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాలలో సిపిఎం ఆధ్వర్యంలో 15 సెంటర్లలో, సిఐటియు ఆధ్వర్యంలో 24 సెంటర్లు ఎర్రజెండాలను ఆవిష్కరించడం జరిగింది. కార్మికులు వీధుల గుండా ర్యాలీలు నిర్వహించి, జెండాలను ఆవిష్కరించడం జరిగింది. వారు మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు నాయకులు మేడే ఆవశ్యకతను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకోవాలన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై చైతన్యం నింపాలన్నారు. కార్యక్రమంలో రాపర్తి సోమయ్య పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, కాట సుధాకర్ పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు, గుండెబోయిన రాజు పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు, నక్క యాకయ్య పార్టీ మండల కమిటీ సభ్యులు, వడ్లకొండ సుధాకర్, ఎస్.కె ఇక్బాల్ ,నల్ల తీగల శ్రీనివాస్, సిద్ధంసోమయ్య, తాటికాయల వెంకటయ్య, ఆకుల సారంగం, ఆకుల బలరాం, జంపయ్య, రామచంద్ర, సురేందర్, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కేసముద్రం రూరల్ : మేడేను స్ఫూర్తిగా తీసుకొని కార్మిక చట్టాల పరిరక్షణకై ఉద్యమించాలని ఏఐటీయూసీ మండల కార్యదర్శి మంద భాస్కర్, సిపిఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్‌లు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏఐటీయూసీ, సిపిఐ ఆధ్వర్యంలో మేడేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంద భాస్కర్, చొప్పరి శేఖర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు, బడ పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అనుకూలమైన విధానాలను తీసుకొచ్చి కార్మిక వర్గాన్ని, దేశాన్ని దోచుకుంటుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో దల్వాయి కిషన్ రావు, శ్రీనివాస్, నరముల యాకయ్య, పిన్నోజు బాలా చారి, జన్ను రాజేందర్, వెంకన్న,రాజు, నల్గొండ వెంకన్న, బండారు వెంకన్న, జిలాని, వేల్పుగొండ ఏలియా, పట్ల సుధాకర్, గూడెల్లి రాజు, లింగాల శ్రీను, నరేష్, మౌలానా, రమేష్, చంద్రయ్య, వెంకన్న, హుస్సేన్, ఉప్పలయ్య, రవి, హుస్సేన్, వెంకన్న పాల్గొన్నారు.

నెల్లికుదురు : మండల కేంద్రంలోని సిపిఐ మండల కార్యదర్శి వరిపల్లి వెంకన్న సిపిఎం మండల కార్యదర్శి పెరుమాండ్ల తిలక్ బాబు సీఐటీయూ మండల కార్యదర్శి ఈసంపల్లి సైదులు ఏఐయుటిసి ఐఎఫ్టియు నాయకులు బండపల్లి వెంకటేశ్వర్లు భవననిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు దుబ్బాక వెంకన్న తాపే సంఘం పెయింటర్ యూనియన్ మండల అసోసియేషన్ల సంఘం మండల అధ్యక్షుడు వడ్లకొండ యాకన్న బైకు మెకానిక్ల సంఘం అధ్యక్షులు మియాపూర్ రాధాకృష్ణ, అంగన్వాడి కార్యకర్తలు ఆశలు వివోఏలు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు నిర్వహించారు. సోమవారం జెండాలను ఆవిష్కరించి మాట్లాడారు. కార్మికుల హక్కుల కోసం ఎన్నో రోజులు పోరాటాలు చేస్తున్న క్రమంలో శ్రమను దోపిడీ చేసుకుంటున్నారని ఎదురు పోరాడి కొంతమంది బలైపోయారని అమరవీరుల ఆశయాల సాధన కోసమే ఈ జెండాల ఆవిష్కరిస్తున్నామని అన్నారు. కార్మికులు కర్షకులు ఏకమై మన శ్రమ దోపిడీని చేసుకుంటున్నా వారిపై తిరగబడితే పేదవాడి బ్రతుకులు మారుతున్నాయని అన్నారు.ఈకార్యక్రమంలో వరిపల్లి శ్రీను, అలవాల మల్లేష్, బొల్లం ఎల్లయ్య, రంగన్న, ఇరుగు అనిల్, టీచర్లు, ఆశ వర్కరు, కార్మిక నాయకులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ : జిల్లా కేంద్రంలో మేడేను పురస్కరించుకొని సిఐటియు ఆధ్వర్యంలో 21 సెంటర్లలో ఎర్రజెండాలను ఎగురవేశారు ఈ సందర్భంగా వివిధ సెంటర్లలో జరిగిన సభలలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు, పట్టణ కన్వీనర్ కుమ్మరికుంట్ల నాగన్నలు మాట్లాడుతూ ఎర్రజెండా నాయకత్వంలో నాడు కార్మికులు కర్షకులు ఎన్నో హక్కులను సాధించుకుంటే నేడు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఆ కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మికుల హక్కులను కాల రాసిందన్నారు. ఈ కార్యక్రమంలో వాసం దుర్గారావు, బానోత్ శంకర్, కోటేశ్వరరావు,గొడుగు గుట్టయ్య జనార్దన్, బాలు, నాగమ్మ శ్రీనివాస్, రవి, బత్తుల వెంకన్న, ముత్తయ్య, చందు, నాగన్న, వీరబాబు, కంపల్లి శ్రీనివాస్, సముద్రాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం జిల్లా అధ్యక్షులు చుంచు శ్రీశైలం అధ్యక్షతన స్థానిక టీపీటీఎఫ్ జిల్లా కార్యాలయంలో జరిగింది. టిపిటిఎఫ్ సీనియర్ కార్యకర్తలు బి రాజు, బి.అంజయ్య జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర కార్యదర్శి సిద్దోజు కవిత మాట్లాడుతూ హక్కుల సాధన కోసం మనం చేసే పోరాటాలు ప్రతి ఒక్కరి ప్రజాస్వామ్య హక్కు అని, వాటిని అణచడానికి ప్రభుత్వాలు చేసే ప్రతి దాడులను తిప్పికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పులి చింత. విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బలాస్టి. రమేష్, జిల్లా కార్యదర్శి చీకటి ఉపేందర్, మహబూబాబాద్ మండల అధ్యక్షులు రాచకొండ. ఉపేందర్, కురవి మండల బాధ్యులు మధుసూదన్, నెల్లికుదురు మండల ప్రధాన కార్యదర్శి ఎస్ శ్రీనివాస్,ఏ.గోవర్ధన్, బి.శంకర్, ఏ.రవి, బి.సరిరాం, వి.బాలచందర్, జి.కార్తీక్, డి.వీరన్న, డి.నరేష్ పాల్గొన్నారు.

పెద్దవంగర : ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఐఎన్టీయూసీ, ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం, భారత కార్మిక సంఘాల సమాఖ్య, భవన నిర్మాణ కార్మికుల సంఘాల ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా వాడవాడనా ఎర్రజెండాలు రెపరెపలాడాయి. విద్యుత్ శాఖ ఐఎన్టీయూసీ డివిజన్ అధ్యక్షుడు ఎస్కే పాషా, భారత కార్మిక సంఘాల సమాఖ్య సబ్ డివిజన్ కార్యదర్శి చింత నవీన్, ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు కాషోజు నరసింహా చారి, భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షుడు ఈదురు శ్రీను కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని జెండాల ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఐఎన్టీయూసీ డివిజన్ ప్రధాన కార్యదర్శి వీర సోములు, యాకూబ్ రెడ్డి, ఎల్లా స్వామి, లక్ష్మయ్య కోటిలింగం, పూర్ణ, కార్మిక సంఘాల నాయకులు చెరుకు సోమయ్య, ధర్మారపు వెంకన్న, చిలుక శంకర్, చిలుక మధుసూదన్, సుంకరి రమేష్ సుంకరి శ్రీనివాస్, యాకయ్య ఎల్లయ్య రమేష్ మహేష్, సంపత్, లక్ష్మీనారాయణ, మహమ్మద్ సత్తార్, చింత మహేందర్, చింత వెంకటసోములు, గద్దల సుధాకర్, కొండ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

చిన్నగూడూరు : మండల కేంద్రంతో పాటు గుండం రాజుపల్లి ఆయా గ్రామాలలో సోమవారం మేడే వేడుకలను కార్మికులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అల్వాల వీరయ్య, జిల్లా కమిటీ సభ్యులు గునిగంటి మోహన్ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో వీరయ్య, లింగన్న, సుధాకర్ పాల్గొన్నారు.

గార్ల : ప్రపంచ కార్మికుల దినోత్సవ వేడుకలను సిపిఐ, న్యూడెమోక్రసి పార్టీల అధ్వర్యంలో సోమవారం వేరు వేరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్, ఎన్‌డి మండల కార్యదర్శులు ప్రధాన సెంటర్లలో జెండాలను ఎగురవేశారు. అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ కార్మిక, కర్షక హక్కులను కాల రాస్తూ పాలన సాగిస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికలలో గుణపాఠం చెప్పాలని అన్నారు. పోరాడి సాధించిన హక్కుల ను మేడే పోరాడ స్ఫూర్తితో ఉద్యమించి భావితరాలకు అందించాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఎన్‌డి అధ్వర్యంలో ద్విచక్ర వాహనాల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, ఎన్‌డి పార్టీల నాయకులు జె.వెంకన్న, యం.లోకేష్, సిహెచ్. గణేష్, వీరభద్రం, మనోహర్, మద్దివంచ గ్రామంలో జరిగిన మేడే ఉత్సవాలలో సర్పంచ్ కుసిని బాబురావు, భద్రయ్య, మహేష్ ఉన్నారు.

కొడకండ్ల : మేడే వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రంలో తాపీ మేస్త్రీలు హమాలీ కార్మికులతో పాటు వివిధ రంగాలకు చెందిన కార్మికులు జెండా ఎగురవేసి మేడే వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా రంగాలకు సంబంధించిన కార్మికులు పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్ : కార్మిక,కర్షక హక్కుల్ని కాలరాస్తున్న మోడీ ప్రభుత్వపు, ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రభుత్వంపై పోరాడాలని సీపీఎం మండల కార్యదర్శి మునిగెల రమేష్ పిలుపు నిచ్చారు. సోమవారం మేడేను పురస్కరించుకొని స్థానిక బస్టాండ్ వద్ద సిపిఎం, సీఐటీయూ మండల కమిటీ ఆధ్వర్యంలో సీపీఎం, సీఐటీయూ జెండాను సీఐటీయూ నాయకులు కొడేపాక యాకయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు శాఖా కార్యదర్శులు పోలాసు పరమేష్, వంగపండ్ల సోమయ్య, తొడెంగల ఐలయ్య, మునిగాల సమ్మయ్య, బాబు, శాతాపురం రవి, రాజు, అశోక్, యాదగిరి, సాంబరాజు, భాస్కర్, కార్మికులు పాల్గొన్నారు.

చాగల్లులో మేడే వేడుకలు...

మేడేను పురస్కరించుకుని సోమవారం మండలంలోని పలుగ్రామాల్లో కార్మికులు వేడుకలు ఘనంగా నిర్వహించారు .చాగల్లు గ్రామంలో భవన నిర్మాణ కార్మిక సంఘం గౌరవాధ్యక్షుడు అన్నెపు యాకయ్య ఆధ్వర్యంలో కార్మికులంతా గ్రామంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.అనంతరం భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు పొన్న సాయిలు సంఘం జెండానుఆవిష్కరించారు. ఈ సందర్భంగా సాయిలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భద్రత లేని భవన నిర్మాణ కార్మికుల జీవితాలకు భీమా పథకం అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పోగుల సారంగపాణి,సంఘం ఉపాధ్యక్షులు అన్నెపు సమ్మయ్య,ప్రధాన కార్యదర్శి చేపూరి సురేష్, సహాయ కార్యదర్శి మడికంటి వెంకటేష్, కోశాధికారి అన్నెపు అనిల్, కార్యవర్గ సభ్యులు అన్నెపు ప్రవీణ్,బూర్ల సాయి,శెట్టి నాగరాజు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో...

నాయకులు ఎండి రహమతుల్లా, చింత జగదీష్ అధ్యక్షతన మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ మేరకు మండల కార్యదర్శి తోట రమేష్ పార్టీ జెండా ఆవిష్కరించి మాట్లాడారు. మోడీ హటావో దేశ్ కో బచావో నినాదంతో దేశ వ్యాప్తంగా మోడీ పాలనపై వ్యతిరేక విధానాలపై పోరాడాలని పిలుపు నిచ్చారు. ఇప్పటికైనా ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బిజెపి తీరు మార్చుకోవాలని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పి. సుగుణమ్మ, జనార్దన్, జే రమేష్, రాజు, యాదగిరి, సాయిలు, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ మహ్మద్ యూనస్, అజయ్ పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో...

మండల కార్యాలయం ఎదుట మేడే సందర్భంగా మండల అధ్యక్షుడు మొలుగూరి సోమన్న జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి బాలుగుల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి రాపాక యాదగిరి,మండల కోశాధికారి పాలడుగు యాదగిరి, మండల ముఖ్య సలహాదారులు అయ్యవారి రామన్న, చింత మొగులయ్య మండల ఉపాధ్యక్షులు పులిగిల్ల శోభన్ బాబు, ఎర్రబెల్లి శేఖర్, మానుపాటి బుగ్గయ్య, మేడ యాకయ్య పాల్గొన్నారు.

పటేల్ గూడెం గుడిసెవాసుల మేడే ఉత్సవాలు...

లింగాలఘనపురం : మండలంలోని పటేల్ గూడెం గుడిసె వాసుల సోమవారం మేడే దినోత్సవం సందర్భంగా పార్టీ జెండా జనగామ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు సింగారపు రమేష్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులంతా ఐక్యమత్యంగా ఉద్యమస్తే ఏదైనా సాదించవచ్చునని అన్నారు. ఈకార్యక్రమంలో భారీ సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

రఘునాథపల్లి : కార్మికుల హక్కులను కాలరాస్తున్న మోడీ ప్రభుత్వం పై ఐక్యంగా పోరాడాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పొదల నాగరాజు అన్నారు. మేడే సందర్భంగా మండల కమిటీ ఆధ్వర్యంలో వివిధ గ్రామాలు తిరిగి సిపిఎం సిఐటియు జెండాలు ఆయా గ్రామాలకు సంబంధించిన శాఖా కార్యదర్శులచే జెండా ఆవిష్కరణలు జరిగింది. రఘునాథపల్లి మండల సెంటర్లో మండల కార్యదర్శి గంగాపురం మహేందర్ జెండా ఆవిష్కరించగా జిల్లా కమిటీ సభ్యులు పాల్గొని మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు నాయకులు మేడే ఆవశ్యకతను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వారుఅన్నారు.ఈ కార్యక్రమంలో భీమగోని చంద్రయ్య, మండల కమిటీ సభ్యులు సులిగల రవి, కడారి ఆంజనేయులు, ఇంజ వెంకటస్వామి, కడారి ఐలయ్య, బైరగోని బాలయ్య, గోలను చక్రపాణి, పోషబోయిన అంజయ్య, మొక్కెర నాగరాజు, నాల్కపల్లి దావీద్, పసుల డానియల్, తాళ్లపల్లి కుమార్, వేల్పుల బుచ్చయ్య, సందపాక పోశయ్య, దొరగొల్ల యాదగిరి, కొత్తూరు స్వరూప, సంఖ్య రామ్, నాగేష్, మీసాలగండ్ల నరసయ్య, కుక్కల కుమార్, సాగ మహేందర్, చాతర్ల నరసింహులు, కుమ్మరికుంట్ల దాసు, బత్తిని బిక్షపతి, యాదగిరి, నరసింహులు, ముక్క సిద్దులు, షాగా కృష్ణ, మద్దూరి యాదగిరి, మల్లంపల్లి నుండి తాళ్ల పెల్లి దావీద్ గుర్రం స్వప్నకర్ చల్లపల్లి యాకలక్ష్మి, కడారి యాదగిరి పాల్గొన్నారు.








తొర్రూరు : ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే స్ఫూర్తితో కార్మిక చట్టాల పరిరక్షణకై, పాలకవర్గాల కార్మిక వ్యతిరేక విధానాలపై సమరశీల ఉద్యమాలు నిర్వహించాలని సిఐటియు జిల్లా నాయకులు బొల్లం అశోక్ పిలుపు నిచ్చారు. మేడే ఉత్సవాలను మండల కేంద్రంలో సిపిఎం, సిఐటియుల ఆధ్వర్యంలో మండలంలో 10 గ్రామాల్లో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా మండల పార్టీ కార్యాలయం దగ్గర, మున్సిపాలిటీ కార్యాలయం ముందు, కంటయపాలెం రోడ్డు లో, ఎస్బిఐ బ్యాంకు ముందు, అన్నారం రోడ్డు దగ్గర, గెస్ట్ హౌస్ నందు జెండా ఎగురవేశారు. ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బొల్లం అశోక్, సిపిఎం మండల కార్యదర్శి ఎండి యాకుబ్, సిఐటియు మండల కార్యదర్శి జమ్ముల శ్రీనులు మాట్లాడుతూ కార్మిక చట్టాలను తీసేసి లేబర్ కోర్డుగా విభజించినటువంటి బిజెపి కుట్రలను ఎండగట్టాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు సోమిరెడ్డి, మార్క సాంబయ్య, జంజిరాల శంకర్, బోర స్వామి, దొనక దర్గయ్య, గుద్దేటి సాయి మల్లు, ధరావత్ యాకన్నలు పార్టీ జెండాలు ఆవిష్కరించారు. మార్బుల్ వర్కర్స్ యూనియన్ జెండాను అధ్యక్షులు వెంకట్రాం నరసయ్య,పెయింటర్స్ వర్కర్ యూనియన్ అధ్యక్షులు మంగళపల్లి నాగరాజు, మార్బుల్ వర్కర్స్, హాస్పిటల్ వర్కర్స్ యూనియన్ జెండాను వల్లపు అశోక్‌లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తిమ్మడి రవి, కొమ్మనబోయిన యాకయ్య, భాస్కర్, జితేందర్ రెడ్డి, తప్పెట్ల వెంకన్న, కొమ్ము దేవేందర్, పండితు, గని, జలీల్, మహేష్, సతీష్,సైదులు, రామ్ లక్ష్మణ్ భవన నిర్మాణ కార్మిక సంఘం జెండాను సంఘం అధ్యక్షులు నాలం బాలరాజు ఆవిష్కరించారు. ప్రవేట్ హాస్పిటల్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు నజీర్, గొల్లపల్లి యాకన్న విజయ్,సందీప్ పాల్గొన్నారు.

గ్రీవెన్స్ దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ కె.శశాంక

నవతెలంగాణ-మహబూబాబాద్

గ్రీవెన్స్‌లో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసిలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ లో అదనపు కలెక్టర్ (రెవెన్యు) ఎం.డేవిడ్ తో కలిసి ప్రజలనుండి దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా మహబూబాబాద్ పట్టణానికి చెందిన రుద్రగాని రాధ తను ఒంటరి మహిళ అని నిరుపేద కుటుంబమని రెండు కాళ్ళు విరిగి నడవలేని పరిస్థితిలో ఉన్నానని, తనకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు కానీ ఇంటి స్థలం కానీ ప్రభుత్వం ద్వారా వికలాంగులకు వచ్చే సదుపాయాలు గాని ఇప్పించగలరని కోరారు.మరిపెడ మండలం బీచరాజుపల్లి గ్రామం జర్పుల తండాకు చెందిన జర్పుల బుజ్జి తన వ్యవసాయ భూమికి సంబంధించి స్లాట్ బుక్ చేసుకున్నందున అనుకొని కారణాలవల్ల అట్టి భూమి రిజిస్ట్రేషన్ కాలేదు కావున తన యొక్క స్లాట్ రద్దు చేస్తూ డబ్బులు వాపసు ఇప్పించగలరని కోరారు. కేసముద్రం మండలం అర్పణ పల్లి గ్రామానికి చెందిన గంధం భరత్ గ్రామంలో పూర్వకాలం నుండి ఉన్న మెటల్ రోడ్డును కబ్జా చేసి కొందరు వ్యక్తులు గ్రామపంచాయతీ పర్మిషన్ లేకుండా బిల్డింగులు నిర్మిస్తున్నారని అట్టి నిర్మాణాలను తొలగించి రోడ్డును కాపాడవలసిందిగా కోరారు.కేసముద్రం మండలం తాళ్లపూసపల్లి గ్రామానికి చెందిన పేరం సులోచన ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి మహబూబాబాద్‌లో అనారోగ్య కారణాల రీత్యా డయాలసిస్ చేయించుకుంటున్నానని తన డయాలసిస్ పెన్షన్ గత తొమ్మిది నెలల నుండి వేరొకరి అకౌంట్లో జమ అవుతున్నందున తనకు ఇబ్బందులు కలుగుతుందని సమస్య పరిష్కరించి తనకు 9 నెలల పెన్షన్ ఇప్పించగలరని కోరారు.కొత్తగూడ మండలానికి చెందిన ఆదివాసి ఉద్యోగుల సంక్షేమ సాంస్కతిక సంఘం ఆదివాసి కమ్యూనిటీ హాల్ నిర్మాణంకు కొత్తగూడ మండల హెడ్ క్వార్టర్‌లో ప్రభుత్వపరంగా స్థలం కేటాయించి తమ యొక్క అభివృద్ధి ఐక్యతకు సహకరించగలరని కోరారు. తొర్రూరు మండలం సోమ్లా తండా కు చెందిన జాటోత్ వీరన్న తమకు ప్రభుత్వం ద్వారా కేటాయించినటువంటి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణాన్ని నిర్మించేటువంటి కాంట్రాక్టర్ తమ డబల్ బెడ్ రూమ్ ఇండ్లను నాణ్యతగా నిర్మించుటకు తమ వద్ద కొంత డబ్బు వసూలు చేసి మమ్ములను మోసం చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నాడని విచారణ జరిపించి తమ యొక్క డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను త్వరగా పూర్తి చేసేందుకు న్యాయం చేయాలని కోరారు.పెద్ద వంగర మండలానికి చెందిన కాలేరు మల్లయ్య తన కూతురు వివాహం ఈ సంవత్సరం ఫిబ్రవరిలో చేసి కల్యాణ లక్ష్మి పథకం కొరకు దరఖాస్తు చేయగా తన కుమారుడు ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నాడని పెద్దవంగర తహశీల్దార్ రిజెక్ట్ చేశారు. తన భార్య 90 శాతం అంగ వికలాంగురాలని తాము ఎంతో కష్టపడి పిల్లలను చదివించామని, తమ యొక్క ఆదాయము కల్యాణ లక్ష్మి పథకం పొందుటకు అర్హతలు ఉన్నాయని తమకు ఎలాంటి స్థిరచరాస్తులు లేవని కళ్యాణ లక్ష్మి పథకం వర్తింపజేసి న్యాయం చేయగలరని కోరారు. ఈరోజు నిర్వహించినగ్రీవెన్స్‌లో(42)దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు పరిష్కారానికై జిల్లా కలెక్టర్ కే.శశాంక ఆదేశించారు.

నల్ల బెల్లం పట్టివేత



నవతెలంగాణ-గూడూరు

మండలంలోని పటిమి తండాలో అక్రమంగా నిల్వ ఉన్న నల్ల బెల్లంను గూడూరు ఎస్సైలు రాణా ప్రతాప్, దిలీప్‌లు పట్టుకున్నారు. పక్కా సమాచారం మేరకు తండాలో సోదాలు నిర్వహించగా 15 క్వింటాల నల్ల బెల్లం 1 క్వింట పటికను గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అదే తండాకు చెందిన గుగులోత్ మంగమ్మ, బానోతు విజయ్ నిందితులుగా గుర్తించి వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎవరైనా నల్ల బెల్లం క్రయవి క్రయాలు చేసినట్లయితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి : కలెక్టర్

నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లాలో ధాన్యం విక్రయాలకు కొనుగోళ్లు కేంద్రాలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు.సోమవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారులతో అదనపు కలెక్టర్ డేవిడ్ తో కలిసి సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లాలో 234 ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని, ధాన్యం రాకను బట్టి కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు సత్వరమే చర్యలు తీసుకోవాలన్నారు.ప్రతి కొనుగోలు కేంద్రంలో 3వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు 50 టార్పాలిన్లు, 3వేల నుండి 5వేల లోపు మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలలో 70,అంతకు మించి కొనుగోలు కేంద్రాలలో 100 టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలన్నారు. అవసరమైన రైతులకు నామ మాత్రపు రుసుముతో (అద్దెకు) ఇవ్వవచ్చు అన్నారు.గన్ని బ్యాగులు సిద్ధంగా పెట్టుకోవాలని సివిల్ సప్లైస్ అధికారిణి ని ఆదేశించారు.వ్యవసాయ సంబంధిత అధికారులు రైతులకు అందుబాటులోఉండాలన్నారు.ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో120,ఐకెపి ఆధ్వర్యంలో 48, మొక్కజొన్న కొనుగోలుకు గిరిజన కార్పొరేషన్ ఆధ్వర్యంలో 6 కేంద్రాలు ఏర్పాచేసినందున వినియోగించుకోవాలన్నారు. సమావేశంలోఆర్డీఓ. కొమరయ్య,డిఆర్‌డిఓ సన్యాసయ్య,వ్యవసాయ అధికారి ఛత్రు నాయక్, ఉద్యాన అధికారి సూర్యనారాయణ,సహకార శాఖ అధికారి ఖుర్షీద్, పౌర సరఫరాల అధికారి నర్సింగరావు, సివిల్ సప్లైస్ మేనేజర్ కృష్ణ వేణి, గిరిజన కార్పొరేషన్ మేనేజర్ సమ్మయ్య, మార్క్‌ఫెడ్ మేనేజర్‌శ్యాం పాల్గొన్నారు.

ఘనంగా బీరన్న కామరావతి కళ్యాణం వేడుక

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని గాజులగట్టు గ్రామంలో కురుమ కుల దేవుడు బీరన్న కమరావతి కల్యాణ వేడుక ఘనంగా జరిగింది. కురుమ కులస్తులంతా బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దమనిషి కంచ అనిల్ వీరప్ప, దేవాలయ సభ్యులు ఆరే వీరన్నచీర అశోక్, కోరే గౌరయ్య, చీర చిన్న మల్లయ్య ఆరె కుమారస్వామి, శ్రీనివాస్ ఆరే ఐలయ్య, కొండే కుమార్ స్వామి, గూడూరు తహసిల్దార్ ఎమ్ అశోక్ కుమార్ పాల్గొన్నారు.

తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి : కాంగ్రెస్

నవతెలంగాణ-కొడకండ్ల

అకాల వర్షానికి వరి ధాన్యం తడిసి ముద్దయినందున అట్టి ధాన్యాన్ని రైతులను ఇబ్బందుల గురి చేయకుండా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కాంగ్రెస్ మండల పార్టీ ఇంచార్జి సురేష్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని నరసింగాపురం గ్రామంలో కొనుగోలు చేస్తున్న వరి కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం వల్లే 15 రోజులైనా రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవడం వల్ల వర్షానికి తడిసి ముద్దయిన వెంటనే ప్రభుత్వం రైతాని ఇబ్బందులు గురి చేయకుండా ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొడకండ్ల పట్టణ అధ్యక్షుడు రవీందర్ నాయకులు మార్గం రవీందర్ కప్పల రంగయ్య కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఆధునిక విజ్ఞానం సమాచారం

నవతెలంగాణ

11

జనగామ, మహబూబాబాద్

మంగళవారం 02.05.2023





వేసవి శిక్షణ శిబిరాలను వినియోగించుకోవాలి

నవతెలంగాణ-పాలకుర్తి

చెన్నూరు ఉన్నత పాఠశాలలో మే 2 నేటి నుండి నెలరోజులపాటు జరిగే వేసవి శిక్షణ శిబిరాలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పోతుగంటి నరసయ్య సూచించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ వాలీబాల్ ,సాఫ్ట్ బాల్, కబడ్డీ ఆటలకు శిక్షణ ఇవ్వబడుతుందని, ఈ శిక్షణ జిల్లా యువత క్రీడా అధికారి డివైఎస్ఓ గోపాలరావు ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం వేసవి శిక్షణ శిబిరాలను నిర్వహిస్తుందని తెలిపారు. ఈ శిబిరంలో యువకులు, విద్యార్థులు పాల్గొని ఉచిత వేసవి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. శిక్షణ కాలంలో పిఈటిలు కూటికంటి శ్రీనివాస్, వాసూరి శ్రీనివాస్, బాలబోయిన సందీప్ పాల్గొని శిక్షణ ఇస్తారని తెలిపారు.

సర్వే, కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన ఆర్డీవో



నవతెలంగాణ-లింగాలఘనపురం

వడగళ్ల అకాల వర్షాలతో పంటలకు నష్టం వాటిల్లింది.దీంతో మండల అధికారులు బృందం చేపట్టిన నష్ట పరిహారం సర్వేను ఐకెపి, పిఏసిఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు చేస్తున్న ధ్యానం కేంద్రాలను ఇంచార్జి ఆర్డీవో మన్సూర్ ఆలీ సోమవారం సందర్శించి పరిశీలించారు.మండల కేంద్రంతో పాటు కొత్తపల్లి, వనపర్తి, వడ్డిచర్ల, నవాబుపేట, పటేల్ గూడెం, గ్రామాల్లో ధ్యానం కొనుగోలు కేంద్రాలను పటేల్ గూడెంలో పంట నష్టం సర్వే పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం సూచనల మేరకు సర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు. రైతులు అమ్ముకున్న ధ్యానంను ట్రాక్టర్లు ద్వారా మిల్లులకు తరలించిన వారికి రవాణా ఖర్చులు చెల్లిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, తహశీల్దార్ అంజయ్య, వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, ఆర్ఐ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి : బీజేపీ



నవతెలంగాణ-పాలకుర్తి

కొనుగోలు కేంద్రాల్లో తడిసిన వరి ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం భేషరతుగా కొనుగోలు చేయాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్ డిమాండ్ చేశారు. సోమవారం బిజెపి మండల అధ్యక్షుడు కమ్మగాని శ్రీకాంత్ ఆధ్వర్యంలో తొర్రూరు పాలకుర్తి ప్రధాన రహదారిపై రైతులతో కలిసి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడిన అన్నదాత ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తే ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా నిర్లక్ష్యం చేయడం వల్ల అకాల వర్షాలకు ధాన్యం తడిసి ముద్దయిందని అన్నారు. నాణ్యత పేరుతో రైతులను మోసం చేస్తుంటే అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తూ మిల్లర్లకు కొమ్ము కాస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వానికి ప్లీనరీ, ఆత్మీయ సమ్మేళనంలపై ఉన్న ప్రేమ రైతుల పట్ల లేదని విమర్శించారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రత్యేక చొరవచూపి సమస్యల నుంచి రైతులను ఆదుకోకపోతే బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మారం రవికుమార్, సోషల్ మీడియా కన్వీనర్ ఐర్నెని రామారావు,మండల ఉపాధ్యక్షులు మామిండ్ల వెంకన్న, మైనారిటీ మోర్చ అధ్యక్షులు నజీర్, కిసాన్ మోర్చ అధ్యక్షుడు పెంతాల మహేందర్,ఓబీసీ మోర్చ అధ్యక్షులు పెనుగొండ సోమేశ్,రైతులు రాజు, వెంకన్న, లక్ష్మి, రమ పాల్గొన్నారు.

ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు



నవతెలంగాణ-బచ్చన్నపేట

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్), పూలే అధ్యయన వేదికల ఆధ్వర్యంలో బచ్చన్నపేటలో నిర్వహిస్తోన్న ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులను ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీ నర్సిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి ప్రపంచీకరణ యుగంలో ఇంగ్లీషులో మాట్లాడడం వచ్చిన వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని, ఈఅవకాశం పిల్లలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్ పర్సన్ జి. భాగ్యలక్ష్మి అంజయ్య, టీఎస్ యుటిఎఫ్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాస రావు, జిల్లా కార్యదర్శి ఎం. వెంకటేష్, సర్పంచులు వి.మల్లారెడ్డి, టి. భవానీ, ఎస్ఎంసి చైర్మన్ బాపురెడ్డి, కార్యక్రమ నిర్వాహకులు ఎం.కృష్ణమూర్తి, జి.కనకయ్య, రషీద్, బి. శ్రీధర్, పి. త్రివిక్రమరావు పాల్గొన్నారు.

ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండలం కల్వల గ్రామంలోని నిరుపేద కుటుంబం ఆడబిడ్డ పెళ్లికి మర్రి వాడ యంగ్ ఇండియా యూత్ వారు గ్రామంలోని మరికొందరి యువకులు సహకారంతో గణపారపు ఎల్లమ్మ కూతురు పెళ్లికి 15 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు డోనికేని యుగేందర్, ఉపాధ్యక్షులు సుంకరి శ్రీకాంత్, మెరుగు చంద్రశేఖర్, సామల శ్రీనివాస్, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పెయింటర్ యూనియన్ మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-నెల్లికుదురు

పెయింటర్ యూనియన్ మండల కమిటీని ఏకాగ్రీవంగా సోమవారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గౌరవ సలహాదారులుగా కారు పోతుల నరేష్ ఈసంపల్లి యాకన్న బైరు శ్రీనివాస్ పెయింటర్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు వడ్లకొండ యాకయ్య, కార్యదర్శి జిల్లా అశోక్ ఉపాధ్యక్షులు బొల్లికొండ బాలకృష్ణ, సహాయ కార్యదర్శిగా రామచంద్ర షరీఫ్, కోశాధికారిగా హెచ్ నరేష్, కమిటీ సభ్యులుగా రాజేష్, ఓపెన్‌ద ఈశ్వర్, వినోద్, నరేష్‌లను మండల కమిటీగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతన మండల అధ్యక్షుడు మాట్లాడుతూ పెయింటర్ యూనియన్ సంబంధించిన ప్రతి ఒక్కరి సమస్యను నా సమస్యగా భావించి సమస్య పరిష్కారానికి పోరాడతానన్నారు. ప్రభుత్వం మాకు వ్యక్తిగతంగా సబ్సిడీతో కూడిక రుణాలు ఇచ్చి మాకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని మా యూనియన్‌లో కూడా పేద దళితులు ఉన్నారని మాకు దళిత బంధు కూడా ఇవ్వాలన్నారు. ప్రభుత్వ పథకాలలో మాకు కొంత కోటాను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల పెయింటర్ నాయకులు పాల్గొన్నారు.

పదవ తరగతి విద్యార్థులకు వేసవి శిక్షణ తరగతులు

నవతెలంగాణ-నెల్లికుదురు

పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు టిఆర్‌టియు నలుగురు మండల శాఖ అధ్యక్షుడు సోమిరెడ్డి యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో పదవ తరగతి వేసవి శిక్షణ తరగతులను సోమవారం ప్రారంభించినట్లు పిఆర్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల సతీష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9వ తరగతి పూర్తయిన విద్యార్థిని విద్యార్థులు వేసవికాలంలో సమయాన్ని వృథా చేయకుండా రాబోయే పదో తరగతి విద్య నేర్చుకునేందుకు ఉచితంగా ఈ యొక్క వేసవి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని అన్నారు. ఇక్కడ గణితం ఇంగ్లీష్ సామాన్య శాస్త్రంలో ప్రత్యేకంగా శ్రద్ధ చూపి, విద్యార్థిని విద్యార్థులకు నెల రోజుల పాటు ఉచితంగా ప్రభుత్వ ఉపాధ్యాయులచే విద్యను బోధించి ఏర్పాట్లను చేస్తున్నమని అన్నారు. అంతేకాకుండా వీరికి టెస్టులు నిర్వహించి మంచి మార్కులు సాధించిన ప్రతి విద్యార్థికి బహుమతులను అందిస్తున్నామని తెలిపారు.విద్యార్థిని విద్యార్థులు గురువులు బోధించే పాఠాలు ప్రత్యేక శ్రద్ధ పెట్టి వింటే రానున్న రోజుల్లో 10వ తరగతి క్లాసులో ఆయా సబ్జెక్టు టీచర్లు బోధించే పాఠాలలో క్లాసులు ఫస్ట్ ర్యాంకు వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. అందుకోసం ర్యాంకులు సాధించే విద్యార్థులు యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరినట్లు తెలిపారు. మండల కేంద్రంలో జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో పిఆర్టియు ఆధర్యంలో ఉచిత శిక్షణ తరగతులను ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 11 గంటల వరకు అందిస్తున్నామని తెలిపారు. వీరికి స్నాక్స్ అరటి పండ్లు సంబంధించినవి మండల శాఖ నుంచి అందిస్తున్నారని తెలిపారు. నెలరోజులపాటు స్నాక్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల సతీష్ రెడ్డి ఇస్తానని ప్రకటించారు. స్నాక్స్ ఖర్చులు జిల్లా నాయకులు ఇస్తానని ప్రకటించడంతో పిఆర్‌టియు బాధ్యులు హర్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మణ్ లింగమూర్తి, డాక్టర్ కే శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు బిక్కు, మండల ప్రధాన కార్యదర్శి కందగడ్ల రాకేష్ కుమార్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్యాలయం మూసివేసి మద్దతు

నవతెలంగాణ-గూడూరు

జేపీఎస్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ మండలంలోని ఎర్రకుంట తండా గ్రామ పంచాయతీ సర్పంచ్ గుగులోత్ రాజశేఖర్ సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయాన్ని మూసి వేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాలని తన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సమ్మె సోమవారం నాటికి నాలుగోరోజుకు చేరిన సందర్భంగా ఎర్రకుంట తండ గ్రామపంచాయతీ కార్యాలయం మూసివేసి జూనియర్ పంచాయతీ కార్యదర్శి సమ్మెకు మద్దతు తెలిపారు.

చెడగొట్టు వాన... పగబట్టిన ప్రకృతి

నవతెలంగాణ-పాలకుర్తి

మండుటెండాకాలం వాన కాలాన్ని తలపిస్తుంది. గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా వానలు పడడంతో రైతులు అయోమయానికి గురవుతున్నారు. ఆరుగాలం పంటను కాపాడిన అన్నదాతకు నిరాశే మిగిలింది. పంటను కోసిన రైతన్న ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించినప్పటికీ ప్రకతి పగ పట్టిందని రైతులు ఆవేదన చెందుచున్నారు. రైతు అవసరాలకు ఉపయోగపడని వాన చెడగొట్టడానికి ఉపయోగపడుతుందని రైతులు వాపోవుచున్నారు. ఆదివారం రాత్రి నుండి సోమవారం తెల్లవారుజాము వరకు కురిసిన కుండపోత వర్షానికి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నీళ్ల నిలవడంతో కుంటలను తలపించాయి. కొనుగోలు కేంద్రాల్లో నిలిచిన నీటిని తొలగించేందుకు రైతులు యంత్రాల సహాయంతో నిలువ నీటిని తొలగించారు. మండలంలోని దర్దేపల్లి, బిఖ్య నాయక్ పెద్ద తండా, శాతాపురం గ్రామాలతో పాటు ఇతర గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అపార నష్టం జరిగింది. కొనుగోలు కేంద్రాల్లో వర్షపు నీటి నిల్వలోనే ధాన్యం రాశులు దర్శనమిస్తున్నాయి. మళ్లీ వర్షం వస్తే ధాన్యం నీటి ప్రవాహానికి కొట్టుకుపోయే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షానికి తడిసి ముద్దయిన ధాన్యాన్ని ఆరబెట్టడానికి రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఆరుగాలం కష్టపడి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తే, అకాల వర్షాలు రైతులను ఆగం చేస్తున్నాయని అన్నదాతలు కంటతడి పెడుతున్నారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు ఆశపడితే అకాల వర్షాలు ముంచెత్తుచున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అకాల వర్షాలకు ఎండ కొట్టదు, వాన ఆగదు, ధాన్యం ఆరదని రైతులు మొరపెట్టుకుంటున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నీరు నిలవడంతో నీటిలో మునిగిన ధాన్యాన్ని కాపాడుకునేందుకు రైతుల కష్టాలు వెలకట్టలేనివి. కొనుగోలు కేంద్రాల ప్రారంభం ఆలస్యం కావడం, దానికి తోడు అకాల వర్షాలు, కాంటాలు ఆపాలని కొన్ని కొనుగోలు కేంద్రాలకు మిల్లర్లు ఆదేశాలు జారీ చేయడంతో కాంటాలు ఆగడం రైతులకు శాపంగా మారాయి. వరి కోతలకు సమయానికి వరి కోత యంత్రాలు రాకపోవడం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని కాపాడుకునేందుకు వేల రూపాయలు వెచ్చించి పరదాలు తీసుకోవడం రైతులకు భారంగా మారింది. కొనుగోలు కేంద్రాల వద్ద అన్నదాతలు ఇబ్బంది పడకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టి ధాన్యాన్ని మిల్లులకు తరలించే విధంగా జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

వర్షపు నీటిలో ధాన్యం రాశులు

ధాన్యాన్ని కాపాడుకునేందుకు అన్నదాతల తిప్పలు

ఎండ కొట్టదు, వాన ఆగదు, ధాన్యం ఆరదు





గ్రామ దేవతల ఆశీస్సులతో పల్లెలు సుభిక్షం : మంత్రి ఎర్రబెల్లి



నవతెలంగాణ-తొర్రూరు

గ్రామ దేవతల ఆశీస్సులతోనే నియోజకవర్గంలోని పల్లెలు సుభిక్షంగా ఉన్నాయని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.సోమవారం డివిజన్ కేంద్రంలోని దుబ్బ తండాలో ప్రారంభమైన దుర్గామాత ఉత్సవాల్లో మంత్రి దయాకర్ రావు పాల్గొన్నారు. స్థానికులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్మాణానికి సహకరించిన స్థానికులను సత్కరించారు. అనంతరం మంత్రి మాట్లాడారు. పూర్వకాలం నుంచి ప్రతి గ్రామంలో గ్రామ దేవతలకు ఒక ప్రత్యేక స్థానం ఉందన్నారు. గ్రామదేవతల విగ్రహాలను ప్రతిష్ఠించుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. గ్రామానికి ఎలాంటి అరిష్టం జరుగకుండా, ప్రజలు ఆరోగ్యంగా, సుఖ సంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని గ్రామ దేవతలకు మొక్కులు చెల్లించుకోవడంతో అంతా మేలు జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో తొర్రూరు మున్సిపాలిటీని ఉమ్మడి జిల్లాలోనే ఆదర్శ పురపాలికగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. ఇప్పటికే రూ. 150 కోట్ల అభివృద్ధి పనులు నిర్వహించినట్లు, మరో రూ. 71 కోట్ల అభివృద్ధి పనులకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. పాలకుర్తిలో నేడు (మే 2న) నిర్వహించే సోషల్ మీడియా సదస్సును విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, కౌన్సిలర్ ధరావత్ సునీత జై సింగ్, ఆలయ చైర్మన్ వాగ్యా నాయక్, మాజీ సర్పంచ్ ధరావత్ రాజేష్ నాయక్, ప్రతినిధులు ధరావత్ సోమన్న, నెహ్రూ, భుక్యా శ్రీనివాస్, శంకర్, తారా సింగ్, డాక్టర్ శ్రీనాథ్,డాక్టర్ బాలాజీ, రవీందర్, బీమా నాయక్, బాబురావు, మహేందర్, కిషన్ నాయక్, మోహన్, ఆర్మీ భాస్కర్ పాల్గొన్నారు.

ఉద్యమాలతోనే సమస్యలు పరిష్కారం : తిలక్ బాబు











నవతెలంగాణ-నెల్లికుదురు

ప్రతి సమస్య ఉద్యమాలతోనే పరిష్కరించబడతాయని సిపిఎం మండల కార్యదర్శి పెరుమాండ్ల తిలక్ బాబు, సిఐటియు మండల కార్యదర్శి ఈసంపల్లి సైదులు, సిఐటియు జిల్లా నాయకుడు పెరుమాళ్ళ బాబు గౌడ్, కారోబార్ల సంఘం జిల్లా నాయకుడు దుబారాల సాయిలు అన్నారు. మండల కేంద్రంలోని జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నాలుగవ రోజు సమ్మెకు సోమవారం మండలంలోని వివిధ గ్రామాల కారోబార్లు గ్రామపంచాయతీల సిబ్బంది మొత్తం సిపిఎం పార్టీ సిఐటియు కార్మిక సంఘాలు నాయకులు సంఘీభావం తెలిపారు. పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేసి వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కారోబార్ల సంఘం జిల్లా నాయకుడు కరుణాల రవి, సంఘం మండల అధ్యక్షుడు రాము, వివిధ గ్రామాల కారోబార్లు వెంకన్న, కృష్ణ, వెంకన్న, ఉప్పలయ్య, వివిధ గ్రామాల సఫాయిలు, పంప్ ఆపరేటర్లు, జూనియర్ పంచాయతీ కార్యదర్శులు రాజేష్, అశ్విని,రాజమణి, సారిక, గణేష్, సుమన్, విప్లవ, ప్రియాంక పాల్గొన్నారు.

గార్ల : జూనియర్ పంచాయతీ కార్యదర్శులను తక్షణమే క్రమబద్ధీకరిస్తూ ప్రభుత్వం జీవోను విడుదల చేయాలని లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జాద్ కుమార్ జాదవ్ ప్రభుత్వాన్ని కోరారు. జేపీఎస్‌లను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం నాలుగవ రోజుకు చేరుకున్న సందర్భంగా మండల కేంద్రంలో చేపట్టిన సమ్మెకు సంఘీభావం తెలిపారు. సంఘీభావం తెలిపిన వారిలో టిఎస్ టిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్,కార్యదర్శి గంగావత్ శ్రీనివాస్,జిల్లా కన్వీనర్ వీరు,విఆర్ఎల సంఘం మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రు,ఎస్‌డి మండల కార్యదర్శి జి.సక్రు తదితరులు ఉన్నారు. నాలుగవ రోజు జేపీఎస్‌లు కండ్లకు నల్ల గంతలు కట్టుకుని వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ దీక్షలో జేపీఎస్ మండల అధ్యక్ష,కార్యదర్శులు కిషన్ నాయక్, రామకృష్ణ, జేపీఎస్‌లు సరస్వతి, సరిత, అభిలాష్, రమేష్, కిషోర్, వెంకటేష్, కిరణ్, కుమార్, క్రాంతి, మంగిలాల్, మహేష్, సురేందర్, నరసింహారావు తదితరులు ఉన్నారు.

పాలకుర్తి : జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరవధిక సమ్మె నాలుగో రోజుకు చేరడంతో సోమవారం జూనియర్ పంచాయతీ కార్యదర్శులు కళ్ళకు నల్లరిబ్బనలతో గంతలు కట్టి నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు యుగేందర్, ప్రధాన కార్యదర్శి మహేష్, ఉపాధ్యక్షులు రమ్య, విద్యాసాగర్, వెంకటేష్,శిరీష, శ్రీకాంత్, మహేందర్, సంతోష్, సతీష్, కిషోర్, మోహన్, సారయ్య, రాజు, ప్రియాంక, అనూష, పరశురాములు, గణేష్, సాంబరాజు, లింగయ్య, కవిత, సంగీత,రమేష్, యూసఫ్ పాషా, విజయ్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

పెద్దవంగర : రాష్ట్ర ప్రభుత్వం జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులర్ చేసి, ఉద్యోగభద్రత కల్పించాలని ఆ సంఘం మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి బిర్రు పరమేశ్వర్, పెద్దవంగర మండల ప్రధాన కార్యదర్శి మహేష్ డిమాండ్ చేశారు. జూనియర్ కార్యదర్శుల నిరవధిక సమ్మె సోమవారం నాలుగో రోజుకు చేరుకుంది. ఎంపీడీవో కార్యాలయాల ఎదుట ఆందోళన కొనసాగిస్తున్నారు. కార్యక్రమంలో మండలఉపాధ్యక్షురాలు పావని, మణికుమార్, మురళి,వీరన్న, రవి, రాజు, సురేందర్, భరత్, నరేష్, రమాదేవి, రజిత, హేమలత పాల్గొన్నారు.

తొర్రూర్ రూరల్ : ప్రభుత్వం జేపీఎస్‌లను రెగ్యులరైజ్ చేయాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు(జేపీఎస్) సంఘం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం డివిజన్ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట జేపీఎస్, ఓపీఎస్‌లు నిరవధిక సమ్మెలో పాల్గొన్నారు. డిమాండ్లకు సంబంధించిన అంశాలను ముగ్గుల రూపంలో వేసి జూనియర్ పంచాయతీ కార్యదర్శులు నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో జెపిఎస్ సంఘ నాయకులు ఆరెల్లి దేవయ్య, ఊడ్గుల సుధాకర్, తండాల ఆంజనేయులు,వీరబత్తిని నాగార్జున్, అంకతి నరేష్, నగేష్, గుగులోతు రాజు, బానోతు శ్రీను, ఎర్ర అశోక్, జక్క శ్రావణి,ఉష, చిత్రాంజలి, శోభ, మాధవరాణి, మౌనిక, నీరజ, షరీఫ్, ముక్తేశ్వర్ గౌడ్, ప్రభు, శ్రీరామ్‌రెడ్డి, ఉపేందర్, కార్తీక్, శేఖర్, లెనిన్, నగేష్, సుమన్ పాల్గొన్నారు.

గూడూరు : జూనియర్ పంచాయతీల కార్యదర్శిల సమ్మె సోమవారం నాటికి 4వ రోజుకు చేరింది నిరసన కార్యక్రమంలో భాగంగా కళ్లకు గంతలు కట్టి నిరసన తెలిపారు ఈ కార్యక్రమంలో మమత, రేణుక, మంజుల, బాలు, దేవ, కార్యదర్శులు పాల్గొన్నారు.

ఉద్యమాలతోనే కార్మికరంగ హక్కులను సాధిస్తాం

బీఎస్పీ కేవి జిల్లా అధ్యక్షులు ఐనాల పరశురాములు



నవతెలంగాణ-మరిపెడ

ఐక్య ఉద్యమాలతోనే కార్మిక రంగ హక్కులను సాధించి తమ సమస్యలను పరిష్కరించుకుంటామని బిఎస్పీ కార్మిక విభాగం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు ఐనాల పరశురాములు పిలుపు నిచ్చారు. సోమవారం మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ అసెంబ్లీ మరిపెడ మున్సిపాలిటీ కేందంలో మేడే వేడుకలను భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు ఏడెల్లి లింగన్న అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐనాల పరశురాములు మాట్లాడారు. కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీలు కొత్తగా మిమ్ములను మేము ఉద్ధరిస్తామని రెండు నాలుకల విధానాన్ని అవలంభిస్తూ తిరిగి మోసం చేయడానికి సిద్ధం అవుతున్నాయని అన్నారు. నిరంతరం కార్మికుల సమస్యల పరిష్కారం కోసం, కార్మికుల హక్కుల సాధన కోసం బిఎస్పీ కార్మిక విభాగం ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, కౌన్సిలర్లు ఏడెల్లి పరశురాములు, బాధవత్ హతిరం, బయ్యా బిక్షపతి, బిఆరెస్ నాయకులు మాజీ ఎంపిటిసి గంధసిరి అంబరీష్, మాజీ ఓడిఎమ్మెస్ చైర్మన్ కుడితి మహేందర్ రెడ్డి, నాయకులు ఏడెల్లి ఉప్పలయ్య, రవి, భాషిపంగు వీరబాబు, బోడ రమేష్ మండలంలోని వివిధ గ్రామాలు, కేంద్రాల్లో జరిగిన మేడే ఉత్సవాల్లో బిఎస్పీ కార్మిక విభాగం మండల అధ్యక్షులు ఏడెల్లి అఖిల్,బహుజన ఉద్యమ నాయకులు జినక కష్ణమూర్తి, కార్మిక సంఘాల నాయకులు భాషిపంగు నాగయ్య, బండ వీరన్న, దేవరశెట్టి వెంకన్న, కష్ణమూర్తి, నరేష్ తదితర కార్మికులు పాల్గొన్నారు.

కార్మికులంతా కలిసి ఐక్యంగా పోరాడుదాం

నవతెలంగాణ-కొత్తగూడ

కార్మికుల హక్కుల పరిష్కారం కోసం కార్మికులమందరం కలిసి ఐక్యంగా పోరాడుదాం అని సిఐటియు అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు తమ్మిశెట్టి ప్రసాద్, ఉపాధ్యక్షులు పోడకంటి యాకన్న, కోశాధికారి గణేష్‌లు అన్నారు. మే డే వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సిఐటియు జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వాలు కార్మికులకు వ్యతిరేకంగా చట్టాలు చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మన హక్కులను సాధించుకునేందుకు మనమే కలిసికట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో కార్యదర్శి చేరరాజు, హనుమంతు,రవి, ప్రభాకర్, సుబ్రహ్మణ్యం, బాలాజీ, గిరి, అంబటి మల్లేష్, మురళి, బోనగిరి ప్రభాకర్, లింగన్న తదితరులు పాల్గొన్నారు.



వర్షాలకు ఇల్లు నేలమట్టం

నవతెలంగాణ-నెల్లికుదురు

ఇటీవల కురిసిన అకాల వర్షంతో గుడిసె పూర్తి స్థాయిలో నేలమట్టం అయిందని ప్రభుత్వమే ఆదుకోవాలని సోమవారం బాధితుడు జాటో మల్సూర్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం రోజు నుండి సోమవారం ఉదయం వరకు వర్షాలు బాగా కురడంతో నాకు ఉండబడినటువంటి ఇల్లు తడిసి నాని నాని కూలీపోయిందన్నారు. అదే రోజు రాత్రి నేను ఆ గుడిసెలోనే పడుకున్నానని, ఆకస్మాత్తుగా కూలడంతో నాపై పడి విద్యుత్ షాక్ తగలడంతో ఇబ్బందులపాలయ్యానన్నారు. బియ్యం బస్తాలు. వంట సామాగ్రి పగిలి నష్టం జరిగిందని తెలిపారు. నాకు ఉండడానికి ఇల్లు లేకుండా పోయిందని వాపోయారు. ప్రభుత్వం తరుపున నష్టాన్ని ఇప్పించి నన్ను ఆదుకోవాలని తెలిపారు.

విద్యుత్ కార్మికుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి

విద్యుత్ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మూడం వెంకన్న

నవతెలంగాణ-తొర్రూరు

విద్యుత్ కార్మికుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోడం వెంకన్న అన్నారు. మేడేను పురస్కరించుకొని సోమవారం డివిజన్ కేంద్రంలోని విద్యుత్ డివిజన్ కార్యాలయంలో మేడే జెండాను ఆవిష్కరించారు. విద్యుత్ కార్మికులు బైక్ ర్యాలీ నిర్వహించారు. అమరవీరుల స్థూపానికి,అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ వ్యవసాయానికి 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనన్నారు. సీఎం కేసీఆర్ విద్యుత్ కార్మికుల పక్షపాతి అని తెలిపారు. విద్యుత్ కార్మికులకు పిఆర్సి వేతనాలు పెంచిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని దేనిని తెలిపారు. సీఎం కేసీఆర్ విద్యుత్ కార్మికులను గుర్తించి టిఆర్‌వికెఎస్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్మిక నాయకుడు జాన్సన్‌కు శ్రమశక్తి అవార్డును కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి చేతుల మీదుగా అందించడం పట్ల డివిజన్ విద్యుత్ కార్మికుల తరఫున హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు శ్రీనివాసరావు, రవీంద్రాచారి, రవీందర్ రెడ్డి కేశబోయిన భోజాలు, బోలగాని వెంకట సాయిలు, కోటగిరి శ్రీకాంత్, రాధాకృష్ణమూర్తి, నాగయ్య ముస్తఫా, శ్రీధర్ బాబు, శ్రీను, శ్రీధర్ సోమలింగం, అశోక్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

వర్షానికి తడిసి మొలకెత్తిన ధాన్యం

నవతెలంగాణ-పెద్దవంగర

ఇటీవల కురుస్తున్న వర్షాలతో మండలంలో పలు ప్రాంతాల్లో ఏర్పాటైన కొనుగోలు కేంద్రాలకు రైతాంగం తీసుకొచ్చిన వరి ధాన్యం మొలకెత్తుతోంది. పెద్దవంగర పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రంలో ధాన్యం మొలకెత్తుతుండడంతో పాటు ధాన్యం రంగు మారడం లాంటి పరిస్థితులన్నీ రైతులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. మండల కేంద్రానికి చెందిన రైతు కందుల మల్లేష్ తన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి 10 రోజుల క్రితం తీసుకొచ్చి ఆరబెట్టి శుభ్రం చేశారు. ఈ మేరకు మ్యాచర్ వచ్చి తూకాలకు సిద్ధమైన తరుణంలోనే 3 రోజులుగా కురుస్తున్న వర్షంతో మొలకెత్తింది. అంతేకాకుండా మరి కొంతమంది రైతుల పరిస్థితి ఇదే రకంగా ఉంది. మండల కేంద్రంలో కాకుండా పలు గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాలలో ఇదే పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా రైతులు ధాన్యం తడవకుండా ఉండడానికి తగు జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ ఫలితాలు లేకుండా పోయాయి. ప్రతిరోజు రప్పించుకున్న కూలీలతో ఉదయం నుండి సాయంత్రం వరకు వస్తున్న ఎండకు తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టడం, తిరిగి సాయంత్రం వేళలో ఒకే దగ్గరికి చేర్చి తడవకుండా పట్టాలు కప్పుతున్నప్పటికీ నీటి నిలువలతో మొలకెత్తుతోంది. ముఖ్యంగా ఇలాంటి పనులు చేయడానికి కూలీల డిమాండ్ విపరీతంగా పెరిగింది. ఒక్కొక్క కూలికి ప్రతిరోజు రూ.3వందలు మొదలుకొని రూ.5 వందల రూపాయల వరకు చెల్లించాల్సి వస్తుందని రైతాంగం పేర్కొంటుంది. మండలంలో మొత్తం 18 ప్రాంతాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ మేరకు రైతులు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకు వచ్చినప్పటికీ వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. ఓ వైపు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఈ మేరకు ప్రతి గింజను వదిలిపెట్ట కుండా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందంటూ అధికారులు, అధికార ప్రజా ప్రతినిధులు ధైర్యం చెపుతున్నప్పటికీ రైతాంగం జరిగిన నష్టం నుంచి తేరుకోలేక పోతుంది. ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని రైతులు కోరుతున్నారు.

ప్రతి వరి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

డీసీసీబీ వైస్ చైర్మన్ వెంకటేశ్వర రెడ్డి

నవతెలంగాణ-కొడకండ్ల

రైతు పండించిన ప్రతి వరి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఉమ్మడి వరంగల్ డీసీసీబీ వైస్‌చైర్మన్ కుందూర్ వెంకటేశ్వర రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో ఎఫ్ఎస్‌సిఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు చేస్తున్న కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ అకాల వర్షం వల్ల ఒడ్లు తడిచాయని రైతులు ఎవరు అధైర్య పడాల్సిన పనిలేదని రైతు పండించిన ప్రతి వరి గింజలు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు ఎవరు మనస్థాపాన్ని గురికావాల్సిన పనిలేదని ఆయన అన్నారు. రైతులు తడిసిన ధాన్యాన్ని రెండు రోజులపాటు ఆరబెట్టి ఆరబెట్టుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచి మధుసూదన్, మార్కెట్ సెక్రటరీ నిరంజన్, కోఆప్షన్ మెంబర్ నసీర్, సహకార సంఘం ఎండి నరేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే కొడుకు జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-నెల్లికుదురు

మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, సీతామహాలక్ష్మీ ఏకైక కుమారుడు సూర్యచంద్ర నాయక్ (సన్నీ) జన్మదిన వేడుకలను మండలం కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పరిపాటి వెంకట్ రెడ్డి, వెన్నకుల శ్రీను,యూత్ ప్రధాన కార్యదర్శి సరికొండ మధుకర్ రెడ్డి, యూత్ మాజీ అధ్యక్షులు మంద అశోక్ తెలిపారు. సోమవారం కేక్‌ని కట్ చేసి మిఠాయిలు పంచుకొని సంబరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొమ్ము అనిల్, మండలసోషల్ మీడియా ఇంచార్జ్‌లు ఎడ్ల మహేష్, మట్ట సురేష్ రెడ్డి, వంగల ఈశ్వర్, హెచ్.అశ్విన్, వివిధ గ్రామాల సోషల్ మీడియా వారియర్స్ యూత్ నాయకులు కారం ప్రశాంత్, బొల్లులింగమూర్తి, ప్రవీణ్, గుగులోత్ సురేష్, ఉడత అనిల్, యాదరాజు, కొత్తపెల్లి సుమన్, చదల అశోక్, వివిధ గ్రామాల సంబంధించిన బిఆర్ఎస్ నాయకులు పాల్గొనడం జరిగింది.

మేడే స్పూర్తితో నిరవధిక సమ్మెను కొనసాగిద్దాం

నవతెలంగాణ-గార్ల

ప్రపంచ కార్మికుల దినోత్సవ పోరాట స్పూర్తితో వివోఏల నిరవాధిక సమ్మెను కొనసాగిస్తామని వివోఏల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల శోభ అన్నారు. వివోఎల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ ఐకెపి ఉద్యోగుల సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో చేపట్టిన నిరవాధిక సమ్మె సోమవారం 15వ రోజుకు చేరుకున్న సందర్భంగా స్థానిక నెహ్రూ సెంటర్‌లో సమ్మె శిబిరాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడారు. ప్రభుత్వం పనికి తగ్గ వేతనాలు చెల్లిస్తుందని అరాకొర వేతనాలతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వివోఏలు వెట్టిచాకిరి చేస్తున్న ప్రభుత్వం నేటి వరకు వివోఏలకు కనీస వేతనాన్ని అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను విజయవంతంగ అమలు చేయడంలో తమ వంతు పాత్ర పోషిస్తున్న వివోఏలకు 26 వేల రూపాయలు వేతనాలు చెల్లించాలని, గుర్తింపు కార్డులు, ఉద్యోగ భద్రత, ఇన్సూరెన్స్, డబల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. మే డే సందర్భంగా సమ్మె శిబిరం వద్ద సిఐటియు స్తూపాన్ని ఏర్పాటు చేసి చికాగో అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సమ్మెలో బి.ఉమా,వినోద, వీరలక్ష్మి, జ్యోతి, కల్పన, సురేష్, సైదులు, శ్రీనివాస్, రమ, అనిత, రజిని, అరుణ, స్వప్న, విజయ, చంద్రకళ, శారద తదితరులు పాల్గొన్నారు. సమ్మెకు ఐద్వా జిల్లా అధ్యక్షురాలు కందునూరి కవితా, మండల అధ్యక్ష, కార్యదర్శులు మల్లెల నాగమణి, అలవాల సత్యవతి, నాయకులు కె.సుజాత, నాగమణి తదితరులు సంఘీభావం తెలిపి దీక్షలో కూర్చున్నారు.

గూడూరు : విఏవోలు చేపడుతున్న దీక్ష 15 రోజులకు చేరింది.మేడే రోజున పురస్కరించుకొని శిబిరం జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గూడూరు మండల విఓఏ యూనియన్ అధ్యక్షురాలు దారం శ్రీలత, కార్యదర్శి నానబాల పురుషోత్తం, కోశాధికారి మల్లె బొయిన శ్రీలత, క్లస్టర్ బాధ్యులు కళ్యాణ్, కే.లక్ష్మయ్య, సుగుణ, మల్లేష్, వెంకటలక్ష్మి, రాజు, రమేష్ పాల్గొన్నారు.

పిల్లలతో సందడి చేసిన మంత్రి ఎర్రబెల్లి



నవతెలంగాణ-దేవరుప్పుల

ప్రజలతో ఇట్టే కలిసిపోయే మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సోమవారం చిన్న పిల్లాడిలా మారారు. పిల్లలతో కలిసి కొద్దిసేపు గోలీలు ఆడారు. సూటి పెట్టి లాగి గోలీని కొట్టి... పిల్లల చప్పట్లు, హర్షధ్వానాలు అందుకున్నారు. ఈ ఘటన మండలంలోని సింగరాజుపల్లిలో జరిగింది. వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటూ నియోజక వర్గంలో పర్యటిస్తున్న మంత్రి ఎర్రబెల్లి సింగరాజుపల్లిలో పలు అభివృద్ధి కార్యక్ర మాల్లో పాల్గొన్నారు. ఈ ఆట విడుపు చూసి... అవురా ఎర్రబెల్లి దయాకర్ రావు మంత్రి అయినా సరే, తన మూలాలు మరచిపోని మహానేత అంటూ పొగిడారు.







జిల్లాలో ఘనంగా మే డే వేడుకలు









నవతెలంగాణ-వరంగల్

కార్మికుల యొక్క రక్తంతో తడిసి ఎగిరినదే ఎర్రజెండా అని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి సీ హెచ్ రంగయ్య అన్నారు. మే డే ను పురస్కరించు కొని సీపీఐ(ఎం) వరంగల్ జిల్లా కమిటీ సభ్యులు అకినపల్లి యాదగిరి అధ్యక్షతన దేశాయిపేట్ నుండి పోచమ్మ మైదానం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీపీఐ(ఎం)వరంగల్ జిల్లా కార్యదర్శి సీహెచ్ రంగయ్య జెండా ఆవిష్కరించిన, అనంత రం ఆయన మాట్లాడుతూ అనేక పోరాటాల ఫలితంగా కార్మికహక్కులను సాధించుకున్నామన్నారు. ఎనిమిది గంటల పని దినాన్ని, కార్మిక హక్కు లను, సంక్షేమాన్ని ఉద్యమం చేసి సాధించు కుంటే నేడు దేశంలో కేంద్ర ప్రభుత్వం బడా సంస్థ ప్రయోజనాలకు అనుగుణంగా కార్మికుల చట్టా లను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుం దని మండి పడ్డారు. ప్రభుత్వ సంపదను కార్పొరేట్ సంస్థలకు దోచిపెడుతుందన్నారు. సమాన పనికి సమాన వేతనం తో పాటు పని భద్రత కల్పించాల న్నారు. కాశీబుగ్గ ఏరియా, పైడిపల్లి, కొత్తపేటలో భూ పోరాటలు జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం) కాశీబుగ్గ ఏరియా కార్యదర్శి బషీర్ అహ్మద్, జన్ను సలీం, ప్రమోద్,ఎస్.కె.భాష, జన్ను సురేష్, కల్పన, సుమన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అసంఘటిత, సంఘటిత కార్మికుల హక్కులు సాధించుకోవడం కోసం నిరంతరం పోరాటం చేయాలని సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు జన్ను ప్రకాష్ అన్నారు. వరంగల్ పోచమ్మమైదాన్ మున్సి పల్ కార్యాలయం ఎదుట తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్, సీఐటీయు ఆధ్వర్యంలో కార్మికుల దినోత్సవాన్ని పురస్కరిం చుకొని జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గోల్కొండ కుమారస్వామి, మంద దయాకర్,మంచాల అనిల్, కొమ్ము దాసు,బిక్షపతి,శ్రీను,భగత్, భాగ్య, ప్రమీల, సునీత,పద్మ,ఉమ తదితరులు పాల్గొన్నారు.

ధర్మసాగర్ : పారిశుద్ధ్య కార్మికుల సేవలు మరువలేనివని బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్, కరుణాపురం 1వ వార్డు సభ్యుడు రాజారపు సుమన్ అన్నారు. సోమవారం మే డే సందర్భంగా ఆయన కరుణాపురం గ్రామంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కలకోటి అనిల్, గుర్రపు ప్రవీణ్ పాల్గొన్నారు.

నెక్కొండ : భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఏఐటియుసి కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నెక్కొండ మండల కేంద్రంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి కార్మిక హక్కులను కాపాడాలని కోరుతూ చట్టాల అమలుకై ప్రతి ఒక్కరు ఉద్యమించాలని ర్యాలీ నిర్వహిస్తూ వివిధ కార్మిక ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. అంబేద్కర్ సెంటర్లో ఏఐటియుసి వరంగల్ జిల్లా అధ్యక్షుడు సీపీఐ నెక్కొండ మండల కార్యదర్శి కందిక చెన్నకేశవులు జెండా ఆవిష్కరణ చేయగా హమాలి యూనియన్ ఆధ్వర్యంలో మార్కెట్ ముందు రామారపు రఘు అండర్ బ్రిడ్జి కూడలిలో గుమస్తాల యూనియన్ అద్యక్షుడు లింగయ్య జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి వర్తక సంఘం నాయకులు తాళ్లూరి వెంకటేశ్వర్లు దొడ్డ నాగేష్ సుధాకర్ రెడ్డి దామోదర్ ప్రభాకర్ రెడ్డి తిరుపతిరెడ్డి పాల్గొనగా సిపిఐ ఏఐటీయూసీ నాయకులు మేరుగు మల్లయ్య మైదం యాకయ్య కనుకుల దేవపాల సరిత పర్వతం ఎల్లస్వామి సింగం వెంకటలక్ష్మి నీరటి రజిత మూడు సు లక్ష్మి పద్మ ఏడ రాధిక రఫియా జమున, మీరా, శ్రీమన్నారాయణ, ఐలయ్య మగపోతుల సావిత్ర, గోనె మల్లేష్, రాధా, మహేందర్, వీరస్వామి పాల్గొన్నారు.

దామెర : దామెర మండల కేంద్రంలో ప్రపంచ కార్మిక దినోత్సవ సందర్భంగా ఎంసీపీఐయు మండల ప్రధాన కార్యదర్శి బండారి చిరంజీవి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. అనంతరం తాపీ మేస్త్రీల సంఘంతో కలిసి ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ అమెరికాలోని షికా గో నగరంలోని కార్మికులు కార్మికుల సమ్మెతో ఎనిమిది గంటల పని దినాలను సాధించుకున్నారు ఆ రోజునే మేడే అన్నారు దీనినే ప్రపంచ కార్మిక దినోత్సవం గా జరుపుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బై గాని సంపత్ ,గోపాల్, జక్కుల శంకర్, సారా ఐలయ్య, రుద్రారపు రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పరకాల : మేడే స్ఫూర్తితోనే ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తామని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దొగ్గల తిరుపతి అన్నారు. సోమవారం మే డే దినోత్సవం పురస్కరించుకొని సిపిఎం,ఎస్ఎఫ్ఐ ,డివైఎఫ్ నాయకుల ఆధ్వర్యంలో ఎర్ర జెండాను ఎగురవేశారు. అనంతరం మేడే వేడుకలను ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాల నాయకులు బొచ్చు కళ్యాణ్, ప్రశాంత్ ,సురేష్ ,సతీష్, కొమురయ్య, అనిల్ కుమార్ పాల్గొన్నారు .

బిఆర్ఎస్ ఆధ్వర్యంలో....

మేడే ఉత్సవాలను పురస్కరించుకొని టిఆర్ఎస్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశానుసారం ఘనంగా ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పాత ఏటీఎం సెంటర్లో స్థానిక టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు డాక్టర్ మడికొండ శీను ఎర్ర జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సోద అనితా రామకష్ణ, వైస్ చైర్మన్ రేగురు జైపాల్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు మేకల దేవయ్య, బట్టు రవి ,బియబాని ,నల్లెల అనిల్ ,రఘుపతి గౌడ్ , కార్మిక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు .

కార్మికులకు బట్టలు పంపిణీ ....

మేడే దినోత్సవం పురస్కరించుకొని సోమవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ ఆవరణంలో ఎర్ర జెండాను ఎగరవేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి పాల్గొని మాట్లాడుతూ కార్మికుల కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను తీసుకొస్తూ అభివృద్ధికి పాదపడుతుందని అన్నారు. అనంతరం దాడువాయిలకు, హమాలీలకు, మహిళ మహిళా కూలీలకు బట్టలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నక్కచిరంజీవి, కూతురు ప్రతాపరెడ్డి, అశోక్ ,ఐలయ్య, సాంబయ్య ,కమలాకర్, చేరాలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్జీవోస్ కాలనీ : ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడుదారి విధానం కు ప్రత్యామ్నాయం ఎర్రజెండే అని భారతదేశంలో బిజెపిని గద్దె దింపితేనే కార్మిక ,కష్ట జీవుల హక్కులు రక్షించబడతాయని అందుకోసం కార్మికులు, ఉద్యోగులు, కష్ట జీవులు అంతా ఐక్యమై రాబోయే ఎన్నికల్లో బిజెపిని ఓడించాలని సీపీఎం సీనియర్ నాయకులు కల్లెపు వెంకటయ్య పిలుపునిచ్చారు. సోమవారం హనుమకొండ రాం నగర్‌లోని సీపీఎం కార్యాలయంలో జిల్లా కమిటీ సభ్యులు గొడుగు వెంకట్ అధ్యక్షతన 137వ మేడే కార్యక్రమం జరిగింది. కల్లెపు వెంకటయ్య మేడే జెండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా కల్లెపు వెంకటయ్య, జిల్లా కన్వీనర్ బొట్ల చక్రపాణి లు మాట్లాడుతూ అమెరికా చికాగోలో 1886లో 8 గంటల పని విధానం అమలు కోసం పోరాటం చేయడం ఫలితంగా అక్కడున్న పెట్టుబడిదారీ ప్రభుత్వం అనేక మందిని పొట్టన పెట్టుకొని ఆ పోరాటానికి నాయకత్వం వహించిన ఏడుగురు మందిని ఉరితీసిందని తెలిపారు. ఈ పోరాట స్ఫూర్తితో ప్రపంచవ్యాప్తంగా కార్మికులు ఎనిమిది గంటల పని కోసం, కార్మిక హక్కుల కోసం పోరాటం చేయడం జరిగిందని తెలిపారు. హక్కుల కోసం కమ్యూనిస్టు పార్టీని ఏర్పాటు చేసి మొట్టమొదటిసారిగా 1917లో రష్యా లో లెనిన్ నాయకత్వంలో ఎర్రజెండా రాజ్యం వచ్చిన తర్వాత 8 గంటల పని అమలు చేయడంతో ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారీ దేశాలు అనివార్యంగా ఎనిమిది గంటల పని అమలు చేశారని గుర్తు చేశారు. ఈ మేడే కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు రాగుల రమేష్, జిల్లా నాయకులు తుపురాని సీతారాం, బండారి బాబు, దేవేందర్, రమ, రజిత, రాజేష్, వీరాస్వామి, ఎల్లమ్మ,తిరుపతి,ప్రశాంత్, యాదగిరి పాల్గొన్నారు.

నడికూడ : మండలంలోని కౌకొండ, కంఠాత్మకూర్, వరికోల్, రాయపర్తి, ముస్త్యాలపల్లి, నర్సక్కపల్లి గ్రామాలలో సిపిఐ (ఎం) పార్టీ, అలాగే గహ నిర్మాణ కార్మికులు, హమాలిసంఘం వారు, ఆటో డ్రైవర్ యూనియన్ ల ఆధ్వర్యంలో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో సిపిఐ (ఎం) మండల కార్యదర్శి ఇల్లందుల రాములు జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షులు గోరంట్ల శంకరయ్య జెండా ఆవిష్క రించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ గ్రామ కార్యదర్శి చుక్క సాంబయ్య, హమాలీ సంఘం కార్మికుల మాడిశెట్టి నాగరాజు, పసుల కరుణాకర్, పశుల సాంబయ్య, చుక్క త్రిమూర్తి, కిన్నెర రవి, నాగరాజు, బండి రవి, నాగరాజు, కోడిపాక రవి, ప్రతాప్ గ్రామంలోని ప్రముఖులు కందికొండ కష్ణకర్, తాళ్లపల్లి రమేష్, ఆవుల కనకయ్య, వివిధ గ్రామాల భవన నిర్మాణ కార్మికులు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

కాశిబుగ్గ : కార్మికులు తమ హక్కుల సాధన కోసం కలిసి కట్టుగా ఉద్యమించాలని వరంగల్ కాకతీయ సెంట్రింగ్ మేస్త్రీల సంఘం అధ్యక్షుడు పసులాది మల్లయ్య పిలుపునిచ్చారు. సోమవారం మేడే సందర్భంగా 14వ డివిజన్ బాలాజీ నగర్ జంక్షన్ సమీపంలోని సంఘం కార్యాలయం వద్ద మల్లయ్య జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు కొత్తకొండ కష్ణ, జన్ను మధు, కేతిరి రాజశేఖర్ ప్రధాన కార్యదర్శి గడ్డం మహేందర్ కోశాధికారులు సౌరం శ్రావణ్, జన్ను అభిషేకం, ప్రతినిధులు అంజాద్, మురళి, వెంకన్న, ఈశ్వర్, కుమార్, శంకర్, గోపి, బాబు, తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట : ప్రపంచ కార్మికుల త్యాగాలను స్మరిస్తూ చికాగో నగర అమరవీరుల త్యాగస్ఫూర్తితో ప్రపంచ కార్మికులారా ఏకంకండి పోరాడితే పోయేది లేదు బానిస సంకెళ్లుతప్ప అనే నినాదంతో మండలంలో పాపయ్యపేట గ్రామంలో మే డే వారోత్సవాలను డప్పు చప్పుళ్ళ ఆటపాటల మధ్య ఎం సిపిఐ యూ ఆధ్వర్యంలో సోమవారం భారీ ప్రదర్శన నిర్వహించి జెండావిష్కరించడం జరిగింది. పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కన్నం వెంకన్న మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పొనుగోటి చంద్రమౌళి ,పెరమండ్ల ఎల్ల గౌడ్ ,బుడిగ నాగయ్య ,మెతుకుపల్లి రాజిరెడ్డి, పెరుక వంశీ, బిల్ల భూపాల్ రెడ్డి, అశోక్ ,విష్ణు, ప్రకాష్ , అనిల్, హమాలీసంఘం, మేస్త్రిసంఘం ఆటో యూనియన్ పాల్గొన్నారు.

ప్రపంచ కార్మికులారా ఏకంకండి బానిస సంకెళ్ల నుండి విముక్తి పొందండి అని ఎంసిపిఐయు చెన్నారావుపేట మండల నాయకులు జ న్ను రమేష్ అన్నారు .ఆదివారం మండల కేంద్రంలో ఎంసిపిఐయు ఆధ్వర్యంలో 138వ మే డే సందర్భంగా జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మొర్రి శ్రీను, మొగిలి, వెంకటరెడ్డి, జన్ను సాంబయ్య, జన్ను కళ, సారయ్య కొమురయ్య, రాజిరెడ్డి, అచ్చ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మే డే స్ఫూర్తితో కార్మికులు కర్షకులు పోరాటాలకు సిద్ధం కావాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం మండల కమిటీ సభ్యులు పరికి మధుకర్ అన్నారు. మండలంలోని ఉప్పరపల్లి లో మేడే కార్యక్రమాన్ని సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎండి యాకూబ్, గొల్లపల్లి స్వామి, కుక్కల సతీష్,ఆటో డ్రైవర్ యూనియన్ అధ్యక్షులు పోగుల అశోక్, గ్రామపంచాయతీ యూనియన్ నాయకు లు గార్నాపెల్లి రాజు, పులి రవీందర్,సింగరేణి కార్మికుడు పల్లకొండ ప్రశాంత్, గొ ల్లపల్లి వెంకన్న, సారంగం, మండఅంజయ్య, పరికి మల్లయ్య,అందే యాకరాజు, కొత్తపల్లి కరుణాకర్, నవీన్ల బాబు, బరుపట్ల రమేష్,కందుల ఐలయ్య, రాయమల్లు పాల్గొన్నారు.

దుగ్గొండి : కార్మికుల హక్కుల చట్టాల అమలు కోసం ఎర్రజెండా నాయకత్వంలో పోరాటాలను ఉధతం చేయాలని ఎంసీపీఐ యూ రాష్ట్ర కమిటీ సభ్యుడు కుసుంబ బాపూరావు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో సోమవారం మేడే సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. అనంతరం పార్టీ డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్, కుసుంబా బాబురావు మాట్లాడుతూ పాలక ప్రభుత్వాలు కార్మిక చట్టాలను పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని, అట్టి చట్టాలు అమలు కోసం పోరాటాలు చేయాల్సిన అవసరం అనివార్యమైందన్నారు. శ్రామిక శక్తి దోపిడీకి గురికాకుండా కార్పొరేట్ చేతిలో కీలుబొమ్మగా మారకుండా, పాలకులు పనిచేయాల్సిన ఆవశ్యకతను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు మహమ్మద్ హుస్సేన్, గీసపాక కొమరయ్య, పార్టీ మండల సహాయ కార్యదర్శి ఎల్లబోయిన రాజు, పేరబోయిన ఐలయ్య, సింగతి మల్లికార్జున్, సురేందర్, కుమారస్వామి రవీందర్, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

మట్టెవాడ : శ్రీ రాజరాజేశ్వర ఆటో యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం హంటర్ రోడ్ న్యూ శాయంపేట జంక్షన్లో మేడే సందర్భంగా ఆటో యూనియన్ అధ్యక్షుడు 'వేల్పుల సాంబమూర్తి' జెండా ఎగురవేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు మాట్లాడుతూ మే డే అంటేనే కార్మికుల హక్కుల కోసం పోరాడే రోజు అని ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ మిత్రులకు 'మే డే' శుభాకాంక్షలు తెలిపారు.

శాయంపేట : అమరవీరుల అమర జీవుల పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని ఎంసీపీఐ (యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వల్లెపు ఉపేందర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని గ్రామాలలో గత నెల 24 నుండి మే ఒకటి వరకు గ్రామ గ్రామాన చేపట్టిన అమర జీవుల వారోత్సవాలు ముగింపు సమావేశం సోమవారం మండలంలోని వసంతపూర్‌లో జరిగింది. ముందుగా అమరవీరుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎన్‌రెడ్డి హంసారెడ్డి, పరికరాల భూమయ్య, నీల రవీందర్, బుచ్చ య్య, తిరుపతి, భద్రయ్య కిషన్, సతీష్, మహేందర్ రెడ్డి, రాజన్న వెంకట్రెడ్డి, రామచందర్, భుజంగరావు, రాజేందర్ పాల్గొన్నారు.

ధర్మసాగర్ : కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు రాబోయే రోజుల్లో వారికి కార్మికులు తగిన బుద్ధి చెప్పాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఈసంపల్లి అశోక్ మండిపడ్డారు. సోమవారం మండల కేంద్రంలో మేడే కార్యక్రమాన్ని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి జిల్లా ఉపాధ్యక్షులు చిలుక రాఘవులు ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఇసంపల్లి అశోక్ పాల్గొని మే డే జెండా ఆవిష్కరించి మాట్లాడా రు. అనంతరం భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మేడే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మండల కార్యదర్శి చిలుకరాఘవులు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆరూరి భాగ్య, సదానందం, గంగారపు రమేష్ పాల్గొన్నారు.

వేలేరు : మండల కేంద్రం వేలేరు, కన్నారం శివారు ఇచ్చులపల్లీలో సోమవారం ప్రజా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) శాఖ మండల కార్యదర్శి వేల్పుల రవి మేడే జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు బాణాల సుధాకర్, గడ్డమీది శ్రీనివాస్, శంకర్, భాస్కర్, కె జయరాజు, తాపీ మేస్త్రీల సంఘం అధ్యక్షులు సీతం సంపత్, కోయిడ చంద్రయ్య, కనకం రాజయ్య, అక్కల శంకర్, జిల్లాల పెర్మయ్య, కోయిడ దేవయ్య, సుదర్శన్, కొమురయ్య, పులి ఆనందం, మిడిదొడ్డి పుష్పాంజలి, నవరత్న, లక్ష్మి, కొమరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

హనుమకొండ : మేడే స్ఫూర్తితో శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా కార్మిక వర్గం ఉద్యమించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా సోమవారం హనుమకొండ బాల సముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయం ఎదుట అరుణ పతాకాన్ని ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, మాజీ ఎమ్మెల్యే పోతరాజు సారయ్య, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, జిల్లా నాయకులు మునిగాల బిక్షపతి,మాలోతు శంకర్, బాషబోయిన సంతోష్, కొట్టేపాక రవి, డాక్టర్ పల్లేరు వీరాస్వామి, డాక్టర్ మార్క శంకర్ నారాయణ, నిధి,దేవా కోరపల్లి జ్యోతి, మంగ, తదితరులు పాల్గొన్నారు.

హనుమకొండ : వరంగల్ టూ డిపో ముందు మేడే సందర్భంగా జెండా ఆవిష్కరణ సందర్భంలో కామ్రేడ్ సాంబయ్య అధ్యక్షతన రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ రామచందర్, రీజన్ నాయకులు కామ్రేడ్ ఎల్లయ్య, మరియు వన్ డిపో అధ్యక్ష కార్యదర్శులు చారి శ్రీనివాస్ మహేందర్ డ్రైవర్లు , కండక్టర్లు పాల్గొన్నారు.

తెగిపడ్డ ఆ శిరస్సు చెప్పిన రహస్యం 'మే' డే అని హన్మకొండ జిల్లా కమిటీ నాయకులు, హన్మకొండ సౌత్ మండల కార్యదర్శి మంద సంపత్ అన్నారు. హన్మకొండ సౌత్ మండలంలో 31, 49, 50, డివిజన్లో 12 కేంద్రాల్లో మే డే జెండా ఆవిష్కరణలు ఘనంగా నిర్వహించారు. అనంతరం కాళోజీ సెంటర్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు100 మీ అరుణోదయ పతాకంతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం మంద సంపత్ మాట్లాడుతూ ఎనిమిది గంటల పని దినం కోసం లక్షలాది కార్మికులు రక్తం చిందించిన రోజు, నెత్తుటి జెండాలు ఎగిసిన రోజు, అటువంటి ముఖ్యమైన రోజు ఇప్పుడు మసకబారుతోంది అన్నారు. పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప' అని మార్క్సిస్ట్ మహోపాధ్యాయుడు కారల్ మార్క్స్ నాడు ప్రవచిస్తే నేడు ఎక్కడికక్కడ రాజీ పడే,సర్దుకు పోయే నయా ఉదారవాద వర్గం తయారైంది. అమర వీరుల త్యాగాల్ని అపహాస్యం చేసే దుస్థితికి తీసుకువచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో అలకుంట్ల యకయ్య, నోముల కిషోర్, ఎన్నాం వెంకటేశ్వర్లు, కంచర్ల కుమరస్వామి, అలకుంట్ల మల్లయ్య, దూడపాక రాజేందర్, పల్లకొండ శ్రీకాంత్, రాజు, రమేష్, సంపత్, రాణి, శ్వేతా, రాంఖి, విజయ్ కుమార్, చామంతి, స్రవంతి, రాధ, మురళి పాల్గొన్నారు.

ఎల్కతుర్తి : మండల కేంద్రంలో మేడే ఉత్సవాలు ఘనంగా జరిగాయి. మేడే ఉత్సవాలు సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి రాములు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా ఏఐటిసి హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు రామ్మూర్తి హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పరమేష్, గోలీ రాజేశ్వరరావు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి శనిగరపు రాజ్ కుమార్, మండల కార్యవర్గ సభ్యులు తండ మొండయ్య, ఎం మల్లయ్య ,కంచర్ల సదానందం ఆరెపల్లి చంద్రమౌళి, వేముల కుమారస్వామి, యాల భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : మండల కేంద్రంలోని ఐ ఎన్ టి యు సి మండల కమిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ కార్మికుల దినోత్సవంను పురస్కరించుకొని సోమవారం అంబేద్కర్ విగ్రహం వద్ద కార్మికులకు పండ్ల పంపిణీ చేశారు. కార్మిక కర్షక సోదరుల కష్ట ఫలితమే ఈ సమాజ ప్రగతి అని, కార్మికుల కష్టానికి సరిపడా వేతనం అందడం లేదని ఐఎన్టీయూసీ మండల కమిటీ అధ్యక్షులు మారపల్లి రాజేందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో చిందం రవి, ఎండి రఫీ, చింతల రవిపాల్, రాజు, చిరంజీవి, కట్టయ్య, శంకర్, శ్రీను పాల్గొన్నారు.

శాయంపేట గ్రామంలోని అనాథ వద్దులకు మేడే ను పురస్కరించుకొని ప్రపంచ మానవ హక్కుల సంఘం జాతీయ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర చైర్మన్ దండ సంపత్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా వర్కింగ్ చైర్మన్ పోడిశెట్టి కష్ణమూర్తి సోమవారం భోజన ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పరకాల నియోజకవర్గ చైర్మన్ పొడిశెట్టి గణేష్, జనరల్ సెక్రెటరీ మేరగుర్తి కర్ణాకర్, ములుగు జిల్లా డైరెక్టర్ రాజేష్, మండల చైర్మన్ బత్తుల కార్తీక్ పాల్గొన్నారు.

శాయంపేట : ఎర్ర జెండా పోరాట ఫలితంగానే కార్మికుల హక్కులు అమలయ్యాయని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దొగ్గల తిరుపతి అన్నారు. ప్రపంచ కార్మికుల దినోత్సవం పురస్కరించుకొని సోమవారం మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో సిపిఎం పార్టీ జెండాను మండల ఇంచార్జ్ మంద సురేష్ ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నక్కరాజు, సతీష్, మొగిలి, అనిల్, రాజు, కుమార్, రమేష్ పాల్గొన్నారు. మండలంలోని ప్రగతిసింగారం గ్రామంలో ఎంసిపిఐ(యు) పార్టీ ఆధ్వర్యంలో మండల కార్యదర్శి పెంట తిరుపతి ఎర్రజెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుసం బుచ్చయ్య, పెద్దిరెడ్డి మహేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, చిలకల రాజన్న పాల్గొన్నారు. శాయంపేట గ్రామంలో చేనేత సొసైటీ వద్ద కార్మికులు ఎర్రజెండాను ఎగురవేశారు. అనంతరం డప్పు చప్పులతో ర్యాలీగా బస్టాండ్ కూడలివరకు చేరుకున్నారు. తెలంగాణ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా జిల్లా నాయకులు వంగరి సాంబయ్య, సిపిఐ నాయకులు బత్తిని సదానందం, అనుకారి అశోక్ లు ఎర్రజెండాలను ఎగురవేశారు. శాయంపేటలో బి ఆర్ టి యు ఆధ్వర్యంలో జిపి ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పెంబర్తి రాజు జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గజ్జి సదయ్య, యాకయ్య, చేరాలు,మురళి,కరుణాకర్,మహేందర్, మొగిలి, రమేష్ పాల్గొన్నారు.

మండలంలోని పెద్దకోడపాక రెవెన్యూ శివారు పరిధిలో గుడిసెలు వేసుకున్న స్థలంలో, ఆయా గ్రామాలలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి తోట బిక్షపతి సిపిఐ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనుకారి అశోక్, బత్తిని సదానందం, మారేపల్లి క్రాంతి కుమార్, అరికిళ్ల దేవయ్య, రాజమణి, రమ, రమేష్, మైనుద్దీన్, కార్మికులు పాల్గొన్నారు.



























